
ంలో అత్యధికంగా చదవబడుతున్న ఏకైక తెలుగు మాసపత్రిక

Oct '82
19 Nov 1982

జ్యోతి



రచయిత(త్రు)లందరికీ ఆహ్వానం

మినీ కథల పోటీ

బహుమతులు

ప్రథమ బహుమతి **300** రూ.లు.
ద్వితీయ బహుమతి **200** రూ.లు.
తృతీయ బహుమతి **150** రూ.లు.
ఇంకా పది కన్సొలేషన్ బహుమతులు.. ఒక్కొక్కటి
50 రూ. చొ॥న.

నిబంధనలు :

1. అచ్చులో ఒకటిన్నర **జ్యోతి** పేజీలకు మించకూడదు.
2. రచయిత (త్రి) కలం పేరు ఉపయోగించినా అసలు పేరు విధిగా వ్రాయాలి. కథ మీద పేరు వ్రాయకూడదు.
3. కాపీలు, అనువాదాలు అంగీకరించ బడవు.
4. హామీ పత్రం విధిగా జతపరచాలి.
5. అంగీకరించ బడని కథలు త్రిప్పిపంపబడవు.
6. కథల ఎన్నికలో **జ్యోతి** సంపాదకులదే తుది నిర్ణయం.
7. కవరుపై "మినీ కథల పోటీకి" అని విధిగా వ్రాయాలి.
8. కథలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ—

జూలై 15



సూపర్ రిన్‌తో
తళతళలాడే తెలుపు
మరే ఇతర డిటర్జెంట్ బిళ్ల లేదా
బార్ కంటే తెలుపు
మీ ఇంట్లోంచి కళ్లు తిప్పుకోలేనంత తెల్లదనం— క్రమం తప్పకుండా సూపర్ రిన్‌తో ఉతికితే వాటి తెల్లదనం అద్వితీయం. మరే ఇతర డిటర్జెంట్ బిళ్ల లేదా బార్ కంటే మరింత తెల్లటి తెలుపునిస్తుంది సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో తెలుపు చేసే శక్తి ఎక్కువ.
దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే రుజువు చేసుకోండి!
SUPER
RIN
DETERGENT CAKE
సూపర్ రిన్‌లో
తెలుపు చేసే శక్తి ఎక్కువ

సంస్థాపకులు
వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
లీలావతి రాఘవయ్య

సంపుటి 20 | జూలై 1982 | సంచిక 6

ఇదీ వరస...

ఈ నెల నవలానుబంధం

వీ లు నా మా


రచన :

గోవిందరాజు సీతాదేవి

జ్యోతి పో. బా. నెం. 1824, హైదరాబాదు-20


ముందు : రవి అగ్నిహోత్రి   వెనుక : రూప

3వ కవరు : "గోల్కొండ అబ్బులు"లో జయప్రద, కృష్ణంరాజు



ULKA-BF-2-81-TEL

తొలిమాట




మధ్యంతర వర్షాలు !!!

ప్రజలంటే ఓటర్లని కవి చెప్పేడు! ఉత్తర భారతంలో రాజకీయేందిర ప్రాభవం చూస్తూనే వున్నాం! విప్లవం ఓటు వెయ్యడంలో కూడా వుండాలని వెస్ట్ బెంగాల్ ప్రజలు చెప్పేరు- అది మనకింకా తెలియవలసి వుంది.

నడవడం ఆరోగ్యమే! నడవలేక మధ్యతరగతి పడిపోతే ఆర్టీసీ ఏమీ చెయ్య లేదు- రేట్లు మాత్రం పెంచుతారు. అలా పడిపోయిన మధ్యతరగతి సహాయం కోసం ఉత్తరం ముక్క రానుకోడానికి లేకుండా శ్రీపోష్టువారు ఖరీదులు పెంచారు.

ఇలాటి ఆర్థిక రాజకీయ గజిబిజిమీద సెటైర్ బాణాలు వెయ్యమంటే శ్రీజయ దేవ్ నరేనని "రామబాణం" తయారు చేశారు-ప్రచురిస్తాం ఇకనుంచీ. మినీకథల పోటీ చూడండి, రాయండి, గెలవండి-సీజర్లా!

ఆంధ్రావని విజ్ఞాన వీధిని విడిచి మరో మహామనిషి శ్రీ గోరాశాస్త్రి వెళ్ళి పోయారు. వారికి జ్యోతి నివాళి చదవండి.



ఉత్తరాలు

జూన్ నెల "జ్యోతి" మాస పత్రికలో ప్రచురించిన కథలలో "కన్నెమనసు" కథ ఆడవారికి అర్థంపట్టేలా ఉన్నది. రచయిత్రి శ్రీమతి మృదులగారు ఆడవారి మనస్తత్వం చాలా చక్కగా చెప్పారు. "రెండు డాలింగులు" అనే కథ నన్ను కడుపుబ్బ నవ్వించింది.

తోట శోభన్‌బాబు,
ఖర్గపూర్

మే సంచికలో "కన్నెమనసు" కథయందు వర్ణన రసవత్తరంగా వుంది. సహజంగా కన్నెపిల్ల మనః ప్రవృత్తిని రచయిత్రిగారు చక్కగా వెల్లడించారు. మృదులగారికి అభినందనలు.

ఎ, నాగమల్లేశ్వరరావు,
మచిలీపట్నం.

జూన్ 82వ సంచిక నుంచి ఇంటరెస్ట్‌గా సాగుతున్నాయ్ రెండు సీరియల్స్. ఈనెల రెండు నవలికలలో "కరుణారుణ" గారి "దమయంతి" చాలా బాగుంది. "మృణాళిని" గారి "ప్రేమిస్తే ఏమౌతుంది?" ప్రశ్నలాగే మిగిలిపోయింది. శ్రీమతి మృదులగారి "కన్నెమనసు" బాగుంది. సదానంద్ శారదగారి "చెట్లు నాటబడవు" మమ్మల్ని నవ్వించింది మనసారా! "పరాకాష్ట" చక్కలం విజయలక్ష్మి గారి తీర్పు (ఎండింగ్) బాగుంది. కొత్త తరహాగా కూర్పుచేసారు. ముఖ్యంగా చెప్పుకోవలసిన స్వామి చిత్తానందగారి "తాయి" కథ-చాలా బాగుంది. కోడూరి విజయలక్ష్మిగారి "ప్రాణంకన్నా విలువైనది" జ్యోతికి ఆణిముత్యం. ఇంకా "బెడ్‌రూమ్ విండో". "యోగి", "ఇంటి నంబరు". "అనుబంధాలు" కథలు బాగున్నవి.

పి. విశ్వనాథాచార్యులు,
రాయిపూర్.

'యోగి' కథ విజయ, జ్యోతి పత్రికలలో ఒకేసారి ప్రచురించబడిన విషయమై ఉత్తరాలు వచ్చాయి మాకు. ఈ యాదృచ్ఛికానికి మేము చింతిస్తూ శ్రీ మధురాంతకం రాజారామ్ గారి లేఖని ప్రచురిస్తున్నాం.

(-సం.)

సంజాయిషీ

1982 జూన్ "జ్యోతి" లో ప్రచురించబడిన నా కథ "యోగి"ని గురించి:

ఈ కథ చాలా కాలంగా జ్యోతి కార్యాలయంలో వుండిపోవడంవల్ల ఇక ప్రచురణ కాదేమోనని భావించి, కొన్ని మార్పులతో 'విజయ' మాస పత్రికకు పంపుకోవడం జరిగింది. రెండు పత్రికలలోనూ ఒకే సమయంలో ప్రచురితం కావడం కేవలం యాదృచ్ఛికం. ఇలా జరిగినందుకు మిక్కిలి చింతిస్తున్నాను.

మధురాంతకం రాజారాం

బరంపురంలో నాటిక పోటీలు

బరంపురంలో 1982 సెప్టెంబర్ రెండవ వారంలో అఖిలభారత స్థాయిలో తెలుగు నాటిక పోటీలు స్థానిక జయలక్ష్మి ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడతాయి. ఉత్తమ, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనలకు వరుసగా రు. 1001/-లు, రు. 70 /-లు నగదు బహుమతి మరియూ కొన్ని శాశ్వత బహుమతులు గలవు. ప్రదర్శించిన ప్రతీ సమాజమునకు నిబంధనావళి ప్రకారం రు. 300/-లు, రు. 200/-లు నగదు పారితోషికము గలదు. దరఖాస్తులు స్వీకరించుటకు ముగింపు తేది 20-6-82.

వివరాలకు—

శ్రీ కె. బాబూ సుబుద్ధి,
ప్రధాన కార్యదర్శి, జయలక్ష్మి ఆర్ట్స్,
శ్రీ రామనివాస్ లాడ్జి కాంపౌండ్స్,
సిటీ హైస్కూల్ రోడ్,
బరంపురం–760002.

వెంకట్ అవార్డు కార్టూన్ల నాల్గవ పోటీ 1982

ప్రవేశ రుసుం లేదు. ప్రతి పోటీదారు మూడుకు మించకుండా కొత్త కార్టూన్లు మాత్రమే ఎన్నైనా పంపవచ్చు. ఎగ్జిబిషన్ లో ప్రదర్శించటానికి కూడా అనువుగా ఇవి 9X12 అంగుళాల సైజులో ఉండాలి. రు. 516/-మొత్తాన్ని విజేతలైన నలుగురు లేక అంతకన్న ఎక్కువమంది ఉత్తమ వ్యంగ్య చిత్రకారులకు పంచటమవుతుంది. ప్రోత్సాహక బహుమతులు కూడా వుంటాయి. స్వంత చిరునామాతో పోస్టల్ కవరు పంపి ముందుగా పోటీ సమాచార పత్రం తెప్పించుకొనటానికి, ఎంట్రీలు దాఖలు చేయటానికి చిరునామా;

కార్యదర్శి
సాధన సమితి
నెం : 1-1-388/28,
వివేకనగర్. చిక్కడపల్లి,
హైదరాబాద్-500 020.

ఈ పోటీకి కార్టూన్లు స్వీకరించటానికి చివరి తేదీ 1982, జూలై 16.

సాంస్కృతీ సమాఖ్య (యువ సాహితీ వికాసవేదిక)

వర్ధమాన కవులకు సమాఖ్య అవార్డు రూ. 500.

సమకాలీన సామాజిక వ్యవస్థలో ఒక నూతన ఆర్థిక, రాజకీయ సంస్కృతిని ప్రతిధ్వనింపచేసే కవులకు, కవయిత్రులకు సమాఖ్య అవార్డు రూ. 500 లు ఇవ్వడానికి సాంస్కృతీ సమాఖ (యువసాహితీ వికాస వేదిక) గుంటూరు జిల్లా విభాగం కమిటీ "మినీ కవిత"ల పోటీ నిర్వహిస్తుంది. ఈ అవార్డు కోసమై రచయిత (తు) లు వారి మినీ కవితలను మూడు చొప్పున "మినీ కవితలపోటీ"కి పంపాల్సి వుంటుంది. జూన్ నెల ఆఖరులోగా రచనలు పంపడానికి వీలుగా పూర్తి వివరాలను కోరుతూ జిల్లా విభాగం కార్యదర్శి....

శ్రీ ఉప్పల వరదరాజు,
సాంస్కృతీ సమాఖ్య, పొన్నూరు.
గుంటూరు జిల్లా విభాగంకు రాయాలి.

చందాదారులకు విజ్ఞప్తి

ప్రతి నెలా చందాదారులకు కాపీలు "అండర్ సర్టిఫికెట్ అఫ్ పోస్టింగ్" చేసి పంపుతున్నాము - ఐనా కాపీలు అందలేదంటూ వచ్చిన వుత్తరాలకి ఎన్నోసార్లు మళ్ళీ మళ్ళీ కాపీలు పంపడం జరుగుతోంది. పోష్టు ద్వారా కాపీలు సక్రమంగా చేరనందుకు ఎంతో చింతిస్తున్నాము.

అందుచేత జ్యోతి ఏజంట్లు గల ఊళ్ళ లోని చందా దారులు మమ్మల్ని వెంటనే సంప్రదించండి. ఏజంట్ ద్వారా మీకు కాపీలు అందే ఏర్పాటు చెయ్యగలము. ఈ విషయమై మా కార్యాలయానికి వెంటనే రాయండి.

జ్యోతి-భాగ్యలక్ష్మి లాటరీ-కథల పోటీలలో
కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

ఓర్పు

మాధవపెద్ది
సుశీలాప్రసాద్



"శారదమ్మకి మతి భ్రమించింది!"

"పిచ్చెక్కిందిట - పిచ్చాసుపత్రిలో చేర్పిస్తున్నారట."

ఎవరినోట విన్నా ఈమాటే!

విన్నవాళ్ళు ఉలిక్కి పడుతున్నారు.

ఆశ్చర్యపోతున్నారు!

"మీకెట్లా తెలుసు?"

"వెళ్ళి చూసివచ్చాంగా? భర్తని అనరాని మాటలంటోంది. ఎన్నడూ నోరు విప్పి ఎరగంది. అయినా ఆపిచ్చి చేష్టలు తెలియడం లేదూ?"

"ఎన్నో కష్టాలు అనుభవించేవాళ్ళకి-దుఃఖాలున్నవాళ్ళకి-సమస్యలున్నవాళ్ళకి-షాక్ తిన్నవాళ్ళకి గానీ ఈవిడికి పిచ్చి ఎక్కడం అండే ఆశ్చర్యంగానేవుంది! ఎప్పుడూ నవ్వుతూ - సంతోషంగా ఉండేది!"

"అవునూ! నవ్వుతూ సంతోషంగా కనబడే వాళ్ళకి బాధలుండవనా - మీ అర్థం? ఆవిడ కేం సమస్యలున్నాయో మీకేం తెలుసూ?-"

"నిజమే మనకేం తెలుసు?"

o o o

ఓర్పు-అనేది చాలామంచిగుణం.

కానీ ఓర్పుకి గూడా ఒకహద్దు వుంటుంది!

దాన్ని గ్రహించరు చాలామంది!

శారద మధ్యతరగతి కుటుంబీకుల ఆడపిల్ల!

ఓర్పుకి మారు పేరు.

గంగి గోవులాగా సాధువు.

చిన్నప్పటి నించీ ఆమెది నెమ్మది స్వభావం.

ఎవర్నీ ఎప్పుడూ నొప్పించదు.

ఎదుటి వాళ్ల సంతోషంకోసం తను ఏమైనా చేస్తుంది.

శారద నెమ్మది స్వభావం అందరికీ లోకువే!

అన్నిట్లోనూ చివరే ఆమె!

చిన్నప్పుడొకసారి తండ్రి అందరికీ కొత్త బట్టలు తెచ్చాడు. అందులో బంగారు రంగు చుక్కల పరికిణీ ఎంతో నచ్చింది శారదకి.

ఏమైనా సరే తను అది తీసుకోవాలనుకుంది-కానీ- చెల్లెలు నీరద తీసేసుకుందది! నీరద నోరుగల పిల్ల!

అంతకీ శారద-"అది నేను తీసుకుంటానే-" అంది.

నీరద ఏమీ అనక ముందే-

"శారదా- నువ్వు సర్దుకోమ్మా- అది ఏడిచి గోల పెడుతుంది!" అంది తల్లి.

శారద చిన్న బోయింది. అసంతృప్తిని తనలోనే దాచుకుంది! ఆ అసంతృప్తి ఎన్నాళ్ళో ఆమెని విడిచి పోలేదు. అయినా అంత చిన్న వయసులోనే పైకేమీ కనబరచ లేదు శారద!

"శారద బంగారు తల్లి!

భూదేవి లాగా ఓర్పుగల పిల్ల!" అన్నారంతా. మరోసారి స్కూల్లో-

పరీక్ష పేపర్లు దిద్ది యిచ్చారు.

ఎప్పుడూ ఫస్టువచ్చేశారదకి ఈసారి ఫస్టురాలేదు. తన పేపరు చూసుకుంది, మార్కులొకసారి కూడుకుంది.

మాష్టారు కూడిక తప్పువేశారు.

ఫస్టుమార్కు తనదే!

ఒక్క వరుసునే మాష్టారి దగ్గరికి వెళ్ళింపి సంగతి చెప్పింది.

"ఒక్క మార్కులో ఏంపోయిం

"అవునా....?"

లోకం మైదానంలో
ఎడతెగని బ్రతుకు ఆటకు
విసుగెరుగని వ్యాఖ్యాత
-వాడే, కవి....

వినయ్

దమ్మా? మార్కులు లిస్ట్‌లో ఎంటర్ చేసేశాను. అయినా ఎప్పుడూ ఫస్టు నీదేగా? ఈ ఒక్కసారికి ఇంకొకరికి రానీ.... ఏం....?"

కళ్ళల్లో నీళ్లు తిరిగాయి శారదకి.

మాష్టారు కూడలేదు-ఫస్టు మార్కు-ఇయ్యలేదు.

రోషం-కోపం-అసంతృప్తి-!!

అన్నీ మళ్ళీ తనలోనే దాచుకుంది!

"శారద మంచిపిల్ల-"అన్నారంతే.

తన భావాలు ఎన్నాళ్ళో శారదనివట్టి పీడించాయి! చాలా రోజులవరకు చదువు మీద శ్రద్ధకలగలేదు మళ్ళీ!

o o o o

కాలేజీలో-

ఆరోజు ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చారు.

చూసి ఉలిక్కిపడింది శారద!

తన కార్డునిండా ఎర్రసున్నాలే!

తను ఒక సబ్జెక్టులో కూడా తప్పందే ఎర్రసున్నా లెట్లా వచ్చాయి?

ట్యూటరు దగ్గరికి వెళ్ళింది.

"మేడమ్-ఇది అన్యాయం" అంటూ చెప్పింది.

ఆవిడ ఒక్క నవ్వు నవ్వింది.

"నువ్వేమిటి-మరీ అంత సీరియస్‌గా తీసుకుంటావు? మార్కుల లిస్టులో నువ్వెన్నిట్లోనూ పాస్ అయినట్లే వుందిలే - ఇదేదో పొరపాటు!"

అంతేగానీ, ఆవిడ ఎర్ర సున్నాలు తీసెయ్యలేదు. మళ్ళీ శారదకి కోపం-రోషం-అసంతృప్తి-కళ్ళల్లో నీళ్ళు!....

"డోంట్ బాదర్-నువ్వు మంచిస్టూడెంటువి-మాకందరకీ తెలును..........."

ఓదార్పు!

అది అసలు భరించలేక పోయింది, శారద!

o o o

ఇంక పెళ్ళి.

"ఏమ్మా-నీరదకి మంచి సంబంధం వచ్చింది. నిన్నువదలి దానికెట్లా చెయ్యాం? అందుకని....కిషోర్ నిన్ను చేసుకుంటానంటున్నాడు.....నువ్విష్టపడితే....."

'ఉలిక్కిపడింది శారద'

కిషోర్! రెండో పెళ్ళివాడు.


మొదట్లో తమింట్లో అద్దెకుండేవాడు. ఏమీ బావుండడు. పెద్ద ఆస్థిపాస్తులూ లేవు. మంచి ఉద్యోగమూ కాదు!

అన్నిటికన్నా - అతడికి అనేక వ్యసనాలున్నాయని విన్నది.

భార్యతో కలసి వుండేవాడుకాదు.

ఇప్పుడు-ఈమధ్యనే భార్య పోయిందని తెలిసింది. అతడితో తనకి పెళ్లా? ఇంకెవరూ దొరకలేదూ?

"ఏమ్మా- ఏమంటావ్? నాకూ వయసు ముదురుతోంది. కోరి వచ్చిన దాన్ని వద్దనడం ఎందుకు? పోనీ నీ మనసులో ఇంకెవరన్నా వుంటే చెప్పు తల్లీ........"



ఏం మాట్లాడలేదు శారద.

తండ్రి తన కోసం సంబంధాలు వెదుకు తున్నాడు_ నిజమే- కానీ ఏదీ కుదరడం లేదు.

అందుకని-

తన చెల్లెలి పెళ్ళికోసం తను ఎవర్నో ఒకర్ని చేసుకోవాలి-!

ఇది అన్యాయం! ఆత్మ ఘోషిస్తోంది!

"నాన్నా నాకిప్పుడే పెళ్ళివద్దు నీరదకి చేసెయ్యండి-"

అంది ఎట్లాగో-

ఇది జరిగిన కొన్నాళ్ళకే తండ్రి పోయాడు.

తల్లి, తక్కిన బంధువర్గమంతా శాపనార్థాలు! చెల్లెలు విషపు చూపులు!

తనేదో ఘోరాపరాధం చేసినట్లు!

"తల్లీ శారదా - ఊఁ అనవే.... ఇప్పుడైనా! ఇప్పటికై నామించిపోయింది లేదు- చచ్చి స్వర్గాన వున్న మీ నాన్న ఆత్మ శాంతిస్తుంది. నేను తీరగలేను- చెయ్యలేను- మీ నాన్న కా కన్యాదాన ఫలమన్నా దక్కనీ-ఇంకా మా ఉసురు పోసుకోకు....!"

వలవలా ఏడ్చింది తల్లి!

తలవంచక తప్పలేదు శారదకి.

మూడు ముళ్ళూ పడ్డాయి.

ఒకవిధమైన నైరాశ్యం - అసంతృప్తి.

నిరుత్సాహం-నిస్తేజం !!

అన్నీ లోలోపలే దాగున్నాయి.

కాపురానికి వెళ్ళింది శారద!

o o o o

కిషోర్ స్వార్థపరుడు.

తన సుఖం కోసం ఏమైనాచేస్తాడు.

తల్లి-తనూ కూడా అతడికి పిల్లలు లేరనే అనుకున్నారు.

వెళ్ళాక తెలిసింది-అతడికి యిద్దరు పిల్లలు! అయినా వొణకలేదు శారద.

వాళ్ళని తన పిల్లలగానే భావించింది.

కాలం గడిచిన కొద్దీ ఇంకా కొన్ని నిజాలు బయటపడ్డాయి.

ఇంక తనకు పిల్లలుకలిగే ఆశలేదని తెలిసి హతాశురాలైంది శారద!

కిషోర్ ఆపరేషన్ చేయించుకున్నాడు!

"ఆ పిల్లలే నీ పిల్లలు _ నీ కింక పిల్లలెందుకు?" అంటున్న కిషోర్ ఆమెకు

వాస్తవం

కలల్ని తవ్వుకోవాలనీ
అందాల్ని, అనుభూతుల్నీ
ఏరుకోవాలనీ;
గత స్మృతుల గనుల కౌగిళ్ళలోకి
పోదామనుకుంటుంటే-
'నువుకూడా నేను విడిచివెళ్ళడం
అన్యాయం! అన్యాయమంటూ'
ఆక్రోశిస్తూ అడ్డగిస్తోంది ఈమె!

జ్యోత్స్న

మనిషిగా కనిపించలేదు.

అసంతృప్తి.

ఈఅసంతృప్తి-నిరాశ తను భరించలేననుకుంది శారద.

లావాలాగా పొంగిపోయిన్న దుఃఖాన్ని ఆపుకుంది. ప్రపంచం శూన్యమైంది!

అన్నీ గుండెల్లోనే దాచుకుని-

నవ్వడం నేర్చుకుంది!

ఆ తరువాత అనుకుంది ఈ పిల్లల్ని నా పిల్లలే అని.

o o o

రోజులు త్వరత్వరగా గడుస్తున్నాయి.

పిల్లలు పెద్దవాళ్ళవుతున్నారు. భర్త ఎన్ని బాధలు పెట్టినా వాళ్ళమీదే ఆశలు పెట్టుకుని బతికింది.

కూతురు రాజ్యం హద్దు మీరి తిరుగుతున్నప్పుడు కఠినంగా మందలించింది శారద.

విదిలించి పారేసింది రాజ్యం.

"ఛీ నువ్వు తల్లివా?..........నువ్వు తల్లివెట్లా అవుతావు? మా అమ్మ వుంటే నన్నిట్లా అనుమానించేదా?...."

ఇవి మాటలుకావు-ఈటెలు!

ఈ దెబ్బనించి కోలుకోలేక పోయింది శారద.

తను పెంచిందికాని కన్నతల్లికాదు.

అవును, ఎట్లా అవుతుంది?! కాదు ! కాదు !

ఆనాడే శారదకి చైతన్యం నశించింది!

ఆనాడే శారదకి పిచ్చి ఎక్కడం ప్రారంభించింది!!

కొడుకు రాజా తన పెళ్ళి తానే చేసుకున్నాడు.

కిషోర్ నానామాటలూ అన్నాడు.

అయినా నోరెత్తలేదు.

తను ఒకే ఒక మాటంది.

"నాతో మాటమాత్రమైనా చెప్పివుంటే పెళ్ళి నేనే చేసేదాన్ని కదా-" అని!

"ఓహో ... తమరితో చెప్పాల్నా? నవమాసాలూ మోసిన కన్నతల్లి వికదూ? చెప్పాలి మరి! చెప్పకపోవడం తప్పే!"

మళ్ళీ చెళ్ళున కొరడా దెబ్బ!

ఎంత ఎగతాళి ఆ మాటల్లో-!

మతి భ్రమిస్తోంది శారదకి.

వీళ్ళని తాను ఎంతగా ప్రేమించింది!

ఎన్ని ఆశల్తో పెంచి పెద్ద జేసింది!

తనకి పిల్లలు లేరు అనే ధ్యాసే లేకుండా- కన్న తల్లి కన్నా ఎక్కువగా రోగాలొచ్చినా- రొప్పులొచ్చినా- ఎట్లా! మానుకుంది?

ఎక్కడుంది లోపం?

తన పెంపకంలోనా? తనలోనా? తన ఓర్పులోనా? తను ఎందుకు ఓర్పు వహించాలి?

తనకి సుఖం యివ్వలేని- ఈ సంసారం- ఈ పిల్లలూ ఇవన్నీ ఎందుకు?

ఎప్పటికి ఓర్పుకి అంతం? ఏమో!

o o o

"మీ నాన్నగారు ఎటూ వుండాలి తప్పదు."

"ఆఁ దేమిటండీ పీడాకారం? వంట యింట్లో అన్నీ తన పద్ధతులుండాలంటుంది. కడిగిందేకడిగీ-తుడిచిందేతుడిచీ- అయినా మనకి బోలెడు ఖర్చులు- ఇద్దర్నీ మనం భరించలేం....ఆవిడ వలన మీరు ఆయన్నీ దూరం చేసుకోవాలి తప్పదు. ఆవిడిక్కడుండడాన్ని నేను సహించేది లేదు, ఆ తరువాత మీ యిష్టం."కోడలి మాటలు వింటూనే వుంది శారద.

కొడుకే మంటాడో....?

"నిజమే.... ఆవిడో న్యూసెన్స్.... ఆయనైతే తప్పదు. పోన్లే ...వేరే యిల్లు తీసుకుంటాను-వాళ్ళ కోసం-"

"వేరే యిల్లా?.... అదో దండగమళ్ళీ! ఏం చేస్తాం ..కానీండి-"

బుఱ్ఱ తిరిగి పోతోంది.

ఆతరువాత కొన్నాళ్ళకి తండ్రితో అంటున్నాడు-కొడుకు.

"నాన్నా వెనక వీధిలో యిల్లు తీసుకున్నాను నువ్వు-ఆవిడా వుండండి. ఈ యిల్లు మరీ యిరుగ్గా వుంటోంది- ఎవరైనా వచ్చినా—"

"అదేమిటా- కన్న తల్లిదండ్రులకి నాలుగు మెతుకులు పడేసి వుంచకోవడం కష్టమా- నీకు?-"

ఛర్రున కోపం వచ్చిందాయనకి.

"ఎవరు నాకు కన్న తల్లి? ఆవిడ నన్ను కన్నదా? ఆవిడ నెక్కడి కన్నా పంపేసి నువ్వుంటానంటే నిన్ను పుంచుకుంటాను-"

గిరుక్కున లోపలికెళ్ళి పోయాడు కొడుకు!

ఆయనకి చాలా కోపంగా వుంది!

ఆ అక్కసు అపుకోలేక - శారద వైపు తిరిగాడు- ఛడా మడా తిట్టడం ప్రారంభించాడు.

"దరిద్రపు గొట్టు మొహమా! గొడ్డు మోతు మొహమా....నాకూ నా పిల్లలకీ కాకుండా చెయ్యాలని కాక పోతే ...నోరు మూసుకుని పడుండరాదూ ?— ప్రతిదానికీ తగుదునమ్మా అంటూ తయారవుతావు. నేను రాను నా కొడుకుని వదిలి ! ఒక్కదానివే చావు - ఏ నుయ్యో - గొయ్యో - చూసుకొని దూకు - పీడా వదులుతుంది!-"

"ఏమన్నావ్-?"

ఉరుము ఉరిమింది !

పిడుగు పడింది !

శారద ఒక్కసారిగా విరుచుకు పడింది! నోటికి అడ్డులేదు - ఆవేశంతో ఊగిపోతోంది!

భర్తనీ, కొడుకునీ, కోడల్నీ, కూతుర్నీ తన తల్లినీ, తండ్రినీ అందర్నీ దుమ్మెత్తిపోయసాగింది!

బడబానలం బద్దలయింది!

ఓర్పుకి అంతం వచ్చేంది!!

అగ్ని పర్వతం రగుల్కొని రగుల్కొని భగ్గుమని ఇన్నేళ్ళకి మంటల్ని చిమ్మింది!

శారదమ్మకి పిచ్చి ఎక్కింది!!! ★

కార్టూన్ పోటీ ఫలితాలు

ఒకే విషయము (Subject) పై వచ్చిన Cartoon లలో

మొదటి బహుమతి

శ్రీ షేక్ సుభానీ

రెండవ బహుమతి

శ్రీ యెస్. ఎల్. కె. మోహన్

మూడవ బహుమతి

శ్రీ ఎ వి. యమ్

ఏడి కార్టూన్లకు

మొదటి బహుమతి

శ్రీ కాటూరి కృష్ణమూర్తి

రెండవ బహుమతి

శ్రీ జయబాబు

మూడవ బహుమతి

శ్రీ కామేష్

ఈ కార్టూన్ పోటీకి న్యాయ నిర్ణేతలుగా తీర్పు ఇచ్చిన శ్రీ బాపు, శ్రీ ముళ్ళపూడి వెంకట రమణ, శ్రీ శ్రీరమణ గారికి జ్యోతి కృతజ్ఞతలు తెలుపుతోంది. పోటీ విజేతలకు జ్యోతి శుభాకాంక్షలు.

యండమూరి వీరేంద్రనాథ్

సీరియల్

డబ్బు డబ్బు

(జరిగినకథ)

(1.56 కోట్లరూపాయల గాంధీ ప్లాన్ రెడీ- గో టు హెల్ లేక గాంధీ త్రిపురనేనిలక్ష్మి హారిక ప్రైవేట్ లిమిటెడ్ వెలిసే హడావుడి- రాజారామ్మోహన్‌రావు పైఎత్తు ప్లాన్లు....లక్ష్మి జాగ్రత్తగా మసులుతోంది. రామ్మోహన్‌రావుఇంట్లో భారీ పార్టీలో లక్ష్మికి తెలీకుండానే తనెవరో రామ్మోహన్‌రావుకి తెలిసిపోయింది. హనుమంతరావు ఆ రహస్యాన్ని బయటపెట్టడంతో అంతా గందరగోళంగా వుంది.)

– ఇక చదవండి –

20

విద్యార్థి, గాంధీ మాట్లాడుకుంటూ ఫ్యాక్టరీలో నడుస్తున్నారు. ఫ్యాక్టరీ దాదాపు పూర్తి కావొచ్చింది. ఇక ప్రారంభోత్సవమే తరువాయి.

"మనకి లేబర్‌తో సమస్య రాబోతోంది" అన్నాడు విద్యార్థి "ఇక్కడి వాళ్ళనే తీసుకోవాలని గొడవచేసేటట్టు వున్నారు."

"ఎలాగూ ఇక్కడి వాళ్ళనే తీసుకుంటాముగా."

"ఆ లేబర్ కాదు. ఆఫీసులో పనిచేసే క్లర్కులూ-ఇంజనీర్లూ- LC , LME లందర్నీ ఈ ప్రాంతంవాళ్ళనే తీసుకోవాలని...."

"అదెలా?" ఆశ్చర్యంగా అన్నాడు గాంధీ.-"పత్రికల్లో ప్రకటించి-దేశంలో ఏ ఇంజనీర్‌నైనా ఇంటర్వ్యూచేసి తీసుకునే హక్కు మనకుందిగా."

"ఇక్కడ హక్కుల ప్రసక్తి ఏమీలేదు. ఈ అడవిలో ఫ్యాక్టరీ పెట్టారు కాబట్టి ఈ ప్రాంతం వాళ్ళనే తీసుకొమ్మని వాళ్లు బలవంతం చేస్తున్నారు. ఈరోజు పొద్దున్న ఎమ్మెల్యేగారు కొంతమందిని వెంటేసుకు వచ్చారు. దండకారణ్య నిరుద్యోగ విమోచనా సంఘ సభ్యులట."


"ఈ పేరు వాళ్ళకి వాళ్ళే పెట్టుకున్నారా-ఎవరైనా ఇచ్చారా" నవ్వేడు గాంధీ.

"మనం అంత తేలిగ్గా తీసి పడయ్యటానికి వీల్లేదు, అప్పుడే వాళ్ళు ముఖ్యమంత్రికీ, ప్రధాన మంత్రికీ పిటీషన్లు పంపటం కూడా మొదలుపెట్టారు."

"పంపనీ. చట్టరీత్యా మనమేమీ తప్పుచెయ్యటం లేదు. దేశంలో ఎవరికైనా ఉద్యోగం ఇవ్వొచ్చునని రాజ్యాంగమే చెబుతూంది."

అయితే ఎమ్మెల్యేగారు ఈ సమస్యకి ఇంకో రకంగా పరిష్కారం చూపారు. ప్రభుత్వం తరఫునుంచి వత్తిడి తీసుకొచ్చారు. జి. టి. హెచ్. కంపెనీలో సగం

కార్టూన్ పోటీలో విడి కార్టూన్‌లలో ప్రథమ బహుమతిపొందిన కార్టూన్



కార్టూనిస్టు పరిచయము :

నా పేరు :- కాటూరి కృష్ణమూర్తి: జననం :- 29-12-1934:

వృత్తి :- డ్రాయింగ్ మాస్టారు: ప్రస్తుత నివాసం:- నూతక్కి.

నేను 1975 నుండి ఎక్కువగా కార్టూన్ రచన చేస్తున్నాను. కార్టూన్ పోటీలతో అనేక ప్రథమ, ద్వితీయ, కన్సొలేషన్ బహుమతులు లభించాయి. జ్యోతి మాస పత్రిక కార్టూన్ పోటీలో ప్రథమ బహుమతి లభించిన సందర్భమున పత్రికా సంపాదకులకు, సోదర కార్టూనిష్టులకు, అభిమానులకు, పాఠకులకు నా హృదయ పూర్వక అభినందనలు.

వాటా ప్రభుత్వానిదే. అందువల్ల తలవొగ్గక తప్పలేదు గాంధీకి.

లోకల్ యువకులకి చాలా మందికి ఉద్యోగాలు ఇవ్వవలసి వచ్చింది. అక్కడి వాళ్ళలోనే ఎమ్. బి. ఎ. మామూలుగా పాసయిన కుర్రవాళ్ళ నిద్దర్ని, ఒక ఎల్లెల్బి కుర్రవాణ్ణి-పెద్ద పోస్టుల్లోకి తీసుకోవల్సి వచ్చింది.

గాంధీ బాధపడ్డాడు. "ఇదే నేను దూర ప్రదేశంనుంచి బ్రిలియంట్ కుర్రవాళ్ళని తెచ్చుకునివుంటే నా ఫ్యాక్టరీ వ్యవహారాలు చక్కగా సాగేవి. ఇప్పుడు నా ఫాక్టరీ ప్రొడక్టివిటీ తక్కువై పోయిందంటే దానిక్కారణం-"సర్వప్రాంతాభివృద్ధి" అని పేరుపెట్టి నాకు వాళ్ళని అంటగట్టిన ఈ ప్రభుత్వానిదే తప్పు" అనుకున్నాడు.

కాపిటలిజానికీ ప్రభుత్వపు సూడో సోషలిజానికీ ఎప్పుడూ పడదు. ఆ సోషలిజం పోనీ టోటల్ కమ్యూనిజం వైపు దారితీస్తుందా అంటే అదీలేదు

కొందరు యువకులకి ఎమ్మెల్యేగారు ఉద్యోగాలు ఇప్పించటంతో ఆయన పరపతి ఆ లొకాలిటీలో పెరిగి, ఆయన్తో పోటీచేసిన ప్రత్యర్థికి అది కన్నెర్రగా తయారైంది. అతడికి ఆ ప్రాంతపు చెంచుల్లోనూ, కోయవాళ్ళలోనూ బాగా పలుకుబడివుంది. తమ దేశపు అటవీ సంపదనంతా ఆ ఫ్యాక్టరీ వాళ్ళు దోచుకుపోతున్నారనే భావానికి బాగా ప్రచారం కావించాడు ఆయన.

పేపర్‌మిల్లులో ఉత్పత్తికి ప్రతీనెలా కొన్ని టన్నుల కర్ర కావాలి. దానికోసం కొన్నివందల ఎకరాల వెదురు, యూక్లిప్టస్ చెట్లను కొట్టుకోవటానికి ప్రభుత్వపు అటవీశాఖ అనుమతి ఇస్తుంది. అలాగే ఇచ్చిందికూడా.

తరతరాలుగా ఆ ప్రదేశంలో జీవిస్తూన్న ఆదిమవాసి ప్రజలకు-ఈ ఫ్యాక్టరీ నాశన హేతువు అని ఆయన అర్జీలు పెట్టించాడు. అయితే ఆయన ప్రతిపక్షం వాడవటంచేత ప్రభుత్వం "చాలా సహజంగా" వాటిని తోసిపుచ్చింది. పునరావాసం కల్పిస్తామని అధికారులు అన్నారు.

అయితే ఆ ప్రత్యర్థికి కావల్సింది కోయల పునరావాసం కాదు. తన పరపతి పెరగటం. దాంతో ఆ చుట్టుపక్కల చాలా సంఘాలు వెలసినాయి. "గిరిజనాభ్యుదయ సంఘం", "అటవీజన నాశన నిరోధక సంఘం" "పీపుల్స్ రివల్యూషన్ సొసైటీ" వగైరా. ఎక్కడో ఒకచోట మీటింగ్ జరుగుతూవుండేది. ఈ కొత్త పేపరుమిల్లు తమ సంపదనంతా కొల్లగొట్టేస్తున్నారని తీర్మానాలు చేసేవారు ప్రతీ మీటింగులోనూ. ఈ తీర్మానాలవల్ల ఎవరికి లాభమో ఎవరికీ తెలీదు. ఫ్యాక్టరీ గోడల్నిండా నినాదాలు వెలిసినాయి.

"గోబ్యాక్ యూ కాపిటలిస్ట్!".... "మావంటింట్లో చొరబడే హక్కు నీకు లేదు''...."దండకారణ్యంలో ప్రవేశించిన వారికి మిగిలేది దండనే" వగైరా నినాదాలు బొగ్గుతోనూ ఎర్ర రంగుతోనూ వ్రాయబడేవి. పదేళ్ళ కుర్రాళ్ళు- వాళ్ళు కూడా వ్రాసేవాళ్ళు.


ఒకరాత్రి ఫ్యాక్టరీ తాలూకు వ్యాన్లని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కాల్చే

నేరు. పోలీసు ఎంక్వయిరీ మామూలు.

విద్యార్థి వీటన్నిటినీ చూసి బెదిరి పోయాడు. అతడో మంచి టెక్నీషియను. అంత వరకే. అతనికీ నినాదాలు తెలియవు. అతడికి గాంధీ ధైర్యం నూరిపోసేవాడు.

"అంతా మామూలే. ఈ తీర్మానాలు-ఈ నినాదాలు ఇలా సాగుతూనే వుంటాయి. మన పని మామూలుగా జరిగి పోవాలి. అంతే"

కార్టూన్ పోటీలో ఒకే అంశంపై వచ్చిన కార్టూన్‌లలో ప్రథమ బహుమతిపొందిన కార్టూన్లు:



కార్టూనిస్టు పరిచయం :

నా పేరు షేక్ సుభాని. చీరాల తాలూకాలోని కారుచేడు గ్రామంలో B.Sc చీరాలలో పూర్తిచేసాను. ప్రస్తుతం M. S. గుజరాత్‌లో చదువుతున్నాను. నా ఈ కార్టున్లకు ప్రథమ బహుమతి ఇచ్చిన జ్యోతి వారికి నా కృతజ్ఞతలు.

"కానీ వీళ్ళ సమస్య నిజమైన సమస్య కాదా?"

"సమస్యకి రెండు వైపులా రెండు వాదనలుంటాయి. ఏ దేశపు ఇండస్ట్రియల్ ఎవల్యూషన్‌లోనైనా ఈ ఘర్షణ తప్పదు. నిరుపయోగంగా పడివున్న సంపదని పారిశ్రామీకరణ ద్వారా మార్చటానికి చేసే ఈ ప్రయోగంలో కొన్ని త్యాగాలు తప్పవు."

"అంటే ఈ చెంచులూ-కోయలూ అంతా మన ఫ్యాక్టరీలో కూలీల్లా చేరాలి, అన్నమాట"

గాంధీ నవ్వేడు. "నువ్వు ఈ వాదన ద్వారా న్ను ఎటు తీసుకెళ్తున్నావో నాకు తెలుసు. బేసిక్ ఎకనమిక్ డిస్కషన్! Land వాళ్ళది Labour వాళ్ళది Capital ప్రభుత్వానిది. లాభాలు మాత్రం తనవి. అంతేగా నువ్వు చెప్పేది. ఇది నిజమే. కానీ ఈ నినాదాలు చేసే వాళ్ళూ - ప్రతీ సాయంత్రమూ సభలు పెట్టి తీర్మానాలు చేసే వాళ్ళూ దీనికి పరిష్కారం చెప్పలేరు. కడుపుకాలి ప్రజలే చెబ్తారు. ఆ సమయం వస్తే విప్లవం ఎలానూ వస్తుంది. ఈ నీటి పాముల వల్ల ఏమీ జరగదు. దానికి ఋజువు ఈ సాయంత్రమే చూపిస్తాను చూడు.'' అన్నాడు.

ఆసాయంత్రమే ప్రతి పక్షపు రాజకీయ నాయకుణ్ణి కలుసుకున్నాడు. గంటసేపు "రహస్య సమావేశం" జరిగింది. కాగితపు మిలు చుట్టుపక్కల పదిమైళ్ళ వరకూ వున్న గ్రామాలనన్నిటినీ అయిదు బ్యాంకులు దత్తత చేసుకునేటట్టూ-కాగితపు మిల్లు కంపెనీ నిధులనుంచి- గిరిజనుల అభ్యుదయ ట్రస్టుకి యాభై వేల రూపాయలు ఇచ్చేటట్టూ అంగీకారం కుదిరింది. ఆ ట్రస్టుకి ట్రస్టీగా ఆ నాయకుడే నియమింపబడ్డాడు గానీ ఆవిషయం రహస్యంగా వుంచబడింది.

గ్రామాల్ని బ్యాంకులు దత్తత చేసుకోవటం విషయమై తన సంతోషాన్ని ప్రకటిస్తూ ముఖ్యమంత్రికి టెలిగ్రాం ఇచ్చాడు. ఇక ఆ ఫ్యాక్టరీ బైట పరిసరాల్లో ఆనందానికి అంతేలేదు. గొప్ప బహిరంగసభ జరిగింది. రాజకీయ యకుడు అధ్యక్షుడు. గాంధీ ముఖ్య అతిథి.

యువకులు జయజయ ధ్వానాలు చేశారు. చెంచులు విప్పసారా తాగి నాట్యం చేసేరు.


ఇదంతా చూసి విద్యార్థి తలతిరిగి పోయింది. ఎంత నిజాయితీగా తనీ సమస్యగురించి ఆలోచించాడు! ఆర్థిక శాస్త్రం - నైతిక శాస్త్రం - దోచుకోబడటం-వీటన్నిటిగురించి ఎంత వర్రీ అయ్యేడు! నిజంగా ఆ ప్రదేశంలో జనం తిరగబడ్తారనీ - చిన్న సైజు రివల్యూషను తప్పదనీ అనుకున్నాడు కానీ ఈ సమస్య ఇలా చిటికెలమీద తేలిపోయిందేమిటి? ఆమాటే గాంధీతో అంటే గాంధీ నవ్వేడు.

"నేను చేసింది సర్వజనామోదం పొందింది. నువ్వే చూ సే వు క దా. ముఖ్యమంత్రి కూడా అభినందనలు తెలిపాడు. అధికార పక్షపు ఎమ్మెల్యేగారి తాలూకు మనుష్యులకి ఉద్యోగం ఇవ్వటం ద్వారా కొద్దిగా త్యాగమూ, ప్రతిపక్షం వాళ్ళకి డబ్బు ఇవ్వటం ద్వారా కొద్దిగా త్యాగమూ చేసి, మన స్థానం నిలుపుకోవలసి వచ్చింది. ఈ త్యాగాలకి అయిన ఖర్చు భవిష్యత్తులో పూడ్చుకోవాలంటే మనమూ మిగతా వాళ్ళలాగే న్యూస్ ప్రింటుని బ్లాకులో అమ్ముకోవాలి. ఈ వ్యవస్థే మనిషిని కరప్ట్ చేస్తుంది. ఈ చెంచుల్దేముంది-వాళ్లు అమాయకులు.

"నేను బాధపడుతున్నది చెంచులగురించికాదు. ఇప్పటివరకూ విప్లవనినాదాలు చేసి - ఇప్పుడు జయ జయ ధ్వానాలు చేస్తున్న ఈ యువకుల గురించి - ఏమైనవి వీరి తెలివితేటలన్నీ?"

"పాతిక సంవత్సరాల వయస్సులో విప్లవం గురించి మాట్లాడని వాడి లోనూ పాతిక సంవత్సరాల తర్వాత కూడా విప్లవంగురించి మాట్లాడేవాడిలోనూ ఏదో లోపం వుందని ఓ మహాకవి అన్నాడు. అది అక్షరాలానిజం. ఈ యువకులకి విప్లవం గురించి వచన గేయాలు వ్రాయటం మాత్రమే తెలుసు. వీరి దృష్టిలో డబ్బున్న వాళ్ళంతా దుర్మార్గులు. పంచాయితీ ప్రెసిడెంట్లు ఎప్పుడూ రేప్‌లు చేస్తూ వుంటారు. కోర్టుల్లో ఎప్పుడూ అనినీతి గెలుస్తూ వుంటుంది. కొట్టు-చంపు- నరుకు- ఈమాటలు తరుచు సంభాషణల్లో దొర్లుతూ వుంటాయి. అంతే.

కార్టూన్ పోటీలో ఒకే అంశంపై వచ్చిన కార్టూన్‌లలో ప్రథమ బహుమతిపొందిన కార్టూన్లు :



వీళ్ళ ఆవేశం అంతా యూనివర్సిటీ దాటగానే తగ్గిపోతుంది, ఇప్పుడు జయ జయ ధ్వానాలు చేసిన కుర్రవాళ్ళు చాలామంది అలాంటి వాళ్ళే. సమస్యకి అసలు మూల కారణం ఎక్కడో తెలియని వాళ్ళు. ఈ గుంపులో ఒక తెలివైనవాడుంటాడు. గుంపంతా వాడి మాటమీద నడుస్తుంది. వాడు మాత్రం చదువు పూర్తయ్యాక రాజకీయ నాయకుడో, పెట్టుబడిదారుడో అవుతాడు."

ఈ విధంగా గాంధీ చిన్న చిన్న సమస్యల్ని పరిష్కరించిన పదిరోజులకి - మిల్లు ప్రారంభోత్సవం డేటు నిర్ధారణ అయింది. ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం. కేంద్రంనుంచి వస్తున్న ఆర్థిక శాఖామంత్రి ముఖ్య అతిథి.

పెద్ద ఎత్తులో అందరికీ ఆహ్వానాలు వెళ్ళినాయి.

గాంధీ ఇరుకున పడ్డాడు.

అతడింత కాలమూ తెరవెనుక వుండి దీన్నంతా నడిపిస్తూ వచ్చాడు. ఇప్పుడిక బయటపడాలా?....ఎందుకంటే ఈ ఫంక్షన్‌కి రాజారామ్మోహనరావు వస్తున్నాడు.

దీని వెనుక తనున్నాడని తెలుస్తే శివకైలాష్ బ్యాంక్ ఈ మిల్లుని ఏమైనా అవస్థలు పెడ్తుందా? అతడు ఎటూ నిర్ణయించుకోలేక పోతున్న సమయానికి-అక్కడ రామ్మోహనరావు ఇంట్లో డిన్నరు జరగటం, హనుమంతరావు చెల్లెల్ని గుర్తుపట్టటం జరిగింది.

అదే రోజు సాయంత్రం ఒక లాంగ్ డిస్టెన్స్‌కాల్ గాంధీకి వచ్చింది. గాంధీ ఆఫీసులో కాగితాలు చూసుకుంటున్నాడు. ఫోన్ ఎత్తి "హల్లో" అన్నాడు,

చాలా దూరంనుంచి-సన్నగా పీలగా ఒక కంఠం వినిపించింది "....గాంధీ!"

"స్పీకింగ్".

"నేనూ-హారికని''

గాంధీ ముందుకు తూలిపడబోయి తమాయించుకున్నాడు. హారిక!....అతడికి నమ్మశక్యం కాలేదు, తనింటినుంచి ఇంత దూరం హారిక ఫోన్‌చేస్తోంది!

అందులోనూ రాత్రి పదింటికి!

అవతల్నుంచి హారిక అంటూంది. "దాదాపు రెండు గంటల్నుంచీ ఆలోచిస్తున్నాను. జ్ఞాపకం రాగానే మీకు ఫోన్ చేసేను."

"అసలు విషయం ఏమిటి?" ఉద్వేగంలో అడిగేడు గాంధీ. అతడి గుండె వేగంగా కొట్టుకుంటూంది. ఎంతో అత్యవసరమైన విషయం వుంటేగానీ ఈ అమ్మాయి ఇంత ట్రబుల్ తీసుకుని ఇంత దూరం-ఇంత అర్ధరాత్రిపూట ఫోన్ చెయ్యదు అని అతడికి తెలుసు.

"మీరు ఈ వూళ్ళో స్థలాలమీద శంకుస్థాపనచేసిన రోజు ఒక అమ్మాయిని పరిచయం చేసేరుకదా-జ్ఞాపకం వుందా?! ఆ అమ్మాయి ఎవరు?"

గాంధీ ఊపిరి బిగపట్టి "ఎందుకు?'' అని అడిగాడు. ఏదో ప్రమాదాన్ని అతడి మనసు శంకించసాగింది.

ఆ అమ్మాయి మీకు మామూలు పరిచయస్తురాలైతే పర్లేదు. అలా కాని పక్షంలో...."

"ప్లీజ్....గో ఎ హెడ్" దాదాపు అరిచేడు ఫోన్లో.

"ఈ రోజు ఆ అమ్మాయి మా యింటికి డిన్నర్‌కి వచ్చింది. శివకైలాష్ బ్యాంక్ డైరెక్టరట. ఆ అమ్మాయిని చూడగానే ఎక్కడో చూసినట్టు వుందనుకున్నాను. ఇప్పుడు జ్ఞాపకంవచ్చింది. ఆ అమ్మాయిని మీరు పరిచయం చేసారని."


"ఆ అమ్మాయి పేరు లక్ష్మి."

"కానీ త్రిపుర అని విన్నానే."

ఆమె మాటలు మధ్యలో "త్రిపురనేని లక్ష్మి....అసలు విషయం ఏమిటి" అని అడిగేడు.

"ఆ అమ్మాయిని చూడగానే హనుమంతరావు చాటుకి తప్పుకున్నాడు. ఎందుకా అనుకున్నాను. తరువాత అతను నాన్నగారితో ఏదో రహస్యంగా మాట్లాడాడు. మధ్యలో మీ పేరు వచ్చింది. హనుమంతరావు నాన్నగారి తరపున మీ ఆచూకి లాగటంకోసం మీ ఇంట్లో నియమింపబడ్డ మనిషి అని తెలుసు. అతడికీ ఆ అమ్మాయికీ ఏం సంబంధమా అని ఆలోచించి-ఎటూ తెగక -మీకు ఫోన్‌చేస్తున్నాను.

కార్టూన్ పోటీలో ఒకే అంశంపై వచ్చిన కార్టూన్‌లలో ప్రథమ బహుమతిపొందిన కార్టూన్లు :



ఇదేమన్నా మీకు ఉపయోగ పడ్తుందా—" ఫోన్లో గట్టిగా మాట్లాడటంవల్ల ఆయాసంతో అడిగింది.

గాంధీ అచేతనుడయ్యాడు. ఆమె ఏదో అంటూంది. అతడు వినటంలేదు.... లక్ష్మి డైరెక్టర్ అన్న విషయం రామ్మోహనరావుకి తెలిసిపోయిందా? ఎలా.... ఇప్పుడెలా? అతడి మెదడు మొద్దుబారినట్టయింది.

ఈ విపత్కర పరిస్థితినుండి తప్పించుకోవడం ఎలా?

"చిన్న విషయానికి అనవసరంగా ఫోన్‌చేసి మిమ్మల్ని డిస్టర్బ్ చేసేనా"

"లేదు లేదు హారికా-మీరు శ్రమతీసుకొని ఇప్పుడు చేసిన ఈ ఫోన్‌కాల్ నాకెంత సాయం చేసిందో-నన్నెంత రక్షించిందో మీకు వివరించి ఫోన్లో చెప్పలేను.

థాంక్యూ హారికా! థాంక్యూ."

ఫోన్ పెట్టేసి - కుర్చీలో అలాగే కూర్చుండి పోయాడు. ఎంతో సేపు కాదు. అయిదు నిమిషాలో-పది నిమిషాలో... అంతే. వెంటనే లక్ష్మికి ఫోన్ చేయటం ప్రారంభించాడు.

ట్రంక్ కాల్ వచ్చేసరికి రాత్రి ఒంటిగంట కావస్తూంది. ఈ రెండు గంటల్లో అతడేమి ఆలోచించాడో అతడికే తెలీదు. తను అనుకున్నదానికన్నా ముందుగానే రామ్మోహనరావ్‌కి ఈ విషయం తెలిసిపోవటంవల్ల తనప్లాన్ పునాదుల్తోసహా కూలి పోయిందని మాత్రం తెలుసు. తరువాత ఏంచెయ్యాలో-చదరంగంలో తరువాత ఎత్తు ఏంవెయ్యాలోమాత్రం తెలియటంలేదు. అంతలో కాల్ వచ్చింది.

గాఢనిద్రలో వున్న లక్ష్మి నిద్రమత్తులోనే ఫోన్ ఎత్తి "హల్లో" అంది.

"నేనూ గాంధీని, అక్కడ హనుమంతరావుగానీ, ప్రియంవదగానీ వున్నారా?"

"లేరు. ఏం?"

"అయితే జాగ్రత్తగా విను, ఈరోజు సాయంత్రం గానీ నువ్వు రామ్మోహనరావు ఇంటికి వెళ్ళావా?"

"ఆ. డిన్నర్‌కి వెళ్ళాను."

"అదే కొంపముంచింది. నువ్వు లక్ష్మివి అని అతడికి తెలిసిపోయింది. హనుమంతరావ్ ద్వారా!"

ఒక్కసారిగా ఆమె నిద్రమత్తు దిగిపోయింది. "ఎలా ఇప్పుడు" అంది.

"ఈ విషయం తెలిసినప్పటినుంచీ ఆలోచిస్తున్నాడు ఏం చెయ్యాలా అని! ఈ టైమ్‌లో జి. టి. హెచ్. కంపెనీ ఇంకో బ్యాంక్ వెతుక్కోలేదు. అయిదు సంవత్సరాల గడువు పూర్తి కావటానికికూడా ఇంకా ఎంతో కాలంలేదు."

ఏమీ తోచనట్టు ఆమె మౌనంగా వింటూంది.

"— ఈ పరిస్థితిలో మనం కొద్దిలో కొద్దిగా నష్టపోకుండా వుండాలంటే ఆ బ్యాంకు షేర్లన్నీ అమ్మేసి-డైరెక్టరు పదవికి రాజీనామా ఇచ్చెయ్య....అంతకన్నా చేయగలిగిందేమీ లేదు. వచ్చిన డబ్బుతో సంతృప్తిపడదాం" అని ఫోన్ పెట్టేసేడు.

ఇక ఆ రాత్రికి నిద్రవుండదు.

తన క్వార్టర్ నుంచి బైటకొచ్చాడు. దూరంగా ఫ్యాక్టరీ ఇంకోనాల్గు రోజుల్లో ప్రారంభోత్సవం!

అది జరగదు. జరిగినా-బ్యాంకు సరయిన సమయానికి అప్పు ఇవ్వని కారణంగా-డబ్బులేక-మరుసటి రోజునుంచే మూత పడ్తుంది....అతడు చప్పున తల తిప్పుకున్నాడు.

ఇటువైపు....అంతా అడివి. క్వార్టర్ చుట్టూ ఫెన్సింగ్. ఫెన్సింగ్ అవతల సెలయేరు, దూరంగా ఎత్తయిన టేకు వృక్షాలు.

వెన్నెల పిండారబోసినట్టు వుంది.

ఒక జింక పిల్లల్నేసుకుని సెలయేటి దగ్గరకొచ్చి నీళ్ళుతాగుతోంది.


అతడు ఫెన్సింగ్ దగ్గరకివచ్చి నిలబడ్డాడు.

మళ్ళీ రెండోసారి హారిక తనకి మాత్రమన్నా సాయం చెయ్యకపోతే తను మట్టిగొట్టుకుపోయివుండేవాడు. ఇప్పుడేదో కొద్దిడబ్బుతో ఇందులోంచి బైటపడ్డాడు. పోతే ఇంక పందెం ప్రసక్తి ఏమీలేదు....అప్రయత్నంగా అతడు 'మ్ప్' అన్నాడు.

అలికిడికి నీళ్ళుతాగుతున్న జింక తలెత్తి చూసింది. దూరంగా వెన్నెల్లో మనిషిని గమనించింది. ఆ అడవిలో జంతువులకు మనిషి ఆనవాలు అలవాటే. అది కదలిపరుగెత్తబోయి, అతడు శిలలా వుండటంచూసి, పిల్లల్ని నీళ్లు తాగనిచ్చి, ఆ తరువాత తాపీగా సాగిపోయింది.

ఎంత అదృష్ట జీవులీ జంతువులు! దుఃఖం-బాధ-కాంపిటీషను-ఒకర్నొకరు

కార్టూన్ పోటీలో ఒకే అంశంపై వచ్చిన కార్టూన్‌లలో ప్రథమ బహుమతిపొందిన కార్టూన్లు :



మోసం చేసుకోవటం-ద్వేషం-ఇవేమీ లేవు.

ఫెన్సింగ్ రాడ్‌మీద తల ఆన్చుకుని కళ్లు మూసుకున్నాడు గాంధీ. కొంచెం సేపటికే-ఆ అడవి మధ్య-వెన్నెల్లో-అతడు వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు.

డబ్బు సంపాదన పూల పాన్పుకాదు. ఆ పరమపద సోపానంలో ఏదో ఒక పడగ నీడన ప్రతీ మనిషి అలా రోదించే వుంటాడు. కనీసం నిశ్శబ్దంగానైనా రోదించకుండా లక్ష్మిని చేపట్టినవాడెవడూ లేడు... టాటా బిర్లాలతో సహా.

ం ం ం ం ం ం

ఆరాత్రి లక్ష్మికూడా నిద్ర పోలేదు.

అయితే, గాంధీకి తగిలినంత షాక్-ఈవార్త వల్ల లక్ష్మికి తగల్లేదు. ఏదో ఒక రోజు ఈ వార్త రామ్మోహనరావ్‌కి తెలుస్తుందని ఆమె అనుకుంటూనే వుంది.

ఒక బాంకుకు డెరెకరె వుండి-నంత అన్యాయంని ఇంటో వుంచుకుని,

ఆవిషయం రామ్మోహనరావుకి తెలియకుండా దాయగలగటానికి ఇదేమీ నాటకం కాదు. అసలింత కాలం దాయగలగటమే గొప్ప విషయం.

అందువల్ల ఆమె అనుకున్నంతగా బాధ పడలేదు. కానీ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం ఇంక కొద్ది రోజుల్లో పెట్టుకుని ఇలా అయిందేమిటా అని బాధపడింది. అంతే ఇక రామ్మోహనరావ్ తమని ఆడిస్తాడన్నది నిర్వివాదాంశం.

అయినా ఆమె ఈ "గేమ్" ఓడిపోయినట్టు వప్పుకోలేదు. రాత్రి ఫోన్ వచ్చినప్పటిమంచీ ఆలోచిస్తూనే వుంది.

పొద్దున్న ఆరింటికి టాటావాలాకి ఫోన్ చేసి తను ఆతని ఇంటికి వచ్చి కలుసు కోవదల్చుకున్నట్టు చెప్పింది.

అంత ప్రొద్దునే వచ్చిన ఆ అమ్మాయిని చూచి టాటా వాలా ఆశ్చర్యపోయాడు. అందులోనూ-ఆమెకళ్లు రాత్రంతా నిద్రలేనట్టు ఎర్రగా వున్నాయి.

"ఏం జరిగింది-" అని అడిగాడు- డ్రాయింగ్ రూమ్‌లో కూర్చున్నాక.

ఆమె వెంటనే జవాబు చెప్పలేదు. చేతి వేళ్ళవైపు చూసుకుంటూ చాలాసేపు వుండి, ఆమె కళ్ళెత్తేసరికి వాటినిండా నీళ్లున్నాయి. అతడు కంగారుపడి "ఏమైంది త్రిపురాదేవీ" అని అడిగాడు.

"ఆపేరుతో నన్ను పిలవొద్దండి! నా అసలు పేరు లక్ష్మి" అంది, అతనికి అర్థంకాలేదు. "ఏమిటి మీరు అంటున్నది "అన్నాడు.

"ప్రతీ మనిషికి అంతరాత్మ అనేది ఒకటి ఉంటుందని మీకు తెలుసు చాలా రోజుల్నుంచీ. అది నన్ను ఈపనికి నియమించిన వ్యక్తికి ద్రోహం చెయ్యలేక ఒక వైపు- నన్ను ఆప్యాయంగా చూసుకుంటూ ఆత్మహత్య అంటే ఏమిటో నాకు చూపించిన మీకు ద్రోహం చేయలేక మరొక వైపు నాలో నేనే ఘర్షణపడ్తూ వచ్చాను ఇంతకాలం. ఇక నేనీ అంతర్‌సంఘర్షణని భరించలేను. అందుకే అంతా మీతో చెప్పెయ్యదల్చుకున్నానని నిక్కచ్చిగా గాంధీతో చెప్పేసేను."


"గాంధీ" పేరు వినబడేసరికి టాటావాలా ఉలిక్కి పడ్డాడు. మొదట లక్ష్మి చెబుతున్నది అర్థంకాలేదు. అర్థం అయ్యేసరికి లక్ష్మిని పాముని చూసినట్టు చూసేడు. కానీ అది క్షణంసేపు మాత్రమే, ఆమె ఆకారం చూస్తూంటే జాలేసింది.

లక్ష్మి ఎదురుగా నిలువుటద్దం వున్నది అందులో చూస్తూంటే తన నటన తనకు తెలుస్తూంది.

గొప్ప మలుపు తిరగబోయే పాయింటు ఇక్కడే వున్నదని ఆమెకి తెలుసు. తాను తీసుకోబోయే రిస్కు సంగతి కూడా ఆమెకు తెలుసు. అయినా ఇందులో పోయేదేముంది? గాంధీ ఎలానూ సర్వం కోల్పోయినట్టు నిర్ణయానికి వచ్చేసి తనని షేర్లు అమ్మెయ్యమన్నాడు. తనే కొద్దిగా రిస్కు తీసుకుని, చీకట్లో ఓ బాణం వేద్దామనుకుంటూంది.

కానీ మరీ చీకటిగా వుంది. బాణం ఎటు వెళ్తుందో-

వడి వడిగా కొట్టుకుంటున్న గుండెని నొక్కిపట్టి—తను క్రితంరాత్రి అనుకున్న ప్లేన్‌ని అమలు జరపటం ప్రారంభించింది.


అలనాటి చరిత్రలు - ఈనాటి మేటి నవలలు
శ్రీ ప్రసాద్ రచనలు
(విజయ సీరియల్స్)
విజయనగర పతనం-1 ——— 13·00
విజయ నగర పతనం - 2 ——— 12·00
షాజహాన్ ——— 13·00
సామ్రాట్ శ్రీరంగరాయ ——— 10·00
లకుమాదేవి (లల్లాదేవి రచన ఆంధ్రభూమి సీరియల్) - 15·00
ఆర్య చాణక్య ——— 13·50
అప్పాజీ ——— 12·00
యుగంధర్ ——— 13·50
రోషనార ——— 10·00
* అన్ని బుక్ షాపుల్లోనూ దొరుకుతాయి. దొరక్కపోతే కోరిన పుస్తకాల విలువలో ఒక రూపాయి తగ్గించి M.O. పంపితే మిగిలిన మొత్తానికి V.P.లో పంపుతాము!
నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్
విజయవాడ-520 002.
నవజ్యోతి పబ్లికేషన్స్

మినీ కథ

రైన్ బో

సౌదామిని

"నిప్పుని ముద్దెట్టుకుంటే ఏమౌతుందీ అంట!! రైలుకింద తలదూరిస్తే పరిణామం?-ఈ రెంటికన్నా పరమఖచ్చితమైన విషయం జగన్నాథశర్మతో చెలగాటం-అంటే ఆయన శీలాన్ని శంకించటం" వగైరా-చెప్పాలంటే-అతని నిజాయితీ, జీవన పద్ధతులూ విశేషించి ప్రిన్సిపుల్స్ అనేవి అతని శరీరవు బృహద్ధమని! అల్లాటి జగన్నాథశర్మ కుమారుడికా ఈదుష్ప్రవర్తన!! "హమ్మ వాడిమొహం ఈడచా!!.... కుర్రాడు ఏదో స్కూలికి తగులడి చదువు అఘోరిస్తాడనుకుంటే పీడిమొహం మండా-ఆ వంశం ఏమిటి! ఆతండ్రేవిటీ, ఆఇది ఏవిటీ-హమ్మమ్మ-చెడబుట్టాడు ఆ తండ్రికి. ఈనంగద్దెలిస్తే ఆ అగ్నిహోత్రం ముండావాడు గుటుక్కున గుండాగి చచ్చినా చావడు!"

ఆఫీను మహా యంత్రంలో ముఖ్య ఇంధనం జగన్నాథశర్మ. కుటుంబదుర్భర నౌకకి చుక్కాని - జీవన మహారణరంగంలో, అప్పులాళ్ళ చిత్ర విచిత్ర వ్యూహాల్లో నెగ్గుకొస్తున్న ఖడ్గవీరుడు జగన్నాథశర్మ - ఉత్తమ ఇల్లాలు, ఉత్తమ సంతతి - మొత్తం ఎనిమండుగురు. ఎల్లా ఈదుతున్నాడోగాని మంచి ముండావాడు. జగన్నాథశర్మ!

"ఇటుచూస్తే తొమ్మిదోక్లాసు చదివే గుంటన్నరవెధవ స్కూలు విడిదాక తిన్నగా ఇంటికిఏడవకర్లే?! .... అంటే వుద్దేశం ఇపుడు లౌలెటర్స్ రాసే వుద్యమంలో వున్నాడనిగాదూ, బీడీ, సిగరెట్టు మద్యపానాదులూకావు-ఐతేవటుకు? .... ఇవ్వాళ ఇల్లా చెడితే రేపు మరోలా చెడచ్చు - ఆదేదో సామెత చెప్పినట్టు-హమ్మో-ఆ ఉత్తమ ఇల్లాలు సావిత్రమ్మ ఉరెట్టుకుంటుంది, పిల్లలు ఉప్పుపాతరేసుకుంటారు, హారి దౌర్భాగ్యుడా సాయంత్రం విద్యానగర్‌లో ఇంటివాళ్లు చూడరని, చిక్కడపల్లి ఆటోరిపేరింగు షాపులో - ఆపని వెధవల నరసన-పీడి కడుపుడక-చచ్చి ఆటోక్లినింగు, రంగులు పులవడవా? పైగా ఆ వెధవ తుక్కు జిడ్డు నంగిరి బట్ట వేసుకుని!.... వాడిచ్చే ఐదురూపాయలకు వాడి వెధవ స్నర కక్కుర్తి - బ్రాకెట్టుగాని ఆదే వయసుగాదే? ఎందుకాడబ్బు వెధవకి! - సినీమాలా? చెప్తా చెప్తా వెధవని - తోలు తీయించేస్తా వాడి తండ్రితో చెప్పి - హమ్మ - హమ్మ...."

○ ○ ○ ○

"అల్లా నిలువు గుడ్లెట్టి చూస్తావే - చెప్పిచావు! ఆటో షాపులో పని చేసేవా

లేదా?" జగన్నాధశర్మ గర్జన.

"మాట్లాడవేరా నంగిలా-దరిద్రుడా- చెప్పేడు - అక్కడెక్కడో పన్జేసేవా లేదా? పెద్దవారు శాస్త్రిగారు ఇవాళ నిన్ను రోడ్డుమీద చూడబట్టి తెల్సింది - ఏం మమ్మల్ని రవ్వమాత్రం బతకనియ్యవేంటి? చెప్పు"అంది సావిత్రమ్మ....

"కొట్టకమ్మా - కొట్టకు" పిల్లలంతా సావిత్రమ్మ కాళ్లు చుట్టేశారు - రిపోర్టు ఇచ్చిన శాస్త్రిగారు జగన్నాధశర్మ అనే నిప్పుని పక్కగదిలోకి లాక్కెళ్ళారు. కాలనీకుండా-


శాస్త్రిగారెళ్ళిపోయాక - రాత్రి పదింటప్పుడు, కళ్ళు తుడుచుకుని స్టౌలో పుల్లగీసి వడేసింది వంటకని శ్రీమతి సావిత్రి.


జగన్నాధశర్మ కుర్రాడి చెయ్యిపుచ్చుకున్నాడు,

"ఏడవకు నాన్నా - నీకు వచ్చేనెల ఓలాగో, ఓచొక్కావో కొనిపెడతా - ఏంచెయ్యనుచెప్పు నీచేత కూడ పనిచేయించాల్సి వస్తోంది - నా బంగారు తండ్రి, నరే-జాగ్రత్తనాన్నా. పనిమానెయ్యకు ఎంతొస్తేఅంత. ఆటోషాపులో ఆ వెల్డింగ్ వైర్లూ అవీ జాగ్రత్త కంటికి ప్రమాదం - ఏం -"

కుర్రాణ్ణి గట్టిగా తలమీద ముద్దెట్టుకున్నాడు. "శాస్త్రిగారి మాటకేం ఆయనక ఈ సంగతి ఇదివరలో నేనే చెప్పలేదు. నువ్వు పన్చేస్తున్నట్టు ఎవళ్ళకి చెప్పక -నేనూ చెప్పనుమరి తెల్సిందా"★

కార్టూన్ పోటీలో ఒకే అంశంపై వచ్చిన కార్టూన్‌లలో ప్రథమ బహుమ పొందిన కార్టూన్లు :





సర్‌ప్రైజ్

కస్తూరి వేణుగోపాల్



"నీతూ....నీతూ...." అంటూ రేసు గుర్రంలా........ నరానరి వంటింట్లోకి దూసుకొచ్చేడు నిరంజనం. అతని కళ్ళు మెరుస్తున్నాయి ఆనందంతో.

"అబ్బ....ఏమిటండీ మీ పరుగులు?.. ఇవతల నూనె మరుగుతోంది........" (బాణలి, బగోణి) 'బాండీ' లో కాగిన గుమ్మడి వడియాల్ని తీసి గిన్నెలో వేస్తూ చిరుకోపంతో అంది సునీత.

"ఇద్దరం కలిసి తీరిగ్గా వంటచేద్దాం గానీ, నేనో శుభవార్త తెచ్చాను ముందదేవిటో చెప్పుకో....చూద్దాం!...." సిలిండర్ని 'ఆఫ్' చేస్తూ అన్నాడు నిరంజనం.

అదేదో తేలేదాకా తనపని తెమలదనేది సునీత అనుభవ సారం. అందుకే 'ఏంతెచ్చి ఉంటారా?....' అన్న ఆలోచనతో భర్తకేసి చూసింది. చేతులురెండూ ఖాళీగా వేలడుతున్నై కనకా, ఏ చీరో, నారో తేలేదన్నది స్పష్టం ఫస్టు తారీకు గనక 'జీతం' రావటమో........సినిమా టిక్కెట్లు తేవటమో మామూలువిషయం.


ప్రమోషనా?.... ఊహూఁ!.... అలాంటి సూచల్నిప్పుడప్పుడేలేవని ఓసారి ఆయనే చెప్పేరు సునీతతో.

"ఇంకేమైఉంటుంది చెప్మా!?....ఆఁ! గుర్తుకొచ్చింది...."ప్రమోషన్!!"...... "రాజమండ్రి"కి ట్రాన్స్ఫరు చేయించుకుంటే, ఎంచక్కా అమ్మా, నాన్నల దగ్గరుండొచ్చు"నని సంవత్సరం నుంచీ నువ్వింతకీ 'ఫెయిల'యావన్నమాట!..."

"అయితే అయ్యాన్లేండి".... పేనయేం వుద్ధరించేదుందీ?....అదేదో చెప్పండిబాబూ త్వరగా, నా కవతల చాలా పనుంది.." మళ్ళీ స్టవ్ వెలిగించబోయింద.

"చెప్తానుండుమరి!...ముందో స్ట్రాంగ్ కాఫీ పట్రా..."గర్వంగా....కళ్ళు పైకెగరేసేడు....... కాలుమీద కాలేసుకూచుని

కార్టూన్ పోటీలో ఒకే అంశంపై వచ్చిన కార్టూన్‌లలో ప్రథమ బహుమతిపొందిన కార్టూన్లు :



పోరుతోంది....బహుశా అదే అయివుండొచ్చనుకుంది....అడిగేసింది కూడాను విని, పెద్దగా నవ్వేసేడు నిరంజనం.

"అప్పుడెప్పుడో తమాషాకేదో అంటే, 'ఇల్లరికం' తరలించుకెళ్దామనా నీ 'ప్లాను'!?....ఆ పప్పులేం ఉడకవుగానీ, 'హె, హె'....అంటూ కాలరెగరేసేడు.. 'ఆర్డ'రేసేడు ఎలాగో పెళ్ళైన పదేళ్ళకి.

"అదేదో చెబితేనే కాఫీ...."ముద్దుగా మొండికేసింది బుంగమూతిపెట్టి....మళ్ళీ సునీతే గెల్చింది.

"అయితే విను!....వచ్చే నెల్నించీ...

ఏమిటీ?..." ప్రశ్నించేడు ఉడికించేందుకు.

"వచ్చే నెల్నించీ...." రిపీట్ చేసింది సునీత....

"మాకు....ఏవిటీ...."

"ఆ, మహారాజా 'మీరే', చెప్పండి!"

"ఇరవయ్యైదు రూపాయలు డి.ఏ (కరువు బత్తెము) పెరిగింది తెలుసా?... హ హ హ..." మరింత గర్వంగా మీసం మెలేసేడు నిరంజనం. భర్త చెప్పిందంతావిని,

"ఓస్........ఇదా మీరుతెచ్చిన శుభ వార్త!?........అంతకంటే మంచి వార్త నేను చెప్తా వినండి...." గొంతు సవరించుకుని మొదలెట్టింది సునీత.

"ఉదయం....'బాబాయి'గారొచ్చేరు" అంతే!....నిరంజనం గుండెలో 'బాంబు' పేలింది. "రాడు మరీ!....ఆరోజు 'ఫస్టు' తారీకని తను మర్చేపోయినా, ఆయనెందుకు మరచిపోతాడు?!...."

సదరు బాబాయి వాళ్ళింటి ఓనరు. మూడో మనిషొస్తే, మెసిలేచోటు చావదు గానీ, వెధవ మూడ్రూములకీ మూడొందలు అద్దె. అదికాక కరెంటూ, వాటరు బిల్లులు నిరంజనమే భరించాలి. ఆఫీసుకు దగ్గరని....నిరంజనం పాకులాట. ఇంకా 'అద్దె' పెంచాలని ఓనరు యోచన.... సూచనప్రాయంగా రెణ్ణెల్లనించే వస్తోంది కర్ణాకర్ణిగా. అందుకే బాబాయొచ్చాడని భార్యచెప్పగానే, 'యముడుగా రొచ్చా' రన్నట్టు వినపడి ఝడుసుకున్నాడు.

"ఆ. ఏవన్నాడూ?....అద్దె యిచ్చి పంపేశావా?....లేదా?...."అనుమానంగా అడిగేడు.

"ఏవన్నాడా?....ఆదేమరి 'శుభవార్త' ...." నవ్వుతూ ఉడికించింది భర్తని సునీత.

"ఔను!.... ఏవన్నాడనే అడుగుతున్నా....అదేదో తొందరగా చెప్పేడు" ఆ సస్పెన్సుకి తను తట్టుకోగలనా? అన్న 'భయం' నిరంజనాన్ని పెడబొబ్బ పెట్టించింది.

"ఏ మన్నాడా?... వచ్చే నెల్నించీ మీకు డి. ఏ. పెరుగు తోందని పేపర్లో చదివి సంతోషించేట్ట...."ఇంకేదో చెప్పబోతుండగా పనిమనిషొచ్చి పాలపేకెట్ ఇచ్చెళ్ళింది.... "సంతోషించాడూ?.... ఏడవ లేక పోయేడు!...." కసిగా పళ్ళు నూరుకున్నాడు నిరంజనం.

"అందుకనీ." ....మళ్ళీ చెప్పటం మొదలెట్టింది సునీత.


"ఆ....అందుకని-...." ఆత్రుత నణుచుకున్న కొద్దీ, గుండె వేగంగా కొట్టుకో సాగింది నిరంజనానికి.

"ఈనెలనుంచీ అద్దె నలభై రూపాయలు ఎక్కువ చేస్తున్నాట్ట.... ఇష్టం వుంటే వుండండి, లేకుంటే ఖాళీచేయమని చెప్పి డబ్బు తీసుకెళ్ళేరు...."చావు కబురు చల్లగా చెప్పినట్టు చెప్పింది సునీత. ఇంకా ఏదో చెబుతూనే వుంది... కానీ నిరంజనాని కవేమీ వినపట్టం లేదు.

అప్పటిదాకా వెయ్యి కేండిల్ బల్బులా వెలిగి పోతున్న నిరంజనం మొఖం, కాలిపోయిన బల్బులా నల్లబడింది.

"సరే, కానిని కాఫీ తగలడు...." విసుక్కున్నాడు నిరంజనం భార్యమీద.

"గ్యాస్ అయి పోయిందండీ...." అంది ఏడుపు ముఖంతో సునీత చెప్పలేక చెబుతున్నట్లు. పరిస్థితి అంత సీరియస్ అవుతుందని ఆమె వూహించలేదు. భార్య ముఖంలోకి చూసి- ఏమన్లేక, తనని తనే తిట్టుకుంటూ విసురుగా బైటికెళ్ళి పోయేడు నిరంజనం. ★



శుభ్రమైన తాజా శ్వాస...
ఆరోగ్యంవింద గట్టి పళ్ళు
కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం
ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకుండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.
మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.
అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.
కోల్గేట్ యొక్క నమ్మకమైన మాత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:
మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.
కోల్గేట్ యొక్క పాటిలేని వర్యగం నురుగు బాగా తోతుకుపోయి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.
ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.
కోల్గేట్‌లోని తాజా మింటే రుచివలన బ్రష్ చేసుకుంటున్నప్పుడు ఎంతో హాయి.
నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని
ఎదుర్కోండి!
Colgate
DENTAL CREAM
STOPS BAD BRE
సంపూర్ణమైన దంతరక్షణ కోసం
కోల్గేట్ సైగార్డ్ టూత్ బ్రష్‌లనే వాడండి.
మూడింతలు మేలైనవి
1 పళ్ళ ఎనామెల్‌కి రక్షణ
2 పళ్ళ పొరబారినుండి రక్షణ
3 చిగుళ్ళకు రక్షణ
DC.G 74 TL

బ్లాకౌట్

పినిశెట్టి శ్రీనివాసరావు

అప్పుడు నేను యూనివర్సిటీలో చదువుతున్న రోజులనుకుంటాను రాత్రి తొమ్మిదిగంటల సమయంలో సైరన్లు మ్రోగటం, లైట్లన్నీ ఆరిపోవటం, ఎటు చూసినా గాఢాంధకారం అలుముకుంది. హాస్టల్లో స్టూడెంట్సమంతా రూమ్‌లోంచి బయటకు వచ్చేశాం; ఏం ప్రమాదం జరుగబోతుందోనన్న భయంతో. అవి యుద్ధం జరుగుతున్న రోజులన్నమాట:

అప్పుడలా 'బ్లాకౌట్' చేశారంటే అర్థం వుంది.

శత్రు విమానాలు బాంబులు కురిపించి ఆస్తి, ప్రాణనష్టం కలుగకుండా చేయటానికి, అవి వచ్చేముందుగా బ్లాకౌట్ చేశారంటే ఒక ప్రయోజనం వుంది. కానీ ఏ కారణం లేకుండా, ఆ పేటలో నిత్యం దీపాలు వెలగకపోవటానికి అర్థం ఏమయ్యుంటుంది? వాళ్లు పేదలే కావచ్చు. వాళ్ళ ఇళ్ళు పూరిపాకలే కావచ్చు. అంతమాత్రంచేత వాళ్ళకు మాత్రం వెలుగు అవసరం లేదా? ఇంటిలో కాకపోయినా, కనీసం వీధిలోనైనా విద్యుద్దీపాలకు నోచుకోని నిర్భాగ్యులా వాళ్ళు? వెలుగు నోచుకోని చీకటి బ్రతుకులా వాళ్ళవి? వాళ్ళను చీకట్లో బ్రతకమని, వాళ్ళ చుట్టుప్రక్కల బ్రతికేవాళ్ళకు రాత్రిని పగలుగా మార్చే దేదీప్యమానమైన విద్యుద్దీపాలివ్వటం సమానత్వం అని చెప్పుకుంటూ, సమాజంలో పేదవర్గానికి చేసే అన్యాయానికి ఇదొక ప్రత్యక్ష సాక్ష్యం. పోనీ వాళ్ళందరూ కలిసి, మా వీధిలో దీపాలు వెలగటంలేదని ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువాళ్ళకి రిపోర్టు ఇవ్వొచ్చుగా? సరే! వాళ్ళకు ఈమాత్రం తెలిస్తే ఇంకేం? మనదేశం ఏనాడో బాగుపడేది. నోట్లుచ్చుకుని వోట్లేయటం తెలుసు వీళ్ళకు. "లేకపోతే ఆ చుట్టుపక్కలంతా లైట్లు వెలుగుతూంటే మా పేటలోనే ఎందుకు వెలగవు?" అని అడిగాడా ఒక్కడు. తమ హక్కులకోసం ధైర్యంగా ముందుకొచ్చి పోరాడేవాడొక్కడున్నాడా అని వీళ్ళల్లో? వీళ్ళ మెదడులో మట్టితప్ప ఆలోచించే శక్తి వుండదు. అందుకే నాలాంటివాడు పూనుకుని ఏదో ఒకటి చేస్తేతప్ప ఈ సమ



స్యకు పరిష్కారం కుదరదు.

అందుకే ఒక 'ఐడియా' ఆలోచించాను. నేనే ఒక కంప్లయింట్ రాసి, ఆ పేటలోవాళ్ళందరిచేత, సంతకాలో, వేలిముద్రలో వేయించి, డిపార్టుమెంటు వాళ్ళకి ఇవ్వాలని.

ఐడియా అయితే బాగానేవుంది. కానీ ఆచరణలో పెట్టటానికే సందేహిస్తున్నాను. సంఘంలో ఒక 'స్టేటస్' వున్న నేను, పేదల కొంపలచుట్టూ తిరిగి, ఏదో సహాయం చేయాలనుకోవటం ఏం బాగుంటుంది? వాళ్ళంతట వాళ్ళు వచ్చి అడిగితే సహాయం చెయ్యటంవేరు. తగుదునమ్మా అని నేనే కల్పించుకుని, పూసుకు-పూసుకుని తిరగటం వేరు. మరైతే ప్రతివాడు ఇలా తన స్వార్థం, తన బాగోగులు, తన స్టేటస్ అంటూ మడికట్టుక్కూర్చుంటే తోటివాడికి సహాయపడగలిగేదెప్పుడు? మన అవసరాలు తీర్చుకుంటూ తోటివాడికి అంతో ఇంతో సాయపడటంలోనే వుంది జీవితానికి అర్థం. అందుకే ఎలాగైనా ఈ విషయంలో వాళ్ళకు సహాయం చేయటానికె నిర్ణయించుకున్నాను.

○ ○ ○

పగలయితే ఎవరైనా చూస్తారని, చీకటిపడ్డాక ఆ పేటలోకి అడుగు పెట్టను. అలా చీకట్లో, జాగ్రత్తగా అడుగులో అడుగు వేసుకుంటు, అటూ ఇటూ చూసుకుంటూ, ఒక్కొక్క ఇల్లు దాటుకుంటూ నడుస్తున్నాను. కొంత దూరం వెళ్ళాక ఓ మర్రిచెట్టు కనబడింది దానిచుట్టూ రెండు అడుగుల వెడల్పున సిమెంటు చేయబడిన అరుగుంది. పూరి పాకల్లోంచి కిరోసిన్ దీపాలు గుడ్డిగుడ్డిగా

వెలుగుతున్నాయి. వాళ్ళ బ్రతుకుల్లాగే. నా వెనుక ఒకతను ఫాలో అతుతునట్లని పించింది. వెనక్కు తిరిగి చూశాను. నిజమే ఒకతను నన్ను ఫాలో అవుతు న్నాడు. అయితే నా పని కొంచెం ఈజీ అయినట్టే అనుకున్నాను. ఇతన్ని పట్టు కుని, నా ఉద్దేశ్యం చెప్పి, ఇతని చేత ఈ పేటలోవున్న వాళ్ళందరికీ చెప్పించి కంప్లయింట్ ఇస్తే-అప్పుడువీళ్ళ వీధుల్లో కూడా రాత్రి పట్టపగలుగా మరదూ? అనుకుంటూ మర్రిచెట్టు దగ్గరగా వచ్చి ఆగాను. అతను, నావెనుకనే వచ్చి నుం చున్నాడు.

"మీరు ఈ పేట వాళ్ళేనా?" అడి గాను.

"అవును" అన్నాడు అతను.

ఆతను పాంటు, షర్టు వేసుకున్నాడు. కొంచెం చదువుకున్న వాడిలాగనే వున్నా డు. నేను చెప్పేది అర్థం చేసుకోగలడన్న ధైర్యం వచ్చింది.


"మీతో పనుండి వచ్చాను" అన్నా న్నేను.

"నాకు తెలుసు." అన్నాడతను.

ఆ చీకటిలో అతని ముఖం సరిగ్గా కనపట్లంలేదు నాకు.


"అరే! ఇతనికెలా తెల్సిందబ్బా నే

కార్టూన్ పోటీలో ఒకే అంశంపై వచ్చిన కార్టూన్‌లలో ప్రథమ బహుమతి పొందిన కార్టూన్లు :



గోరాశాస్త్రిగారికి జ్యోతి నివాళి వచ్చే సంచికలో ప్రచురిస్తాము. -సం.





అపూర్వమైనది లిరిల్. పచ్చని తరంగరేఖలు.
నిమ్మకాయల్లోని తాజాదనపు ఉత్సాహంతో.
చురుకైన, పులకరింపజేసే లిరిల్ మిమ్మల్ని
వననారిగా రూపొందిస్తుంది.

లిరిల్

తాజాదనపు సబ్బు. నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో

హిందూస్తాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తి.


నెందకొచ్చానన్నదీ?" అనుకుని ఆశ్చర్య పోయాను.

"ఇక్కడకు వచ్చేవాళ్ళు అంతా ఒకే పనిమీద వస్తారు. మీరు ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. రండి. మీకుకావలసిన చోటుకు తీసుకెళ్తాను." అన్నాడతను.

"వొద్దు వొద్దు ఇక్కడే కూర్చుని టానికి మీకు సహాయం చేద్దామని వచ్చాను. నేను చెప్పినట్లు చెయ్యండి చాలు. మీ పేటనుండి ఈ నీకట్లు పారద్రోలి వెన్నెల కురిసేలా చేస్తాను" అన్నాను నేనేదో ఉపకారం చేయబోతున్నానన్న ఉద్దేశ్యంతో.

అంతే! అతను బిగ్గరగా నవ్వాడు.

కార్టూన్ పోటీలో ఒకే అంశంపై వచ్చిన కార్టూన్‌లలో ప్రథమ బహుమతి పొందిన కార్టూన్లు :



మాట్లాడుకుందాం." అన్నాను.

"ఈ చెట్టు కింద - ఈ నీకట్లోనా" అన్నాడు.


"ఆ! అందుకే. నేవొచ్చిందందుకే. ఈ నీకటి గురించి మాట్లాడటానికే. ఆ చుట్టుప్రక్క లంతా కరెంటు దీపాలు వెలిగిపోతూంటే మీరు ఈనీకట్లో ఎందు క్కూర్చుంటున్నారని అడగడానికే వచ్చాను మీ అందరిచేత కప్లయింట్ ఇప్పించి, మీకు వెలుతురు తీసుకురావ

"ఓరి పిచ్చోడా" అన్నట్లు చూశాడు నావంక.

నవ్వి నవ్వి ఆయాసం తీర్చుకున్నాక "ఇంతేనా! ఇంకేమైనా ఉందా మీరు చెప్పదలచుకుంది? మాకు దీపాలు-ఎలుగు రప్పిత్తారా? వెన్నెల కురిపిత్తారా? కంప్లైంట్ ఇప్పిత్తారా, కంప్లెయింట్ ఇత్తే ఏటవుద్ది? కరెంటోళ్ళొచ్చి ఈ స్తంభాలకు బల్బులు బిగిత్తారు. సాయంత్రం అయ్యేసరికి లైట్లెలుగుతాయి. ఎలుగో

స్తుంది. అంతేనా మీరు చెప్పేది. వెలుగేం చేసుకుంటాం? తింటామా? అది కడుపు నింపుద్దా? అది సీకటైతే మాకు పండగే. కటిక సీకటి కావాలి మాకు. నిత్యం అమాస్య కావాలి. మనిషి మనిషి కనబడకూడదు, అవతల మనిషి ఎవరో ఎలిగించి పోతూనే వుంటారు. వాళ్లు అలా వెళ్ళగానే, రాళ్ళ దెబ్బలో, కర్రదెబ్బలో తగిలి అవి పగిలిపోతూనే వుంటాయి. ఇక్కడ జరిగేది సీకటి యాపారం. మాక్కావలసింది సీకటే, అదే మా జీవితాలకు ఎలుగు. అదే మా యాపారానికి

కార్టూన్ పోటీలో ఒకే అంశంపై వచ్చిన కార్టూన్‌లలో ప్రథమ బహుమతి పొందిన కార్టూన్లు



గుర్తుతెలియకూడదు. అప్పుడే వెలుగంటే భయపడే బడాబాబులు, చీకట్లో ధైర్యంగా వచ్చేత్తారు. అలవాటుపడ్డ కళ్ళు అలవాటుపడ్డ రూటు, ఏకష్టం లేకుండా తిన్నగా చేరుకుంటారు. వాళ్ళకు నచ్చిన కొంపల్లోకి వెలుగుంటే వాళ్ళ గుట్టు రట్టయిపోద్ది. వాళ్ళ నల్లధనం ఈ నల్లటి సీకట్లో ఖర్చు పెట్టుకుపోతారు. కరెంట్ లయిట్ ఇత్తామన్నారు, దేనికి? డిపార్టుమెంటోళ్ళు పతీనెల వచ్చి బల్బులు

పాణం. ఆ! ఎవరో ప్యాసింజరు వత్తున్నట్టున్నాడు. నేనువెళ్తాన్నాను" అంటూ తెల్లలాల్చి, పైజమా వేసుకొని ఆసీకట్లో వస్తున్న వ్యక్తిని 'రిసీవ్' చేసుకోటానికి వెళ్ళాడతను, తెల్లదుస్తుల్లో వున్న మనిషి దగ్గర పడటంతో సెంటు వాసన గుప్పున కొట్టింది,


వాళ్ళిద్దరూ కలసి మాట్లాడుకుంటూ అలా పేటలోనికి పోయారు, ★




ఆరోగ్యంచిందే పళ్ళు, చిగుళ్ళకోసం
నమ్మకంగా వాడబడేది లవంగనూనె

కొత్త ఇదిగో

ప్రామిస్ పళ్ళపొడి



అనాదిగా వాడబడుతున్న లవంగనూనెతో కూర్చినది


లవంగనూనెతో కూడిన ప్రామిస్ పళ్ళపొడి మీకెలా తోడ్పడుతుందో చూడండి.


- నోటిలో దుర్వాసనను, దంతక్షయాన్ని కలిగించే క్రిములను తొలగిస్తుంది. మీ నోటిని శుభ్రంగా రూపొందిస్తుంది.
- మీ చిగుళ్ళు ఆరోగ్యం చిందించేలా చేసి అతి మెల్లగా రుద్దుతుంది.
- మీ పళ్ళను తెల్లగా తళతళలాడేలా చేస్తుంది.
- పిప్పరమెంట్ మరియు లవంగనూనె యొక్క సాటిలేని రుచి.

కొత్తది. సాటిలేనిది. లవంగనూనె గలది ప్రామిస్ పళ్ళపొడి

CHAITRA-BLS-494 TR.


రామ బాణం
ఇప్పుడు మనం తిరుగుతున్నది చిత్తూరు జిల్లా గురూ!!
ఇక్కడ 1981-82 లో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకోసం మన గవర్నమెంటు 75,46,962 రూ॥లు ఖర్చు పెట్టింది!! వికలాంగులకోసం 69,999 రూ॥లు ఖర్చయింది!!
తిరుపతిలో అంధుల శరణాలయం కోసం 99,481 రూ॥లు .....
బిచ్చగాళ్ల శరణాలయం కోసం 51,527 రూ॥లు- అనాథశరణాలయాల్లో భోజన సదుపాయానికి 5,33,196 రూ॥లు


విద్యార్థులకు ఉపకార వేతనాలకింద 41,98,318 రూ॥లు
పాఠ్య గ్రంధాల కొను గోలుకు 29,985 రూ॥లు
రేడియో మరమ్మత్తు - గ్రామీణా విద్యుత్తీకరణా- చేపల అల్లకం- వీటిలో శిక్షణా యివ్వడానికి 20,08,340 రూ॥లు మంజూరు చేసింది!!
బాగానే వుంది! ఈ కార్య క్రమాలకి సంబంధించిన కంట్రాక్టర్లకి ప్రభుత్వం ఎంత మంజూరు చేసిందో చెప్పవేం??


సన్ సిల్క్*
బ్యూటీ షాంపూ
పట్టులాంటి మెత్తని, నిగనిగలాడే కురులకోసం
అతివల సౌందర్య సాధనాలలో అతిముఖ్యమైంది.

వింత మరణ శాసనం

ఆ ధనవంతుడికి క్రైస్తవ మతంలోగాని, క్రీస్తుయందుగాని ఏమాత్రం విశ్వాసం లేదు. అతనికి భార్యాబిడ్డలు, చెప్పుకోదగ్గ బంధువులు కూడ లేరు. అందువల్ల తన పంట భూములను, ఇంటిని దెయ్యాలకు అధిపతియైన 'సాతాను'కు చెందాలని ఒక వింత మరణ శాసనం వ్రాసి మరణించాడు. పరిహాసాస్పదమైన ఈ వింత కోరికను ఎలా నెరవేర్చాలని న్యాయాధిపతులు ఆలోచించి, కలుపుమొక్కలు, ముళ్ళతుప్పలు మొలిచే విధంగా పంటభూమిని, సంరక్షణ లేకుండా ఆ ఇంటిని విడిచిపెట్టటానికి నిశ్చయించారు. ఈవిధంగా విడిచినట్లయితే అవి దెయ్యాల నిలయాలుగా మారిపోగలవని వారు ఊహించారు.

దేవుడనే వ్యక్తి ఒకడున్నాడని చాలామంది ఒప్పుకోరు. వారి మరణానంతరం దయ్యాలకు వారి దేహాత్మలు చెందాలని కోరరు. అయితే తగిన పనులు తగిన కాలంలో చేయకుండా జాప్యం చేయటంవల్ల వారు గ్రహించకమునుపే వారి దేహాత్మలు దయ్యాల స్వాధీనమయిపోతున్నాయి.

మంచి పనులు చేయటానికి కాలం వాయిదా వేయటం, వాటిపట్ల నిర్లక్ష్యం చూపటం, చెడు పనులను ప్రోత్సహించటమేనని మీకు తెలుసా! సత్యాన్ని దాచటం అబద్ధాలు వర్ధిల్లుటకు దారితీస్తుంది. కాలం ఎవ్వరికోసం ఆగదు. మన జీవితంలో గతించిన రోజులు ఇక మన ఆధీనంలో లేవు. భవిష్యత్తులో జరుగబోయేవి మనకు తెలియవు. అయితే 'నేడు' అనేది ఇంకా మన చెయ్యి దాటిపోలేదు కాబట్టి చేయవలసిన మంచి పనులు, మంచి నిశ్చయాలు ఈనాడే చేయగలిగితే ఎంత బాగుంటుంది? నేడు బాలుడు నడువవలసిన మార్గంలో వాడిని నడిపించకుండా 'రేపు, రేపు' అనుకొన్న తల్లిదండ్రులు ఈనాడు హద్దుమీరి ప్రవర్తిస్తున్న బిడ్డలను చూచి విలపిస్తున్నారు. ఆనాడు మంచి చెడుల మధ్య సరియైన తీర్మానం చెయ్యకుండా కాలం వాయిదా వేసిన పాపాత్ములు ఈనాడు ఆ చెడను విడనాడని పరిస్థితులలో పడి పరితపిస్తున్నారు. మంచి అవకాశాలు అందుబాటులో వున్న కాలంలో వాటిని అందుకోకుండా, అనుకోని క్షణంలో అపవులనే కోల్పోయారు.

"మీరెవ్వరిని సేవిస్తారో"ని దేవుడు ఈనాడు మనల్ని ప్రశ్నిస్తున్నాడు, నిజ దేవుని సేవించుటకు మీరు నిశ్చయిస్తే కాలం వాయిదా వేయకండి. ఇదే మిక్కిలి అనుకూల సమయం. ఇదే రక్షణ దినం ఇంత గొప్ప రక్షణను మీరు నిర్లక్ష్యం చేయకండి.

ఉచితం !

కరుణామయుడైన యేసుక్రీస్తు జీవిత చరిత్ర. మానవాళికి ఆయనచేసిన కమనీయ బోధలు తెలియజేసే అందమైన పుస్తకం ఉచితంగా పొందదలచుకుంటే మీ చిరునామా వెంటనే మాకు వ్రాయండి. పోసుఖర్చులు మేమే భరించి వెంటనే మీకు పుస్తకం పంపుతాము.

ఉచితం !

డా. ఎన్. జాన్ డేవిడ్,
పోస్టు బాక్సు నెం. 14,
చిలకలూరిపేట
గుంటూరు జిల్లా.

GOSPEL MESSAGE

నేత్ర గవాక్షం

శ్రీకంఠమూర్తి

ఆ కళ్లు ఆ వీధిలో ఎన్నో దృశ్యాలను చూస్తూ వుంటాయి. ఆ దృశ్యాల్లో కొన్ని సంతోషాన్ని కలిగించేవైతే, మరికొన్ని విషాదాన్ని కలిగిస్తూంటాయి ఆ కళ్లు రాజేంద్రవి.

ఆరోజు కూడా ఆ కళ్ళు వీధిలోకి చూస్తున్నాయ్. వీధిలోని దృశ్యాలు ఎప్పటిలా మామూలుగానే కనిపిస్తున్నాయి. ఆ దృశ్యాల్లో మార్పులేదు.

రాజేంద్ర దీర్ఘమైన నిట్టూర్పు విడిచి ఇటు తిరిగాడు. అతనిప్పుడు తన కళ్లను గురించి ఆలోచించడం మొదలెట్టాడు. ఇప్పుడే కాదు, ఎప్పుడూ-అంటే రోజూ కనీసం పది పన్నెండు సార్లన్నా ఆలోచిస్తూంటాడు- "ఆ కళ్ళే గనక లేకపోతే తన గతి ఏమయ్యేదో?" అని, కాళ్ళకు బదులు కళ్ళకే ఏమన్నా అయివుంటే? అమ్మో....ఇంకేమన్నా ఉందా? అది తల్చుకోవడానికే భయంగా ఉంటుంది రాజేంద్రకు.

"అబ్బాయ్...." అంటూ మెల్లిగా గదిలోకి వచ్చింది పార్వతమ్మ.

రాజేంద్ర ఆలోచనల్లోంచి తేరుకుని తల్లికేసి తిరిగి చూశాడు. ఆవిడ చేతిలో ఏదో వస్తువున్నట్టుంది. అది వెనక్కి దాచుకుని కొడుకు మంచం దగ్గరికి నడిచి వచ్చింది.

రాజేంద్ర ప్రశ్నార్థకంగా చూశాడు తల్లివైపు ఆమె కొంచెం జంకుతూ "ఏం లేదురా అబ్బాయ్! ఇప్పుడె మద్రాసు నుంచి ఉత్తరం వచ్చింది. ఉత్తరంతో బాటు ఈ కవరు కూడా వుంది. అందులో ఓ అమ్మాయి ఫోటో వుంది...."

ఆవిడ మాటలింకా పూర్తి కాకుండానే ఖస్సుమని లేచాడు రాజేంద్ర.

"నీకెన్నిసార్లు చెప్పానమ్మా! ఇలాంటి వ్యవహారాలేం పెట్టుకోవద్దని! అనవసరంగా ఒకమ్మాయి జీవితం నాశనం చేయడం ఎందుకు చెప్పు?" అన్నాడు.

ఆవిడ ముఖంలో ఆవేదన స్పష్టంగా కనిపించింది.

"నేనేం అంత కఠినాత్మురాల్ని కానురా. ఉన్న సంగతంతా ముందే చెప్పేశాను అంతా తెలిసి కూడా వాళ్లు తమ అమ్మాయి నివ్వడానికి ఒప్పుకుని ఈ ఫోటో పంపించారు" అంటూ ఫోటో ఉన్న కవరును పక్కనే వున్న టేబుల్ మీద వుంచింది పార్వతమ్మ.

"నవ్వు నిదానంగా ఆలోచించరా అబ్బాయ్....నేనున్నన్ని రోజులూ నీకే లోటు రాకుండా చూసుకోగలను కానీ, నేను పోయిం తర్వాత నిన్ను కనిపెట్టుకుని ఉండడానికి ఎవరైనా కావాలికదా?" అనేసి ఆవిడ అక్కడి నుంచి వెళ్ళిపోయింది.

రాజేంద్ర మనసంతా ఎలాగో అయిపోయింది. మళ్ళీ కిటికీ దగ్గరికెళ్ళి బయటికి దృష్టి సారించాడు. రోడ్డుమీద కాస్త రద్దీ పెరిగింది. కొందరు జంటగా.... కొందరు ఒంటరిగా.... మరికొందరు జట్లుగా.... ఉత్సాహంతో ఉరకలు వేసినట్టు నడుస్తున్నవారుకొందరైతే, ఈసురోమంటూ అడుగులు వేస్తున్న వారు మరికొందరు.

రాజేంద్ర అలా చూస్తూ ఉండగానే ఒక భార్యా భర్తల జంట నింపాదిగా నడచి వెళుతూంది. అతను మాటి మాటికీ ఆమెవైపు తిరిగి కొద్దిగా వంగి కళ్లెగరేస్తూ కొంటెగా ఏమేమో చెబుతున్నాడు. ఆమె సిగ్గుతో బుగ్గలు ఎర్రబారగా తలవంచుకుని నడుస్తూ నెమ్మదిగా జవాబులు చెబుతోంది. మధ్య మధ్యన ఒక్కసారి తలెత్తి అతని కళ్ళలోకి పరవశంగా చూస్తోంది.

ఆమె కళ్ళు ఎంత అందంగా ఉన్నాయో! ఆకళ్ళల్లోకి చూస్తూంటే ఎంత కాలమైనా ఇట్టే గడిచి పోతుంది. ఆమె భర్త నిజంగా అదృష్టవంతుడు....


అంతలో రాజేంద్ర దృష్టి ఇంకో జంట వైపు మరలింది. గున్న ఏనుగులాంటి భార్య దర్జాగా నడిచి వెళ్తుంటే, సన్నగా పీలగా ఉన్న భర్త భయంగా ఒదిగొదిగి నడుస్తున్నట్టు వెళుతున్నాడు. అతని ముఖంలో సంతోషంకానీ, ఉత్సాహం కానీ మచ్చుకైనా లేవు. ఛ! ఛ! అలాంటి బ్రతుకును తల్చుకోవడానికే రోత!

గబుక్కున కళ్లు మరోవైపుకు తిప్పేసుకున్నాడు రాజేంద్ర. ఎవరో ఇద్దరు చిన్న కుర్రాళ్లు పరిసరాల ధ్యాసే లేకుండా కబుర్లు చెప్పుకుంటూ వెళుతున్నారు. "నేనేమో పెద్దవాణ్ణయ్యాక పెద్ద క్రికెట్ ప్లేయర్‌నయిపోతా తెలుసా? అప్పుడు ఎంచక్కా ఊళ్ళన్నీ తిరగొచ్చు. వేలకు వేలమంది మన ఆట చూడడానికోసం పరిగెత్తుకొస్తారు.... నా ఆటోగ్రాఫులకోసం పడిగాపులు పడతారు....అబ్బ! ఊహించుకుంటూంటే నాకెంత సంతోషంగా ఉందో తెలుసా?" అని ఓకుర్రాడు అంటూంటే మరో కుర్రాడు "నేనయితే డాక్టర్నవుతానుబాబూ....క్రికెట్ ప్లేయరయితే ఏముంటుంది? డాక్టరవుతే చక్కగా ప్రజలకు సేవచెయ్యొచ్చు. ఇంకా...." అంటూ ఏమేమో చెప్పుకుపోతున్నాడు.

వాళ్ళ మాటలు విని రాజేంద్రకు నవ్వొచ్చింది. అంతలో వాళ్లు అక్కణ్ణుంచి వెళ్ళిపోయారుగానీ లేకపోతే ఇంకా ఏమేం మాట్లాడుకునేవారో....?

రాజేంద్ర నవ్వు మాయమై పెద్ద నిట్టూర్పు ఒకటి విడిచాడు,

ఒకప్పుడు తనూ క్రికెట్ ఆటగాడే! అయితే ఆకుర్రాడిన్నట్టు ఊళ్ళూ, దేశాలు తిరిగి ఆడేంత గొప్ప ఆటగాడేం కాకపోయినా తమ కాలేజీకి తనే బెస్ట్ ప్లేయర్! ఇప్పుడో? ఆడకపోతేపోయె కనీసం ఆటచూసే అదృష్టంకూడాఉందా?'




ఇలా మంచంమీదే బతుకు వెళ్ళమార్చే కంటే హాయిగా ఒకేసారి ప్రాణాలు పోయినా బావుణ్ను!' అని ఎన్నోసార్లు అనుకుంటాడు గానీ-తనకంటే హీనంగా ఉండి కూడా పొట్టకూటికోసం తిప్పలు పడుతున్న పేవ్‌మెంటుమీది బిచ్చగాణ్ని చూస్తూంటే తన బతుకే వేయిరెట్లు నయమనిపిస్తుంది. తెల్లారగానే వాణ్ణి ఒక తోపుడు బండిలో తీసుకొచ్చి చెట్టుక్రింద గోనె పట్టా పరచి దానిమీద పడుకోబెడతారు. పక్కనే ఒక గుడ్డముక్క పరుస్తారు. వాడికి కాళ్ళేకాక కళ్ళూలేవు ఇక అప్పట్నుంచి మొదలెడతాడు అరుపులు "బాబూ....రెండు కాళ్ళూలేని కుంటాణ్ని ....దరమం సేయండి నాయనలారా.... కళ్లులేని కబోదిని తండ్రీ...." అంటూ కేకలు పెడతాడు. రోడ్డుమీది మనుషుల అలికిడి తగ్గినపుడు కాసేపు మెదలకుండా ఉండి చేత్తో తన పక్కనున్న గుడ్డమీది డబ్బులు ఏరి మొలలో దోపుకుంటాడు. మధ్యాహ్నం పన్నెండు ఒంటిగంటప్పుడు ఒక సత్తుగిన్నెలో అన్నం, ఓడబ్బాలో నీళ్ళు తెచ్చిపెట్టేసి వెళ్ళిపోతాడు ఓ ఎనిమిదేళ్ళ కుర్రాడు. బహుశా ఆ ముష్టివాడికొడుకేమో! ఆ అన్నం తిని డబ్బాలో నీళ్ళు తాగి మళ్ళీ కేకలు మొదలెడతాడు. చీకటి పడగానే ఓ ఆడదీ, ఓ మగాడూ వచ్చి వాణ్ణి మళ్ళీ బండిలో కూర్చోబెట్టి తీసుకెళ్ళిపోతారు. ఉదయంనుంచీ వాడు గొంతు ఎండిపోయేలా కేకలుపెట్టి సంపాదించిన డబ్బులన్నీ నిర్దాక్షిణ్యంగా లాక్కుంటారు. వాళ్ళిదరూ కర్మకాలి ఏ ఐదు పైసలో పదిపైసలో వాడు దాచుకున్నట్టు అనుమానం కలిగితే ఇక వాడి పాట్లు చెప్పనక్కరలేదు నానా బూతులూ తిట్టి పంచెకట్టు తడిమిచూచి మరీ లాక్కుంటారు. ఆ ఆడది కుంటాడి పెళ్లామే. అయినా వాడికంటే ఎక్కువ అధికారం చలాయిస్తాడు ఆమెతో వచ్చే మనిషి. ముష్టివాడు కిక్కురుమనకుండా ఊరుకుంటాడు. ఒకవేళ ఎప్పుడైనా నోరు తెరిచాడో ఇక తన్నులు తప్పవన్నమాటే!

ఇదంతా చూస్తుంటే రాజేంద్రలో ఆవేశం కట్టలు తెంచుకుని వస్తుంది. కోపంతో పిడికెళ్ళు బిగుసుకుపోతాయి. ఒక్క ఉదుటున వెళ్ళి ఆ ఇద్దర్నీ చితకతన్ని ఆ కుంటాడి డబ్బులను తిరిగిప్పించాలనిపిస్తోంది. కానీ తను అలా చేయలేకున్న విషయం గుర్తుకు రాగానే ఆవేశమంతా చప్పగా చల్లారిపోతుంది.

అయినా వాడి బతుకుకంటే తన బతుకు వేయి.... వేయేమిటి లక్ష రెట్లు నయం. తనకు యిల్లుంది, వాకిలుంది, పడుకోవడానికి మంచం, మెత్తటి పరుపూ వున్నాయి, బయటి ప్రపంచాన్ని చూడ్డానికి కిటికీ వుంది. చదువుకోడానికి పుస్తకాలున్నాయి. ఇవన్నిటికంటే ముఖ్యంగా తనను ఆదరించే అన్నయ్య ఉన్నాడు, గౌరవించే తమ్ముడువున్నాడు. ప్రేమించే అక్కచెల్లెళ్ళు వున్నారు. మమతానురాగాలు కురిపించే అమ్మ వుంది—

చటుక్కున తల్లి మాటలు గుర్తుకు వచ్చాయి రాజేంద్రకు. నేనున్నంతవరకు నీకేం పరవాలేదు. కానీ నేను పోయాక తర్వాత నిన్ను కనిపెట్టుకుని ఉండడానికి ఓ మనిషి కావాలి కదా!?

గభాలున కిటికీలోంచి ఇటు తిరిగాడు రాజేంద్ర. టేబిల్ మీద తల్లి వుంచిన



కవరందుకున్నాడు. కుంటాడ్నని తెలిసి కూడా తనను పెళ్ళాడ్డానికి సిద్ధపడ్డ ఆ అమ్మాయి ఎలా వుందో చూద్దామన్న కుతూహలంతో కవర్లో వున్న ఫోటోను చేతిలోకి తీసుకొని చూశాడు. అంతే! ఆ ఫోటో మీద నుంచి దృష్టి మరల్చుకో లేక పోయాడు. అబ్బ! ఏం కళ్ళవి! చూడగానే ఎవర్నయినా ఇట్టే కట్టి పడేస్తాయి. కాస్త సోగదేరిన విశాలమయిన కళ్ళు, పొడవాటి కనురెప్పలు, వాటిని ఒక్కసారి ముద్దు పెట్టుకోని జన్మ వృధా అనిపించేంత అందంగా వున్నాయి ఆ కనురెప్పలు. ఇంక చూపులు ఎదుటి వారిని ఇట్టే ఆకర్షించి తిరిగి దృష్టి మరల్చుకోలేనంతగా పిచ్చివాళ్ళని చేసేస్తాయి.

ఆ కళ్ళల్లోని కాంతి, ఆ మెరుపు అబ్బ! జీవితమంతా ఆ కళ్ళకేసి అలా చూస్తూనే గడిపేయాలన్న కోరిక కలుగుతుంది ఎవరికైనా.

ఫోటోలోనే ఇంత అందంగా ఉంటే ఇక నిజంగా చూస్తే ఈ అమ్మాయి కళ్ళు ఇంకెంత అందంగా ఉంటాయో!

రాజేంద్ర ఫోటోలోకి చూస్తూ చూస్తూ పరవశించిపోయి అలా మంచంమీద వెనక్కి వాలాడు. ఎంత చూసినా తనివి తీరడం లేదతనికి. ఆ కళ్ళు అతనిని ఆహ్వానిస్తున్నాయి, కవ్విస్తున్నాయి, తనలో తీయనికోరికలను రేపుతున్నాయి.

రాజేంద్ర మనసులో అంతకంతకూ తీవ్రమౌతున్న కోరికను అణుచుకోలేక చివరకు ఆ ఫోటోలోని అమ్మాయి కళ్ళను సున్నితంగా ముద్దుపెట్టుకున్నాడు. ఒక్కసారిగా ఒళ్ళు ఝుల్లుమంది. వివరించలేని మధురానుభూతి ఏదో శరీరమంతా పాకినట్టనిపించింది. ఆ హాయిని మరికాసేపు అనుభవించాలనిపించి కళ్ళు మూసుకు పడుకున్నాడు.

అంత అందమైన కళ్ళున్న ఆ అమ్మాయి తన జీవితం గురించి ఎన్ని మధురమైన కలలు కందో? ఎన్నెన్ని సుందర దృశ్యాలను ఊహించుకుందో? భర్తతో కలిసి ఎన్నెన్ని ప్రదేశాలు చూడాలని ఆశపడిందో? తనను పెళ్ళి చేసుకుంటే వాటిల్లో ఏ ఒక్కటీ నెరవేరదని ఆమెకు తెలీదా? తెలిసికూడా ఒప్పుకుందంటే ఆమె చాలా విశాల హృదయం గలదైనా అయివుండాలి లేక పరిస్థితులకు

తలవొగ్గి విధిలేక పెళ్ళికి అంగీకరించి వుండాలి. ఎందుకో జాలేస్తుంది. ఆ అమ్మాయిమీద తనని చేసుకుని ఏం సుఖపడదామనుకుందో పాపం!

-ఇలా ఆలోచనల్లో తేలిపోతున్న రాజేంద్రను మెల్లిగా నిద్ర ఆవరించేసింది.

o o o

బయట ఏదో గందరగోళం వినిపించే సరికి హఠాత్తుగా మెలకువ వచ్చేసింది. రాజేంద్రకి. గభాలున లేచి కూర్చుని కిటికీలోంచి చూశాడు.

"అయ్యో పాపం....ఇంకా కుర్రాడు"

"అయ్యో! ఎంత రక్తమో...."

"ఏమైనా ఈకుర్రాళ్ళకు మరీ తొందరెక్కువ"


"మోటారు సైకిలుమీద కూర్చుంటే కళ్ళే కనిపించవు ఈ కాలపు కుర్రాళ్ళకు."

ఇలా రక రకాల వ్యాఖ్యానాలు విని పిస్తున్నాయి. రాజేంద్ర కళ్లు జనసమ్మర్దాన్ని చీల్చుకుని గుంపు మధ్యగా దృష్టి సారించాయి. అక్కడ బాగా దెబ్బలు తగిలి ధారగా రక్తం కారుతున్న ఓ కుర్రాణ్ణి కొంత మంది కలిసి నెమ్మదిగా ఆ టో లో పడుకోబెడు తున్నారు. ఆ కుర్రాడికి స్పృహ లేదు. ఎవరబ్బాయో అనుకున్నాడు రాజేంద్ర. చూస్తుండగానే పోలీసులు రావటం, అక్కడే ఓ పక్కగా ఆగివున్న మోటార్ సైకిలును స్వాధీన పర్చుకోవడం. పారిపోయిన దాని యజమానిని గాలించడానికి పోలీసులను పంపడం, కుర్రాణ్ణి ఆస్పత్రికి తీసికెళ్లడం అంతా క్షణాలమీద జరిగిపోయింది. అక్కడ చేరిన జనం తలొక విధంగా మాట్లాడుతూ మెల్లిగా అక్కణ్నుంచి కదిలిపోయారు. కానేపటికిరోడ్డు మీద యథాప్రకారంగా వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి.

ఇలాంటి దృశ్యాలు చూసినప్పుడు రాజేంద్ర మనసంతా ఆదోలా అయిపోతుంది. గాయపడినవారిని తల్చుకుంటే అతని హృదయం ద్రవించిపోతుంది. మోటారుసైకిళ్లను చూస్తూంటే ఒళ్లు గగుర్పొడుస్తుంది. అసలు ఈవెధవ మోటార్ సైకిళ్లు తయారు చేయడమే మానేస్తే బాగుణ్ననిపిస్తుంది- ఇవి మనిషికి ఎంత ఉ ప కా ర ం చేస్తాయో అంతగా అపకారమూ చేస్తాయి. వాటివల్ల ఎంత ఉపయోగముందో అంతటి ప్రమాదాలు కూడా జరుగుతుంటాయి. అందుకు తన కథే నిజమైన ఉదాహరణ....

తను కాలేజీలో చదువుతుండగా మోటర్ సైకిలు మీదతెగ తిరిగేవాడు. దానిమీద కూర్చుంటే తనకు ఒళ్లు తెలిసేదికాదు. అమితవేగంగా దూసుకుపోవటమంటే మహా సరదా తనకు. ఆసరదానే చివరకి తనబతుకునిలా పనికిరాకుండా చేసేస్తుందని ఊహించి వుంటే కొంచెం జాగ్రత్తగా మసులుకుని ఉండేవాడేమో! అమ్మ తనకెప్పుడూ చెబుతూనే వుండేది- "కాస్త నిదానంగా వెళ్లురా బాబూ.... నువ్వు మోటార్సైకిల్ నడిపించే వేగం చూస్తూంటే నా గుండెల్లో రైళ్లు పరిగెడుతాయి" అని.

కాని వేడిరక్తం ఉరకలు వేస్తున్న వయసు కాబట్టి తను ఆమె మాటలు లక్ష్యపెట్టేవాడు కాదు, ఈ అమ్మదంతా చాదస్తం అని ఆమె మాటలను కొట్టి



పారేసి తన ఇష్టం వచ్చినట్టు తిరిగేవాడు. అయితే రోజులు ఎప్పుడూ ఒకేలా వుండవని ఆ భయంకర సంఘటన రుజువు చేసింది....

ఆరోజు తను, ఇంకో నలుగురు స్నేహితులూ కలిసి మోటార్ సైకిళ్లమీద పిక్‌నిక్ బయలుదేరారు. వెళ్లేటప్పుడు బాగానే వెళ్లారు కాని వచ్చేటప్పుడు........ అబ్బ తల్చుకుంటూంటే భయంతో తనగుండె ఆగిపోయినట్టనిపిస్తుంది తను ఎప్పటి వేగంతోనే నడుపుతున్నాడుబండిని. తన వెనుక కూర్చున్న స్నేహితుడు కంగారు పడిపోయాడు. కాస్త స్లోగా పోనీయరా! అంటూ మళ్ళీమళ్ళీ తనను బతిమాలుకున్నాడు "ఏం భయంలేదు బ్రదర్...నిన్ను సేఫ్‌గా తీసుకెళ్ళి సిటీలో వదిలిపెట్టే బాధ్యత నాది" అంటూ ఇంకా వేగంతో బండిని నడుపుతున్నాడు తను.

ఎదురుగా లారీ భూతాకారంగా తమ మీదకే వస్తున్నట్టనిపించింది ఒక్క క్షణం తనవెనక కూర్చున్న మిత్రుడు భయంతో బిగుసుకుపోయాడు. కానీ....ఎదురుగా వస్తున్న ఎడ్లబండిని తప్పించడం కోసం ఆ లారీ చప్పున పక్కకొచ్చేసింది. అంతే క్షణంలో వచ్చి మోటర్‌సైకిలుని గుద్దేసింది. అసలా లారీ అంత దగ్గరికి రాగానే తన చేతుల్లోని బాలెన్స్ తప్పిపోయింది. భయంతో గట్టిగా కళ్లు మూసేసుకున్నాడు........మళ్ళీ తను కళ్లు తెరిచింది ఆస్పత్రిలోనే. అదికూడా వారం రోజుల తర్వాతే. తను కళ్లు తెరవడం చూసి తన వాళ్లందరూ ఆనందం పట్టలేక పోయారు. తలకీ, ముఖానికీ బలమైన గాయాలు తగలడం వల్ల తన కళ్లుపోతాయని అనుకున్నారట అంతా. కానీ స్పృహ వచ్చేదాకా ఏసంగతీ చెప్పలేమన్నారట డాక్టర్లు! తను అన్నీ చూడగలుగుతున్నానని చెప్పగానే వాళ్లు

ఆశ్చర్యపోయారు. "యూ ఆర్ ఎ లక్కీ ఫెలో! అంతటి ప్రమాదం నుంచి బతికి బయట పడ్డారంటే నిజంగా మీరు అదృష్టవంతులే! అందులోనూ కళ్లు డామేజ్ కాకుండా క్షేమంగా ఉండడం మరీ అదృష్టం. అంటూ తనను అభినందించారు డాక్టర్లు. కానీ తనకాళ్లు?. పూర్తిగా చితికిపోయినందువల్ల మోకాలివరకూ రెండు కాళ్ళు తీసేయాల్సి వచ్చిందట! ఈ సంగతి తెలిసి తను వెక్కి వెక్కి ఏడ్చేశాడు. నన్నెందుకు చావకుండా బతికించారు? అంటూ అందరిముందూ విరుచుకుపడ్డాడు. అప్పుడు అమ్మ తనను ఓదార్చింది. నువ్వు లేకపోతే నేను బతకగలనా? అని ఏడ్చింది. కాళ్లు పోయినంత మాత్రాన బతకడం అనవసరం అనుకోవడం అవివేకమని హితబోధ చేసింది. తనకు కావల్సిన సౌకర్యాలన్నీ అమర్చి పెట్టి ఈ మేడమీద గదిలో తనుండే ఏర్పాటు చేసింది.

కాళ్లు పోయినా ఒకచోట పడి వుండొచ్చు కానీ కళ్లుపోయివుంటే మాత్రం తను బతికీ చచ్చిన వాడికిందే జమ అయ్యేవాడు. అప్పుడీ జీవితం నిజంగా అంధకారమై ఉండేది. రాత్రో, పగలో తెలీక గంటలు, రోజులు, నెలలు సంవత్సరాలు గడపాల్సి వచ్చేది. ఆ పరిస్థితి కలగనందుకు తన అదృష్టాన్ని అభినంచకుండా వుండలేక పోయాడు.


రాజేంద్ర పెదవుల మీద నవ్వు మెరిసింది. అద్దం తీసుకుని అందులో తన కళ్లను తనివితీరా చూసుకున్నాడు. అంతలో ఇందాకటిఫోటోలోని అమ్మాయి కళ్లు గుర్తుకొచ్చి తిరిగి ఆ ఫోటోను చేతిలోకి తీసుకున్నాడు. ఒకచేత్తో అద్దాన్ని, ఇంకో చేత్తో ఫోటోనీ మార్చి మార్చి చూస్తూ ఇద్దరి కళ్ళనూ పోల్చి చూశాడు. తనకే కళ్లు లేనట్టయితే ఇప్పుడు ఇంత అందమైన కళ్ళని చూడగలిగేవాడేనా?

అంతలో ఎక్కడినుంచో బాండు మేళం వినిపించింది. అంతకంతకూ దగ్గరవుతున్న ఆబాండు మేళం వింటూనే ఏదో పెళ్ళి ఊరేగింపు ఇటే వస్తున్నట్టనిపించింది.

రాజేంద్ర నెమ్మదిగా లేచి బయటకు చూశాడు. నిజమే! అటూ ఇటూ వరసగా కొందరు మనుషులు ట్యూబ్ లైట్లు మోసుకు వస్తుంటే ఆ వెలుగులో పూల రథంలా అలంకరించినకారులో కూర్చున్న వధూవరులు దేవతల్లా మెరిసిపోతున్నారు. దర్జాగా, ఠీవిగా కూర్చున్న ఆ పెళ్ళికొడుకుస్థానంలో తననీ, సిగ్గుతో మొగ్గలా ముడుచుకుని అప్పుడప్పుడు కళ్లెత్తి చుట్టూచూసే పెళ్ళికూతురు స్థానంలో ఫోటోలోని అమ్మాయినీ ఊహించుకున్న రాజేంద్ర కొన్ని క్షణాలపాటు ఏదోస్వప్న లోకంలో విహరించాడు.

ఆ స్వప్నం పూర్తయిపోయి మళ్ళీ వాస్తవంలోకి వచ్చాక వెనుదిరిగి మంచం దగ్గరకివచ్చాడు. ఎదురుగా ఆ అమ్మాయి కళ్లు తనను కవ్విస్తున్నట్లనిపించింది.

(అంతర్జాతీయ వికలాంగుల సంవత్సర సందర్భంగా ఈ చిరు కానుక. వెలుగుకు నోచుకోని లక్షలాది సోదరులకు ఈ కథ అంకితం) ★


టాప్ స్టార్ ఉన్న
కప్పు ఏది?
చూడండి, ఇక్కడ
చిక్కని, కమ్మని టీ ఉన్నది
చూడగానే తెలుసుకుంటారు దాని గొప్పదనం
రుచిచూడగానే గ్రహిస్తారు దాని కమ్మదనం
చిక్కదనపు పరీక్షలో లిప్టన్ టాప్‌స్టార్‌దే గెలుపు. చూడగానే తెలుస్తుంది దానిలోని ప్రత్యేకత. తాగగానే తెలుస్తుంది దానిలోని మేలైన రుచి.
500 గ్రా., 250 గ్రా., 100 గ్రా.లలో దొరుకుతుంది.
LIPTON TOP STAR
లిప్టన్
టాప్ స్టార్
టీ
చిక్కదనంలో టాప్, కమ్మదనంలో టాప్
LIPTON

పందెం

మూలం: ఆంటన్ చెకోవ్. అనువాదం: కె. సదాశివరావు

ఒక సంవత్సరం గడిచింది - శ్రీమంతుడు మరో విందు చేశాడు. ఆ విందులో విద్యాధికు లెందరో వున్నారు. ఆసక్తికరమైన సంభాషణలు జరిగేయి. అన్ని విషయాలతో పాటు చర్చ జీవిత లక్ష్యం మీద, మానవ ధర్మం మీద దొర్లింది. బాగా డబ్బున్న కుర్రకారు వేషాలను, గురించీ, భావ పరిపూర్ణతను గురించీ, ప్రేమ వ్యవహారాలను గురించీ, ఇంకా రకరకాలైన విషయాలను గురించి సంభాషణలు సాగాయి. అతిథుల్లో చాలా మంది అత్యంత సంపన్నులు. దాదాపు వారందరూ సంపదలోని అయోగ్యతను గురించి ప్రకటనలు చేశారు.

వారిలో ఒకరు ఇలా అన్నారు.

"మహాత్ములు మేధావులు అని చెప్పదగిన వాళ్ళలో ఒక్కడన్నా డబ్బున్నవాడున్నాడా? లేడు! అలాంటి వాళ్ళలో ధనవంతులుండటం ఆకాశంలో తోకచుక్కల్లా చాలా అరుదు. అందువల్ల తేలేదేమిటంటే మానవజాతికి పరిపూర్ణత సిద్ధించడం కోసం సిరిసంపదలు ముఖ్య కారణాలు కావు. ఇంకా క్లుప్తంగా చెప్పాలంటే వాటి అవసరమేలేదు. అవి నిరుపయోగమే కాకుండా పైగా ప్రతిబంధకాలు కూడాను!''

"అది నిజం!" మరో అతిథి ఒప్పుకున్నాడు. "అయితే నేనుచెప్పేదేమిటంటే అత్యున్నతమైన మానవ సార్థకత సన్యాసుల వైరాగ్యం! ఇది మొరటుగా చెప్తున్నందుకు క్షమించాలి. ఇంత కన్నా సున్నితమైనవి ఇంకా కనుగొనబడ లేదు. అంటే....నమ్మిన సిద్ధాంతాం కోసం జీవితాన్నే పరిత్యజించడం. దేవుణ్ణి, స్టాక్ ఎక్స్ఛేంజినీ రెంటినీ ఏక కాలంలో పూజించడం అసాధ్యం కాబట్టి ఇలా అంటున్నాను."

''ఎందువల్ల అసాధ్యమో నా కర్థం కావడం లేదు" అన్నాడు మరో అతిథి, చిరుకోపంతో, అసహనంతో.

"సర్వసంగ పరిత్యాగానికీ, మానవ జన్మ సార్థకతకీ నాకేమీ పోలిక కనిపించడంలేదు. నన్ను కాస్త అర్థం చేసుకోండి! చిత్రాల్ని పరిత్యజిస్తే ఆ కళాకారుణ్ణి మనం నిరాదరిస్తున్నామన్నమాట. అలాగే అందమైన స్త్రీలనీ, విలువైన వజ్రాలనీ. మంచి మద్యాన్నీ, ఆహ్లాదకరమైన వాతావరణాన్నీ వదిలి పెడితే, దానర్థం మనం దేవుణ్ణే పరిత్యజిస్తున్నట్లు! ఎందుకంటే ఇవన్నీ భగవత్ సృష్టిలో భాగాలే గనుక! సన్యాసులు భగవంతుణ్ణి కొలుస్తారు గదా?"

"ముమ్మాటికీ నిజం" అన్నాడో కోటీశ్వరుడు. ఈయన శ్రీమంతుడికి వ్యాపా

రంలో ప్రత్యర్థి.

"సర్వం వదిలేసినవాళ్ళు నిజానికి ఊహా ప్రపంచంలోనే వుంటారన్న విషయం మీ వాదనకు జోడుచేయాలి. ఈ భూమిమీద గత అరవై ఆరేళ్ళుగా వున్నాను. ఓ పదిలక్షల ధనాన్ని తిరస్కరించే ఆరోగ్యం, బలం, తెలివితేటలున్న మనిషి నాకు ఎదురుపడలేదు."



అలాంటి మనుషులీ భూమిమీద ఎక్కడా లేరు. ముసలివాళ్ళు స్త్రీ సుఖాన్ని వదిలేస్తుంటారు. అలాగే తెలివిమాలినవాళ్లు డబ్బునీ, ఆశాభంగం చెందినవాళ్ళు కీర్తినీ వదిలేస్తుంటారు. చూడండి....నేను

"అటువంటి మనషులున్నారు" అన్నాడు ఆ విందుచేసిన శ్రీమంతుడు.

"వారిని మీరు కలిశారా?"

"అదృష్టవశాత్తూ నేను కలిశాను"

"అసాధ్యం!" మెల్లగా కోటీశ్వరుడు

సమాధానమిచ్చాడు.

"నా మాట నమ్మండి. అటువంటి సిర్భాగ్యుడు నాకు తెలను. ప్రబలమైన కారణాలవల్ల అతడు ఇరవై లక్షలు వద్దని నిరాకరించాడు."

కోటీశ్వరుడు పగలబడి నవ్వి, ఇలా అన్నాడు.

"మీరేదో భ్రమలో వున్నట్టున్నారు. నేను మళ్ళీ అంటున్నాను. అలాంటి వ్యక్తులు లేరు. ఈ విషయంలో నాకున్న ప్రగాఢ విశ్వాసాన్ని ఋజువు చేయటానికి నేను పది లక్షలు పందెం వేయడానికి సిద్ధం!"

"నేను ముప్పై లక్షలు పందెం వేస్తున్నాను" అన్నాడు శ్రీమంతుడు దాదాపు అరుస్తూ.

"ఒప్పుకున్నాను. నేను ముప్పై లక్షలు కాస్తున్నాను."

శ్రీమంతుడి తల తిరిగిపోయింది. తన జయంపట్ల తనకు గల విశ్వాసం వల్ల వొడ్డిన పణం ఏభై లక్షలు చేయనందుకు బాధపడ్డాడు. గెలిస్తే ఆ మొత్తం తన ఆర్థిక వ్యవహారాలనన్నింటిని సరిదిద్దుకొనడానికి సరిగ్గా సరిపోయేది.

"దానికి సాక్ష్యం మీరెప్పుడు చూపిస్తారు?" అని అడిగాడు కోటీశ్వరుడు ఉత్సుకతతో.

"తక్షణమే!" విజయగర్వంతో శ్రీమంతుడు జవాబిచ్చాడు.

తన గదిలోనికి వెళ్ళి ఇనపపెట్టెలో భద్రపరచిన లాయర్ వ్రాసిన పరిత్యాగ పత్రాన్ని తీసుకురావడానికి బయలుదేరుతుండగా బట్లర్ లోపలికి వచ్చి అతడితో ఇలా చెప్పాడు.

"మిమ్మల్ని చూడటానికి ఎవరో వ్యక్తి వచ్చాడు"

తన అతిథులకి క్షమార్పణ చెప్పి శ్రీమంతుడు గదిని వదలి బయటికి వెళ్ళాడు. వేరే గదిలోకి ప్రవేశించగానే మంచి బట్టలు వేసుకున్న వ్యక్తి ఒకడు త్వరత్వరగా అతడిపద్దకు వచ్చాడు. జుగుప్స కలిగేవిధంగా పాలిపోయి వున్నాడతడు. ధారాపాతంగా కారుతున్న కన్నీళ్ళతో ఆ వ్యక్తి శ్రీమంతుడి చేతిని పట్టుకుని వణుకుతున్న కంఠంతో ప్రారంభించాడు.

"మీరు నన్ను క్షమించాలి.... మీరు నన్ను క్షమించాలి!"


"మీకేం కావాలి? మీరెవరు?" అని అడిగాడు శ్రీమంతుడు.

"పదిహేనేళ్ళ జీవితాన్ని వృథా చేసుకుని ఇరవై లక్షల ధనాన్ని పరిత్యజించిన తెలివిమాలినవాడిని నేనే!"

"అయితే మీకేం కావాలి?" అని అడిగాడు శ్రీమంతుడు, పాలిపోతూ.

"నేను దారుణమైన తప్పు చేశాను. జీవితాన్ని చూడనివాడు, అందమైన వస్తువులని అనుభవించే శక్తిగాని అవకాశంగాని లేనివాడు జీవితంమీద తీర్పు ఇవ్వకూడదు. ఇప్పుడు నాకు సూర్యుడు ఎంతో కాంతివంతంగా ప్రకాశిస్తున్నట్లుగా కనిపిస్తున్నది! స్త్రీలు మనోహరమైన అందచందాలతో కనిపిస్తున్నారు! మద్యం అత్యంత రుచికరంగా వుంది! చెట్లు ఎంతో అందంగా ఆహ్లాదకరంగా కనిపిస్తున్నాయి.

పుస్తకాలు జీవితం తాలూకు మిథ్యాబింబాలు మాత్రమే! వాటి నీడలు నన్ను



మోసంచేసి దోచివేశాయి !

"అయ్యో !" లాయర్ తన మోకాళ్ళ మీద మోకరిల్లి అన్నాడు.

"నేను మిమ్మల్ని ఇరవై లక్షలూ ఇమ్మని కోరడంలేదు. వాటిమీద నాకు హక్కులేదు. ఒకటో రెండో లక్షలివ్వమని నేను మిమ్మల్ని వేడుకొంటున్నాను. లేకపోతే గత్యంతరంలేక నేను ఆత్మహత్య చేసుకోవాలి!"

"సరే అలాగే!" మొద్దుబారిన కంఠంతో అన్నాడు శ్రీమంతుడు. మీకు "మీకు కావలసినది రేపు మీకు ఇస్తాను."

అలా అని అతను త్వరత్వరగా తన అతిథుల వద్దకు వెళ్ళబోతుండగా అతడికి ఒక్క ఆలోచన వచ్చింది.

ఎలుగెత్తిన కంఠంతో తను తన యావదాస్తినీ తృణీకారభావంతో చూస్తున్నాననీ, వ్యాపారం, స్వాతంత్ర్యం, స్త్రీ సుఖం, ఆరోగ్యం మొదలైన వాటి నన్నింటినీ పరిత్యజిస్తున్నాననీ, రేపు తన కున్న ఆస్తినంతా పేదలకు పంచిపెట్టి జీవితంనుండి, వ్యాపార వ్యవహారాల నుండి చాలించుకుని నిష్క్రమిస్తానని అందరి సమక్షంలో ప్రకటిస్తే!! కాని ఆ ధుఖన్న గదిలోనికి వచ్చేసరికి మరో భయంకరమైన నిజం తట్టింది.

తనవద్దవున్న ధనంకన్నా అప్పులే ఎక్కువనీ, స్త్రీ సుఖం అనుభవించే శరీర దారుఢ్యం తనవద్ద లేదనీ, తనివితీరా తాగి తినీ అరిగించుకునే శక్తి లోపించిందనీ—అందువల్ల తన సర్వసంగ పరిత్యాగం మనుషుల దృష్టిలో అర్థరహితం అవుతుందనీ—ఇదంతా జ్ఞప్తికి తెచ్చుకుని, అలసటతో ఓ కుర్చీలో కుప్పగూలి ఇలా అన్నాడు. కోటీశ్వరుడితో "మీరే గెలిచారు! నేను నాశనమైపోయాను."

[చెకోవ్ వ్రాసిన ఈ కథ "A Fairy Tale" అన్న పేరుతో 1889లో మూడు అధ్యాయాలుగా ప్రచురించబడింది. తర్వాత తన కథలన్నింటినీ సంకలనం రూపంలో ప్రచురించబడుతున్న తరుణంలో చెకోవ్ ఈ కథలోని మూడో భాగాన్ని కొట్టివేసి, కథని "ది బెట్" అన్న పేరుతో వెలువరించాడు. అలా చేయడంవల్ల అసలు కథకు "ది బెట్" పూర్తిగా భావ విరుద్ధంగా (Thematic Antithesis) తయారయింది.

అందువల్ల మొదటి రెండు భాగాలు కలిసిన కథ పేరు "పందెం" లేక "ది బెట్", ఏవో ప్రస్తుతం మనం ఊహించలేని కారణాలవల్ల రచయితతో స్వయంగా కొట్టివేయబడిన మూడో భాగంతో కలిపితే వచ్చేది చెకోవ్ మొదట వ్రాసిన "A Fairy Tale". ఈమూడు భాగాల్నీ కలిపిన మూల కథగా చెకోవ్ వ్రాసిన అసలు కథని యథాతథంగా ముందుంచుతున్నాను.]

'కుక్క+కోడి+పిల్లి=ఆపద'

శ్రీరామ. శశికళ

ఓ రోజు

సాయం సమయం.

రామారావు వాలు కుర్చీలో కూచుని, ఆవాళ్టి పత్రికను తిరగేస్తున్నాడు. మధ్య మధ్యలో గేటవతల వున్న వీధిలో కేసి ఓ మారు చూస్తూవున్నాడు. వీధిలో-యింటెదురుగా వున్న ఓ వేప చెట్టు కింద-ఓ నల్ల కుక్క (ఆడ కుక్కలాగే వుందది) కుయ్యిఁ.. కుయ్యిఁ....మంటూ ముడుచుకొని పడుకొని వుంది. ఓ నలుగురైదుగురు ఆకతాయి పిల్లలు దాని మీదకి రాళ్ళు రువ్వుతున్నా అక్కడ్నించి లేవడానికిష్టం లేనట్టు అక్కడే పడుకొని వుందా కుక్క.

రామారావుకి వయస్సు దాదాపు ఐదు పదులుండచ్చు. ఎందుకో చిన్నప్పుడు తనూ, సూరిగాడూ ఆడిన ఆటల్లో ఇలాగే ఓ నలుగురైదుగురు కల్సి ఓ కుక్కని చావ బాదితే, ఆ తర్వాత యింటి దగ్గర అమ్మదగ్గర చింత బరికెతో తిన్న దెబ్బలూ గుర్తొచ్చి, చిరునవ్వు మెదలగా కుర్చీలో అటూ యిటూ కదిలాడు.

నల్ల కుక్క గబుక్కున లేచిందెందుకో కంగారుగా! అటు కేసి చూశాడు రామారావు. ఎక్కణ్ణుంచొచ్చిందో ఒక మగకుక్క, కోసిన చెవులూ, తోకతో, గుండ్రంగా, మొండిగా వుందది. దూకుడుగా వచ్చి నల్ల కుక్క మీద పడింది "కుయ్యోఁ" మంటూ అరచి, గుర్రుగా చూసిందా నల్లకుక్క.

తర్వాత-

నల్ల కుక్క పెనుగులాడింది-, అరిచింది, గోలచేసింది, చివరకు లొంగిపోయింది. రెండు కుక్కలూ జంటగా నిల్చున్నాయ్ కాస్సేపటి తర్వాత.

"హేయ్! హేయ్!" అంటూ తరిమేశాడు రామారావు ఆకుక్కల్ని. వెళ్ళిపోయాయవి జంటగానే.

o o o o

యింకోరోజు-

మధ్యాహ్నం కావస్తూంది. రామారావు అప్పుడే భోంచేశాడు. భుక్తాయాసంగా వరండాలో నిల్చున్నాడు. రామారావింట్లో ఓ కోడిపెట్టుంది. అది ఆరోజెందుకో నక్కి నక్కి వుంటోంది.

"ఏమే! కోడికి నూక లేశావా?"

"ఆ! వేశానండీ! అరెరె! అదేవిఁటీ ఆ కోడిమీద ఓ పుంజు పడిపోతూంది. దానికసలే యీరోజు వొంట్లో బావో



లేదు. అరెరె! హేయ్! హేయ్! షూ! షూ!" అంటూ తరిమిందావిడ. అది వెళ్ళలేదు.

"ఏవండీ! అలా దాన్ని తరమండి. ఇంట్లో కుక్క దూరినట్టుంది" అంటూ లోపలికెళ్ళింది. రామారావు చేతికందిన కర్రతో దానిని తరమబోయాడు. పుంజు పెట్టని తరుముతోంది. పెట్ట పరిగెడుతోంది.

ఆ తర్వాత -

పుంజు గెల్చింది!!

పెట్ట వోడిపోయింది!!!

లొంగిపోయింది! పుంజు విజయగర్వంతో దుమ్ము దులుపుకుంటూ వెళ్ళిపోయింది. పెట్ట కుంటుతూ లోనికొచ్చి పడుకొని "క్కొక్కొక్కొ" అంటోంది.

రామారావు తాంబూలం వేసుకుంటూ, ఎందుకో గుర్తు తెచ్చుకున్నాడు నిన్నటి 'నల్లకుక్క' సంఘటన.

ం ం ం

మరోరోజు-

రామారావింట్లో ఒక పెంపుడు పిల్లి వుంది. ఆరోజు అందరూ భోంచేశాక రామారావు భార్య పిల్లికి పక్కేసి "ఒసే చిన్నీ యిలారా యిక్కడ పడకేశాను పడుకోవే ముండఖానా!" అంటూ పిల్చి బిడ్డకు చెప్పినట్లు చెప్పి తను పడుకొని, లైటు ఆర్పి బెడ్‌లైట్ వేసింది. అందరూ. గాఢనిద్రలో వున్నారు, "మ్యావ్"మన్న పిల్లి కేకతో రామారావు ఉలిక్కిపడి లేచాడు.

"ఏమేవ్! మన చిన్నిని ఏదో గండు పిల్లి కరిచేస్తోంది చూడు"

మెర్క్యురీ బల్బ్ వేసింది. లైటు వేసిందే తడవుగా చిన్నిమీదనుంచి ఓ గండుపిల్లి లేచి, ఒక్క గెంతులో కిటికీ అవతలికెళ్ళింది.

"చిన్నీ! ఒసేయ్! లక్షణంగా నీకు పడకేస్తే నీ బుద్ధి పోనిచ్చుకున్నావ్‌గాదు" అంటూ చిన్నిని ఓ రెండు దెబ్బలేసి, పక్కమీద కూలేసింది. "మ్యావ్" మంటూ అరుస్తూ అలానే నిద్రపోయింది చిన్ని.

అంతటి నిద్రమత్తులోనూ నల్లకుక్క కోడిపెట్టా గర్తొచ్చాయి రామారావుకి.

ం ం ం

ఒకరోజు-

రాత్రి ఏడుగంటలు కావస్తూంది. రామారావు ఏదో పనిమీద టౌనుకెళ్ళి, తిరిగితిరిగి, అలసిపోయాడు. దగ్గర్లో వున్న పార్కుకెళ్ళి అలసట తీర్చుకుందామని వెళ్ళాడు. ఓ సిమెంట్ బెంచీమీద కూర్చున్నాడు. కూర్చున్నంతనే పడుకోమని గోల చేశాడు జీవుడు. అలాగే నడుం వాల్చాడు రామారావు.

పార్కులో జనం పల్చపల్చగా వున్నారు. ఒకరిద్దరు ప్రేమిక జంటలు తప్పించి వేరే ఎవ్వరూ కన్పించలేదు. అలగే నిద్ర పట్టేసింది రామారావుకి.

"అయ్యో! ఏమండీ! నన్నొదలండీ! ప్లీజ్! నేనలాంటిదాన్ని కాదు. ప్లీజ్" అంటుందో ఆడగొంతు.

"సరేలేవే పెద్ద చెప్పొచ్చావ్! ఊ!!" అంటూ గంభీరమైన మగగొంతూ, వినొచ్చి, ఆ శబ్దం వచ్చిన దిక్కుకేసి నడిచాడు. ఓ గుబురు పొదల చాటున ఓ స్త్రీ అర్ధనగ్నంగా వుంది.

ఓ చేయి గుండెల చాటు చేసుకొని మరోచేత్తో, కాళ్ళతో పెనుగులాడులోంది.

కానీ—

ఆ స్త్రీ పురుషుని శక్తిముందు అశక్తురాలైంది.

పెనుగులాటలో ఓడిపోయింది.

పురుషుని చేతిలో లొంగిపోయింది ఆ యువతి.

ఆ అరాచకాన్ని, రాక్షస కృత్యాన్ని చూస్తూ, ఊరుకుండిపోయాడు ముసలి రామారావు

రామారావు ఆలోచిస్తున్నాడు-

రామారావు నడుస్తున్నాడు-

రామారావు మదిలో ఒకనాటి కుక్క, పిల్లి, కోడి మెదిలాయి ఎందుకో అతని పెదవులపై చిరుదరహాసం పేలవంగా మెదిలి మాయమైంది. ★

మ(ధ)ర్మం

''మన దేవన్నా పవిత్రమైన సంబంధమా?" ఎత్తి పొడిచినట్లుగా అడిగింది చంద్ర

తుపాకీ దెబ్బ తిన్నట్టు చూసేడు రాజేంద్ర!

"నా దిగులు అర్థం చేసుకోండి.... ప్లీజ్" బ్రతిమాలు తున్నట్టుగా అన్నది చంద్ర.

కోపంతో చూసేడీ సారి!

మెల్లిగా రెండడుగులేసి అతని దగ్గిర కొచ్చి "కోపమొచ్చిందా!" అని చిరు నవ్వుతో అడిగింది.

గభాల్న చంద్రని తన మీదకు లాక్కొని మెడచుట్టూ చేతులువేసి కిందికి జార్చుతూ "నువ్వు ... నా దానివి, మన నెవ్వరూ విడదీయలేరు" అంటూ గాఢంగా అదుము కొన్నాడు.

ఇరువురి హృదయాలూ అల్లరి పెడు తున్నాయి! ఒకరి ముఖం వొకరు అందంగా చూసుకుంటూ కారణమంటూ లేకుండానే మందహాసాలు చేసుకుంటూ కొత్తగా చూసు కొంటున్నారు. వారిలో కోర్కె, ఆదుర్దా సమస్తం వొదిలి యేక మయ్యే ఆనందం... ప్రపంచాన్ని మరచి పోయేరు! ఊపిరాడకుండా, బలం మిగల కుండా, గుండెల్ని పిండేసే సుఖంతో మెలికెలు తిరిగిపోతూ స్వర్గపుటంచుల్ని చేరుకొంటున్నారు.

చీకటి వారి మధ్య సిగ్గుపడ తూ నలిగిపోతోంది.... కాలం చిలిపిగా పరుగు తీస్తోంది!

"ఆయనొచ్చే వేళయింది!" నసిగింది చంద్ర.

"రానీ భయమేం వుంది?'' నిర్లక్ష్యంగా అన్నాడు రాజేంద్ర.

"అమ్మో!,... ప్లీజ్" బ్రతిమాలింది. చంద్ర ఆందోళన గమనించిన రాజేంద్ర "సరే....రేపింకా పెందరాళే వొస్తాను!" అంటూ లేచేడు.

ం ం ం ం

"టక్....టక్....టక్" తలుపు చప్పుడయింది.

బద్ధకంతో లేవబుద్ధి కాక పక్క మీద అటూ యిటూ దొర్లుతున్న చంద్ర బలవంతంగా లేచి విసుక్కుంటూ తలుపు తీసింది.

ఎదురుగా నిల్చొన్న తమ్ముణ్ణి చూస్తూనే ఆమె బద్ధకం, విసుగు ఒక్కసారే పారిపోయి-ఆస్థానంలో ఆశ్చర్యం చోటుచేసుకోగా "నువ్వా శేఖరం!!"

గౌరావఝ్ఝుల దీపక్ కుమార్

అంది.

చిన్నగా నవ్వుతూ చేతిలోని సూట్కేసు మరో చేతిలోకి మార్చుకున్నాడు.

"దారి తప్పి వొచ్చి నట్టున్నావే!'' అన్నది మళ్ళీ.

"నన్ను ఇంట్లోకి రానివ్వవా?!" అనుమానంగా అడిగేడు శేఖరం.

"ఓహ్....సారీ... దా... దా" అంటూ అడ్డు తొలిగింది.

"ఎన్నాళ్ళకిరా మళ్ళీ నిన్ను చూడ్డం! అమ్మా నాన్నా ఎలా వున్నారు?'' అంది.

"బాగానే వున్నారక్కా.... ఇంతకీ బావేడీ?" అడిగేడు.

"అయనింకా లేవలేదుగానీ...., వచ్చేప్పుడు ఉత్తరమ్మొక్కయినా రాయలేకపోయావ్రా!''

"పైమెక్కడే! ...అదీగాక నేనసలు బైల్దేరతాననికూడా అనుకోలేదు!"అంటూ సోఫాలో కూలబడ్డాడు.

"అగు....కాఫీ తెస్తాను" అంటూ లోపలికి నడుస్తున్న చంద్రని అనుసరించేడు శేఖరం.

"ఇంటర్వ్యూ వుందక్కా....తొమ్మిదింటికల్లా వెళ్ళిపోవాలి!'' అసలు విషయం చెప్పేడు.

"అదా సంగతి....ఊరకరారు మహాత్ములు!...." అని నిష్టూరమాడి వెంటనే "టిఫిన్ చేసి వెళ్తావా?....ఏకంగా భోజనమే చేసేస్తావా?" అంది.

"అనలేం వొద్దు....కాఫీయే తాగి వెళ్తాను....,రైలు ప్రయాణం ....చాలా అలసటగా వుంది" అన్నాడు శేఖరం.

○ ○ ○

రోజూ వచ్చే వేళకన్నా-అరగంట ఆలస్యంగా వచ్చేడు రాజేంద్ర!

ఆలస్యమెందుకయిందో అడగలేదు చంద్ర! ఎందుకంత లేటయిందో వివరించలేదు రాజేంద్ర!

అసలా ధ్యాసే లేదు వారిద్దరికీ!!

కదలకుండా ఒకచోటే కూర్చొని వున్నా-వారి మనస్సులు కోణార్క శిల్పాల మధ్య సంచి ...ఏటి వొడ్డున చెట్టా పట్టా లేసుకొని యిసకలో నడుస్తూ....వెన్నెల వానలో జలకాలాడుతూ - ఒకరి సౌందర్యం మరొకరు కళ్ళతో తాగేస్తూ నిషాలోకి జారిపోయేరు!

త్వరగానూ కాదు.... ఆలస్యంగానూ కాదు-కాలం నిమిషాల్ని మింగేస్తోంది!

"కూల్ డ్రింక్ తెస్తానుండండి" అంటూ లోపలికెళ్ళింది చంద్ర....ఒద్దంటున్న రాజేంద్ర మాటల్ని పట్టించుకోకుండా!

చంద్ర అందిస్తున్న గ్లాసు నందుకొని పక్కనే వున్న టీ పాయ్ మీద పెట్టి చేతిలోని పూలపొట్లం అందించేడు.

అందుకోబోతున్నదల్లా ఒక్కవూపున రాజేంద్ర వొళ్లో పడింది—అతను తమాషాగా లాగిన కుదుపుకి!

"ష్....తలుపు!" హెచ్చరించింది ఛటుక్కున లేస్తూ!

"ప్చ్....సెన్సార్" నవ్వేసేడు రాజేంద్ర.

"మీ కెందుకంత యిది....నేనంటే!" అంటూ ఎదురుగావున్న సోఫాలో కూర్చుంది.

"ఇది....అంటే!" ఒత్తి పలికేడు.

"అదే...." సిగ్గుపడింది తల్లో పూలచెండు తురుముకొంటూ.



తుఫాన్‌లా ప్రవేశించేడు శేఖరం!

ఉలిక్కిపడ్డాడు రాజేంద్రని చూస్తూనే! ఉత్తర క్షణం ఏం మాట్లాడాలో తెలియక అయోమయంగా చూస్తూ .... క్షణంలో అరవయ్యోవంతు సమయంలో "కాళ్ళు కడక్కొస్తా!" అంటూనే లోపలికెళ్లి పోయేక.

"అతనెవరు?!" వెంటనే అడిగేడు రాజేంద్ర.

"తమ్ముడు... ఏదో ఇంటర్వ్యూ వుందంటూ పొద్దున్నే వొచ్చేడు" మామూలుగా చెప్పింది చంద్ర.

ఒక్కక్షణం నిశితంగా చంద్ర ముఖంలోకి చూసి "వెళ్తానింక" అంటూ రెండంగల్లో రోడ్డుమీద కెళ్ళి పోయేడు-కూల్‌డ్రింకయినా తాగకుండానే!

ఎందుకో అటే చూస్తున్న చంద్రని అడిగేడు శేఖరం! "ఆయనప్పుడే వెళ్ళి పోయేరే!"

"పనేవున్నా వుందేమో!" అన్నది.

"ఆయన మీకు బాగా తెలిసినవారిలా వున్నారే!?" సందిగ్ధంగా అడిగేడు శేఖరం.

"ఔను .. ఫామిలీ ఫ్రెండు....యేం?" అనుమానంగా అన్నది.

"ఆయన్నాకు పొద్దున్న ఇంటర్‌వ్యూ చేసిన ఆఫీసరక్కా" చిన్నగా నవ్వుతూ చెప్పేడు.

"అంతేకదా !"అనుకుంటూ లోపలికి నడిచింది చంద్ర.

వెంటబడ్డాడు శేఖరం-తనకా ఉద్యోగం వొచ్చేట్టు రికమెండ్ చెయ్యమంటూ !

శేఖరం గోడుని వినదల్చుకోలేదు చంద్ర - దాంతో బలవంతంగా ఆమె మాడుని గోకి మెదడులోకి ఎక్కించేస్తున్నాడు!

ఇక లాభంలేదని "నీ అభ్యుదయ భావాలేమయ్యేయిరా.?.... ఈ సమాజం మారాలంటే యువత చేతిలోనే వుంది, 'ప్రతి వొక్కర్లో సోషల్‌సెన్స్ రావాలి.. చైతన్యం రావాలి....' అంటూ అందరూ నిన్నే అనుసరించాలి అన్నంత ఆవేశంతో వుపన్యాసాలిచ్చేవాడివి! అన్నట్టు మొన్నామధ్య అన్యాయాలేవో జరుగుతున్నాయ్ అంటూ ఎంప్లాయిమెంట్-ఎక్స్ఛేంజీముందు ధర్నా కూడా చేయించినట్టున్నావే!.... ఇదేనట్రా నీ ఆశయం? ఇదేనా నీ ఆదర్శం?!" అంటూ నిలేసింది.

"అక్కా....అవన్నీ ఇప్పుడెందుకే!.. ఇప్పటికే ఎమ్మే చదివి నాలుగేళ్ళయింది. ఇంకా కూడా ఉద్యోగం దొరక్కపోతే నా బతుకింక ఆకలిరాజ్యమే!" అంటున్న శేఖరాన్ని చూసి విషాదంగా నవ్వుకుని "ఇంకా సంగతి వొదిలేసెయ్యి... పద అలా బయటికెళ్లొద్దాం!" అంటూ టాపిక్ మార్చింది.


"బావొచ్చేస్తారేమో! ?" అనుమాన పడ్డాడు.

"ఆయనిప్పుడే రారు....నీకా అనుమానం అక్కర్లేదు!" హామీఇచ్చింది.

"ఒద్దక్కా, పొద్దున్నొచ్చినప్పుడెటూ ఆయన్తో మాట్టాడ్డం కుదర్లేదు! ఒకవేళ మనం వొచ్చేప్పటికి లేటైపోయి, ఆయనొచ్చేసేసి....ప్చ్... .... బాగుండదు." ఇబ్బందిగా అన్నాడు.

"సరే....నీ ఇష్టం," అనేసి ఊరుకుంది.

అమాట, యీమాటా మాట్లాడుతూ, టిఫిను, కాఫీ, భోజనం యిత్యాదులన్నీ



అయ్యేసరికి తొమ్మిది గంటలయింది, మాధవరావు రాక కోసం నిరీక్షిస్తూ. ఏదో పుస్తకం చదువుతూ కూర్చున్నాడు శేఖరం.

పక్కనే సోఫామీద కూర్చొని జ్ఞాపకం వొచ్చినప్పుడల్లా యేదేదో అడుగుతోంది చంద్ర.

పదింటివరకూ కాలం గడిపేసి నిద్రకుపక్రమించింది చంద్ర.

అక్షరాలు గజిబిజిగా మారిపోయి.... పుస్తకం అటూ యిటూ వూగిపోతూ నెమ్మదిగా జారి పోయింది. రైలుప్రయాణపు బడలికను సుఖ మెరక్కుండా తీర్చుకొంటూందిప్పుడు శేఖరం శరీరం!

తేదీ మారింది!.... తెల్లవారింది!.... లోకం వెలుగులోకి ఒచ్చి చాలా సేపయింది!

కళ్ళుతెరచి గభాల్న లేచి కూర్చున్నాడు శేఖరం! ఏమీ అర్థంకాక అయోమయంగా గడియారంవంక చూసేడు.... పదకొండున్నర!!

"అక్కా"....అని అరిచేడు.

"లేచేవ్రటా!" అంటూ వాకిట్లోంచి వొచ్చింది చంద్ర.

"ఇంత సేపూ లేపలేదే!?" అడిగేడు.

చిరునవ్వుతో...."లే, స్నానం అదీ కానిచ్చేయ్.... తొరగా భోంచేసేద్దూగాని," అనేస్తూ అక్కణ్ణించి కదిలింది— చంద్ర.

"బావెళ్ళి పోయేడా?" లేవబోతూ అడిగేడు.

"ఆహా" లోపల్నుంచే అన్నది-చంద్ర.

మాధవరావుని కలవలేక పోయానన్న బాధతో "ఛి ...నాకు బుద్ధిలేదు". అనుకొంటూ తల కొట్టుకున్నాడు.

○ ○ ○ ○

సాయంత్రం ఆరుగంటలయింది.

రోజూ రాజేంద్ర వొచ్చే టైమది. చంద్ర కారోజు రాజేంద్ర రావటం ఇష్టం లేదు! శేఖరం అలా రోడ్డుమీదికెళ్ళేడు "ఇప్పుడేవస్తా" నంటూ! అలవాటుగా వచ్చేసేడు రాజేంద్ర!

'రాకూడ'దని అనుకుంటున్న చంద్ర.. రాజేంద్రని చూస్తూనే ఇబ్బందిగా ఫీలయింది!

"బావున్నారా?" అని అడిగిన కుశల ప్రశ్న ఆమెకే ఎబ్బెట్టుగా అనిపించింది.

చంద్ర ముఖంలోని భావాల్ని తేలిగ్గా

అర్థం చేసుకున్నాడు రాజేంద్ర!

ఇద్దరూ నిశ్శబ్దంగా కూర్చున్నారు.

"శేఖరం వొచ్చేలోపల రాజేంద్ర వెళ్ళిపోతే బాగుండు!" అనుకుంటూంది చంద్ర.

చంద్రకి తను 'రాకూడదనుకుంటూనే ఒచ్చేసినట్టు' తెలియనివ్వకూడదని విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు రాజేంద్ర!

"ఇప్పుడే వొస్తానుండండి," అంటూ లోపలికెళ్ళింది చంద్ర.

అయిష్టంగా ఏదో పీక్లీ తిరగేస్తూ కూర్చున్నాడు రాజేంద్ర.

"అక్కా...." అంటూ దూకుడుగా వచ్చిన శేఖరం, రాజేంద్రని చూస్తూనే తత్తరపడుతూ అప్రయత్నంగా రెండు చేతులూ జోడించేసి "నమస్కారమండి" అన్నాడు.

"రావోయ్, నేను ఈ మాట చెప్పి పోదామనే వచ్చేను, నువ్వొచ్చి రేపు డ్యూటీలో జాయినయిపోవచ్చు." మంద హాసం చేస్తూ అన్నాడు రాజేంద్ర.

సంతోషంతో ముఖం చాటంతయింది శేఖరానికి.

"థాంక్యూ సర్.... మీ మేలు యీ యీజన్మలో మర్చిపోలేను."

కృతజ్ఞత ఉట్టిపడింది శేఖరం కంఠంలో.

"అంతంత పెద్దమాట లెందుకో య్...." నవ్వబోతున్న రాజేంద్ర ఠక్కున ఆగిపోయాడు - కాఫీకప్పుతో ప్రత్యక్ష మైన చంద్రని చూసి!

రాజేంద్రకోసం టీపైమీద వోకప్పుని పెట్టి...."ఇదిగో .... తీసుకోరా" అంది శేఖరం వైపు తిరిగి.

"ఇప్పుడే వస్తానక్కా కాస్త మొహం కడుక్కొని...." అంటూ బాత్రూమ్వైపు నడిచేడు శేఖరం.

"నా కోసం ఇస్తున్నారా వాడికీ వుద్యో గం?" సీరియస్గా అడిగింది.

మాట్లాడలేదు రాజేంద్ర.

"నాకోసం మాత్రం వాడికా వుద్యో గం యివ్వద్దు.... నాకది యిష్టంలేదు." వీలయినంత సౌమ్యంగా చెప్పాలనుకొన్నా తనకే తెలియని గంభీరత కన్పించింది చంద్ర స్వరంలో!

"ఎంత అమాయకురాలివి చంద్రా.... నువ్వు నాపై చూపిస్తున్న ప్రేమాభిమానా లకు నేనేం చేసినా తక్కువే....నా చర్మం తో చెప్పులు కుట్టించినా....నీకోసం, తప్పు లేదు. నీకోసం నేను చేసింది చాలా తకువ చంద్రా...." బాధగా రాజేంద్ర మనస్సు మూలిగింది.

టవల్తో ముఖంతుడుచుకొంటూవచ్చేడు శేఖరం.


"వెళ్తానింక" అంటూ లేచాడు రాజేంద్ర.

మౌనంగా అక్కడనుంచి వెళ్ళి పోయింది చంద్ర.

"కూర్చోండి.... అప్పుడే వెళ్ళిపోతు న్నారే?" అంటున్న శేఖరం మాటల్ని పట్టించుకోకుండా వీధిలోకి నడిచేడు - రాజేంద్ర.

"అక్కా....నీ రుణమెలా తీర్చుకో నక్కా... నీకెలా థాంక్స్చెప్పాలోకూడా తెలియట్లేదు". అంటూ చంద్ర కాళ్ళ మీద పడ్డాడు శేఖరం.

"ఏవిట్రా ఇది!? లే. లే!" అంటూ బలవంతంగా లేపింది చంద్ర.



“నా కష్టాలన్నీ గట్టెక్కించేవు, నువ్వు నిజంగా దేవతవి. ఎమ్మే చదివి నాలుగేళ్ళయినా యే వుద్యోగమూ దొరక్క” అంటున్న శేఖరాన్ని మాట్లాడనివ్వకుండా “నేనేం చెయ్యలేదు.... అలాంటి పిచ్చి పిచ్చి భ్రమలేం పెట్టుకోవద్దు!” అని శుష్కహాసం చేసింది చంద్ర!

“నేను ఛస్తే నమ్మను....నువ్వు రికమెండ్ చెయ్యందే నాకీ వుద్యోగం రాదు! రాలేదు! రాబోదు కూడాను. నీచేత్తో విదిలించిన....” ఏదేదో చెప్పేస్తున్న శేఖరాన్ని పట్టించుకోకుండా అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది చంద్ర.

○ ○ ○ ○

రోజులు గడుస్తున్నాయి.

ఈ మధ్య రాజేంద్ర అసలు రావట్లేదు! కానీ....సాయంత్రమయ్యేసరికి చంద్ర ఇంట్లోనూ వుండటంలేదు!

అతనెందుకు రావడం మానుకున్నాడో....చంద్ర ఎందుకు ఇంటిపట్టున వుండట్లేదో అర్థంగాక తికమక పడుతున్నాడు శేఖరం.

ఆఫీసునుంచి ఇంటికొచ్చేసరికి పనిమనిషే దర్శనమిచ్చి కాఫీయో, టిఫీనో ఇస్తుంది. అవురావున అవి పూర్తిచేసేసి, పనిమనిషిని పంపించేసి ఇక చంద్రకోసమో, మాధవరావు కోసమో అర్థంగాకుండా వెయిట్ చేస్తాడు శేఖరం. చాలాసేపటికి చంద్రేవొస్తుంది! పలకరింపులు తప్ప చెప్పుకోతగ్గ మాటలేవీ వుండవు ఇద్దరిమధ్యా! మౌనంగా భోజన కార్యక్రమం కానిచ్చేసి, ఎవరి గదుల్లోకి వాళ్ళెళ్ళిపోతారు!

రోజురోజుకీ టెన్షన్ ఎక్కువయిపోతోంది. ‘ఏమిటిదంతా’ అని అనుకొంటూ అయోమయంగా గడిపేస్తున్నాడు. ఒకసారి కుండ పగులగొట్టినట్టు అడిగేసేడు శేఖరం!

అగ్గిమీద గుగ్గిలమైపోయింది చంద్ర! రుద్రకాళిలా....“నీ కవన్నీ అనవసరం! నువ్విక్కడికొచ్చింది ఉద్యోగం వెలగబెట్టుకోడానికేనని జ్ఞాపకం పెట్టుకో!, ఇంకెప్పుడూ నా సొంత విషయాల్లో తల దూర్చొద్దు” అంటూ కటువుగా అరిచేసింది.

ఖంగు తిని మొహం వేళ్ళాడేసుకుని “నాకెందుకిదంతా....” అని స్వగతంగా అనుకొన్నా,.... ‘నాక్కాకపోతే మరెవరి

క్కావాలి?'....ఏదన్నా వుంటే దాన్నడ్డం పెట్టుకుని ప్రమోషనయినా కొట్టచ్చుగా!!' అని ప్రకాశంగా తనలో తనే అనుకొన్నాడు శేఖరం.

ం ం ం

తూర్పు ముఖం ఉరేసుకున్నవాడి కంఠంలా కందిపోయింది! ఆత్మహత్య చేసుకున్నవాడి కోర్కెల్లా కిరణాలు పరుచుకుంటున్నాయి !! చచ్చినవాడి బంధుమిత్రుల్లా పక్షులు ఘొల్లుమంటున్నాయి!!!

"శేఖరం సీరియస్ స్టార్ట్ ఇమ్మీడియట్లీ." టెలిగ్రామ్ చూసి అదిరిపడ్డాడు పరంధామయ్య.

"ఒసేవ్....వర్ధనీ." గావుకేక పెట్టేడు.

"శేఖరానికేదో అయ్యిందే, ... నా బాబుకేదో అయిపోయిందే...." అంటూ మొదలెట్టిన అతని హడావుడికి, వర్ధనమ్మ గుండెలు బాదుకోడంకూడా జతగూడేసరికి కంగారుపడుతూ ఊరువూరంతా ఏకమైపోయింది. చాలక, ... చందాలు పోగుచేసి మరీ రైలెక్కించేసారు!

తీరా రైలు దిగి స్టేషన్లో కడుగుపెడుతూనే శేఖరం ఎదురయ్యేడు!

ం ం ం

"ఇదిగో మీ కూతురు...., దీన్ని మీరేం చేసుకుంటారో నా కనవరం! దీంతో చస్తే కాపరం చెయ్యలేను!" కర్కశంగా అన్నాడు మాధవరావు.

"అదేవిటి బాబూ, యేంజరిగింది!?!" గాభరా....గాభరాగా అడిగేడు పరంధామయ్య!

"మా వల్లేమయినా తప్పు జరిగితే క్షమించు నాయనా ...." అర్థించింది వర్ధనమ్మ

"తప్పు జరిగింది మీ వల్లయితే నాకే బాధాలేదు. అంతా ఇదిగో దీనివల్ల....... అమ్మోమ్మో....ఇది ఇలాంటిదని కల్లో కూడా అనుకోలేదు!?" వళ్లు కొరుకుతూ అరిచేడు మాధవరావు.

"అసలేం జరిగింది బాబూ!" అయోమయంగా అడిగేడు పరంధామయ్య

"నా కొంప ముంచిందీ ముండ...." అంటూ మొదలెట్టి గొడవగొడవగా ఏదేదో అనేస్తున్న మాధవరావుని ఒదిలేసి "ఏం; జరిగిందో నువ్వయినా చెప్పరా?" అంటూ శేఖరాన్ని అడిగేడు పరంధామయ్య.

"నా నోటితో నేను చెప్పలేను నాన్నా!"


"విషయ మేమిటో చెప్పకుండా యేవిటీ రాద్ధాంతం అల్లుడూ!" చనువుగా అన్నది వర్ధనమ్మ.

"ముందా సంబోధన మార్చండి, యేనాడు మీకూతురుకి మొగుణ్ణి కాకుండా పోయేనో, అప్పుడే మీతోకూడా చుట్టరికం తెగిపోయింది!" ఎగిరిపడ్డాడు మాధవరావు.

"ఏమిటే యిది!? ...ఏం జరిగిందే?" చంద్రని అడిగేరు పరంధామయ్య వర్ధనమ్మలు ఒక్కసారే!

కసాయి వాడిముందు గొర్రెలా చూసింది చంద్ర-కాని, నోరు మెదపలేదు!

"ఏం జరిగిందో ఎవ్వరూ చెప్పకపోతే యెలాచచ్చేది!" అసహనంగా



అరిచేసేడు పరంధామయ్య.

"ఏం జరిగిందా! ...నేనే చెప్తాను... నీ కూతురు మరో దెవడ్నో మరిగింది! వాడితో నా యింట్లోనే రంకు సాగిస్తుండగా కళ్ళారా చూసేను! దానికి సాక్ష్యం అదుగో నీ కొడుకు!....అయినా ఇలాంటి తడిగుడ్డతో గొంతులు కోసే భ్రష్టురాళ్ళి వదిలేయడానికి, సాక్ష్యాలూ, ఆధారాలూ కూడా అనవసరం.

"నిజమేనా ఇది?!" దిగ్భ్రాంతిచెందేరు ఇద్దరూ!!

"ఔను బావ చెప్పింది నిజం!!" అని శేఖరం వత్తాసు రాకపోయినా అతని భావాన్ని చదవగల్గేడు పరంధామయ్య.

"ఏమిటే ఇది!....నీకేం తక్కువయిందే? ఎట్నుంచి యేడుతరాలుచూసినా ఎక్కడా లేదుగదే! ఎలా నీ కబ్బిందే ఛండాలపుదానా! బుగ్గలు నొక్కుకుంది వర్థనమ్మ.

"పాపిష్టి ముండా! నా కడుపున చెడబుట్టావే, అంత వొళ్ళు కొవ్వెక్కిపోయిందిటే నీకు!....నిప్పులు కడుక్కున్న వంశానికే నిప్పు పెట్టేవుగదుటే భ్రష్టురాలా, ...నువ్విలా చేస్తావని, ఇంత అప్రతిష్ట తెస్తావని తెలిసుంటే అష్టకష్టాలూ పడి నీ పెళ్ళి చెయ్యకపోదును గదుటే!... నీ మెడకో రాయి చుట్టి యే బావిలోకో తోసేసుండేవాణ్ణి,....నీలాంటి కూతురుండడంకన్నా చచ్చింది మేలు,... నువ్వు చస్తే ఒక్కేడ్పేడ్చి అసల్నాకు కూతురే పుట్టలేదనుకుంటాను! ఛీ ఛీ.. నీ మొహం చూస్తేనే పంచమహా పాతకాలూ చుట్టుకొంటాయి....ముండనష్టపుముండా,.. జేష్టముండా" అవమానభారంతో కుంచించుకుపోతూ అన్నాడు పరంధామయ్య.

"బాగా అయ్యింది....చాలా బాగా అయ్యింది! ఆడపిల్లే వంశగౌరవాన్ని కాపాడుతుందంటూ........ విచ్చలవిడిగా స్వేచ్ఛనిచ్చేసి....గారాబంగా పెంచేసినందుకు....మీకు తగ్గట్టే శాస్తిచేసింది! ఇప్పుడింక అఘోరించండి! ఏ యేట్లో దూకి చస్తారో తేల్చుకోండి!

ఇందుకుటే నువ్వారోజు నీ సంసార గొడవలు పట్టించుకోవద్దందీ? నాకెప్పుడో అనుమానం వొచ్చిందే......అందుకనే

బావని ఆఫీసుకెళ్ళి మరీ పిల్చుకొచ్చేను! ఇదిటే నువ్వు సాగిస్తున్న సంసారం!? .. ఇదన్నమాట నీ అసలుసంగతి.... నువ్వు అక్కవి కాదే....కుక్కవి... ఛి....డర్టీ బిచ్....అసలు...."

"స్టాపిట్! మరొక్కమాట అన్నా వంటే పీక పిసికేస్తాను!... ఏమిట్రా నువ్వు కూసింది? నేను చేసింది వ్యభిచారమా?....నేను బిచ్‌నా? ఒకేయ్....నేను చేసేదే వ్యభిచారమైతే....మరి నువ్వు చేసేదేమిట్రా?! గొప్పగొప్ప ఆదర్శాలు వల్లించే వెధవ్వి....మరి నావల్ల నీకొచ్చిన ఆ వుద్యోగమెలా చేస్తున్నావురా చవటా? అసల్నీకు వ్యభిచారమంటే అర్ధం తెలుసుట్రా?

నువ్వే కాదురా....యీ సంఘంలో వున్న ప్రతీ యువకుడూ, వూళ్ళోవాళ్ళ విషయానికొస్తే ఆదర్శవాదే!, తనదాకా వస్తే మాత్రం అందరూ నీలాంటి మలపలే....

అసల్నీకు ఏం తెలునని మాట్లాడుతున్నావురా?"

"నోర్మయ్....చేసిన నికృష్టపు పని చాలక యింకా వాడిమీద తిరగబడుతున్నావా?" అరిచేసేడు పరంధామయ్య.

"ఔన్నాన్నా...నేనుచేసింది నికృష్టపు పనే....కాని, అలాంటి పని ఎందుకని చెయ్యాల్సొచ్చిందో ఆలోచించేరా ?.... మీ కవి అక్కర్లేదు!

ఇంక మీరు....ఇప్పటిదాకా నా మొగుడు....వీరికిలేని వ్యసనం లేదు,.... ఒక్క ఆడవానన తప్ప! అదీ వో నియమం అంటూ కాదు ! అసలా అవసరమే లేదు గనక!

గుండెల మీది బరువుని తీసేసుకునేందుకు ఎవడ్నో వొకణ్ణి తీసుకొచ్చి కట్టబెట్టేసి చేతులు దులిపేసుకోడమే ముఖ్యమనుకొన్నారు కాని...., వాడసలు 'కనీసం సంసారాని కయినా పనికొస్తాడా!....అన్నది ఎవ్వరూఆలోచించరు. ఏం? యింత డైరెక్టుగా అనేసేననా మీ మొహాల్లో అంత అసహ్యం ఒక్కపెట్టున కమ్ముకుందీ!?

చేతగానివాడు కూడా తన పెళ్ళాం పవిత్రంగా వుండాలని కోరుకుంటాడని ఇవ్వాళే తెలిసింది.

ఒక ఆడదాన్ని 'పతిత'అనిచూపించడానికి వేలకువేల చేతులు పైకిలేస్తాయి_ కాని ఒక్క మొగాణ్ణి భ్రష్టుడు అని చూపించడానికి, ఎవరిదీ.... ఆఖరికి ఒక్క ఆడదాని చెయ్యి కూడా లేదు!

నాకీ సంఘం, కట్టుబాట్లు యేవీ అక్కర్లేదు! నా కెవ్వరూ యేమీకారు!! నేనెవర్కీ యేమీ కాను!!!


మీకే సంసారానికి పనికిరానిమొగుడే దొరికుంటే యేంజేసుండేవారు వర్ధనమ్మగారూ?

మీ కసలు సంసారానికి పనికిరాని భార్య దొరికుంటే మీరేంచేసుండేవారు పరంధామయ్యగారూ?

మీరూ నాలాగే చేసుండేవారేమో!!!.. అందుకు మీ అంతరాత్మ ఒప్పుకున్నా వొప్పుకోపోయినా....మీ రెవ్వరూ చెయ్యలేని పనిని చేసినందుకు నేనేం సిగ్గుపడట్లేదు !

అయినా యీ చేతగాని, పనికిరాని వెధవనద్నొదిలేసే దేవిటి?!.........నేనే వాణ్ణొదిలేస్తున్నాను!". ★

"నాన్నా... వచ్చావా?"



పద్మలతా గంగాధర్

"రండి, రండి ...అంతా రండి... డ్రాయింగు రూములో కూర్చుందాం

మీ అందరికీ యిప్పుడొక విషయం చెప్పదల్చుకున్నాను. ఎన్నాళ్ళనుంచో అనుకుంటున్నాను....నా మనస్సులోని భావాలు మీకు ఎప్పుడు చెప్పాలో...ఎలా చెప్పాలో....అనే ఆలోచనలతో యింత కాలం సతమతమవుతూ గడిపాను.... ఇవ్వాళ....అందరూ ఉండగా... ఏమైనా సరే చెప్పాలనే నిర్ణయానికొచ్చాను.

నన్ను సంపూర్తిగా అర్థం చేసుకోమనే నా కోరిక... మధ్యలో ఎవ్వరూ నన్ను ఆపవద్దు.. మీకు వినటం ఎంత కష్టమో....చెప్పటం నాకు అంతకన్నా కష్టం. కాని తప్పదు....ఈ అవకాశం మళ్ళీ రాదు.

... చెదలపట్టినట్లుంటి గుప్పెడు మనస్సు ...ఎక్కడ మొదలుపెట్టాలో తెలియటంలేదు.

నా గతం, మీకు అంతా బాగా తెలియదు. ఒకనాడు....నేను భోజనం చేస్తున్నా....నాకుఎదురుగా మా అమ్మకూర్చున్నది. నేను తలెత్తి చూసాను. ఆమె కంటనీళ్ళుపెడుతూ అదోలా కూర్చుని ఉన్నది. "ఎందుకమ్మా ..ఏంజరిగింది?" అంటూ అడిగాను.

"ఫలానావాళ్లు... కష్టాలు చేసుకుంటూ ....బ్రతికేవాళ్ళ అబ్బాయికి మనం పిల్లను ఎలాయిస్తాం? అన్నారట" అని వెక్కి వెక్కి ఏడుస్తూ, చెప్పలేక చెప్పింది.

"వాళ్ళ తప్పేముందదీనిలో?....నిజం చెప్పారు....నిజాన్ని గ్రహించి....మనను వాళ్లు అలా అన్నందుకు....వాళ్ళకు మనం ఎంతో రుణపడిఉన్నాం"

"ఏమిటిరా నీవనేది?"

"ఆర్థికంగా మనకూ వాళ్ళకూ, నక్కకూ నాగలోకానికి ఉన్నంత తేడాఉంది. ఆ అమ్మాయి పెరిగిన పరిస్థితులువేరు.... మన పరిస్థితివేరు... ఒకరి ఆశలూ, ఆలోచనలూ, ఆశయాలూ, వాళ్లు వాళ్లు పెరిగిన వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి... అలాంటప్పుడు....ఇద్దరకూ పొసగటం అనేది చాలాకష్టం.... వాళ్లు నిజం చెప్పినందుకు నీకు కష్టంగా ఉండి ఉండాలి. అందుకనే నిజం చేదులాంటిదన్నారు....చాలావిషయాలు నీకు అర్థం గావమ్మా .... నాకుమటుక్కు చాలా సంతోషంగా ఉంది...."

"ప్రతీదానికీ ఉపన్యాసం ఇస్తావురా"

"నిజమేచెప్పాను....వచ్చేనెలలో నేను అమెరికా వెళుతున్నానమ్మా"

"అమెరికా!....అదిఎక్కడ?"

"అదొక దేశం........కొన్నివేలమైళ్లు దూరంలో ఉంది. ఉద్యోగంచేస్తూ చదువుకోటానికి వెళుతున్నా...."

ఇది నేను మరువలేని సంఘటనల్లో ఒకటి. గాయంమానినట్లు బైటకుకన్పించవచ్చు. మచ్చకూడా కన్పించకపోవచ్చు ....అలాంటి గాయాలెన్నో....

నేను అమెరికా వెళుతున్నానని తెల్సి కాని మావూరు విస్తుపోయింది. నమ్మిన వాళ్ళకన్నా నమ్మనివాళ్ళు ఎన్నోరెట్లు ఎక్కువ. బారిష్టరు పార్వతీశంలా అమెరికా వెళ్ళాను. అయిదు సంవత్సరాలు


ఉన్నాను. ఆదేశం, నా జీవిత గమనాన్నే మార్చింది. నీరుపల్లమెరుగు అంటారు కానీ మానవజీవిత ప్రవాహాన్ని గురించి అలా ఎవ్వరూ ఏమీ చెప్పలేరనుకుంటాను. జీవించటం అంటే ఏమిటో అక్కడే నేర్చుకున్నాను. పారిస్, సోమర్‌సెట్ మాంకు ఎలాగో, అలాగే అమెరికా నాకు. అది నాజీవితంలో గోల్డెన్ పిరియడ్. మరుపురాని, మరవలేని ఆ జీవితాన్ని తల్చుకుంటూనే, జీవితాన్ని గడుపుతున్నాను.

అయిదు సంవత్సరాల తరువాత మనదేశం తిరిగి వచ్చాను.

మా ప్రక్క ఊరునుంచి, మీఅమ్మను యిస్తామని పెళ్ళిసంబంధానికి మాయింటికొచ్చారు. మొట్టమొదటి గష్యావాళ్ళు అంతరిక్షానికి వెళ్ళినప్పుడు అమెరికా వాళ్ళు ఎలా 'షాక్' తిన్నారో అలా షాక్ తిన్నది మావూరు. ముష్టివాడికి మరొక ముష్టివాడంటే గిట్టదు. అటు చెప్పే మాటలు అటు చెప్పారు. ఇటు చెప్పేవి యిటూ చెప్పారు. "అంత ఉన్న కుటుంబంలో నుంచి వచ్చిన పిల్ల మీ యింట్లో ఉంటుందా?....మీకు చేసి పెడుతుందా? ....మిమ్ములను లెక్క చేస్తుందా?.... సరిగా కాపురం చేస్తుందని నమ్మకమేమిటి?...." అలా ఎన్నో మాఅమ్మకు నూరిపోసారు. ఏడ్చేవాళ్ళు ఏడుస్తూనే ఉంటారు. వాళ్ళ కోసమని ఏదీ ఆగదు. జరగవల్సింది జరిగి తీరుతుంది. నిజానికి మా అదృష్టం కొద్దీ మీ అమ్మ మా యింట్లో కాలు పెట్టింది. ప్రతిమనిషిలోనూ ఏవేవో లోట్లు ఉంటానే ఉంటాయి. లేకపోతే మనిషి మనిషే కాదేమో! మీ అమ్మ మనస్సు చల్లని వెన్నెల మీకు తెలియకపోవచ్చు.

కాని మీ అమ్మంటే నాకు మాత్రం కోపమే. ఒక కంప్లయింటు కూడాను. మీరు పుట్టిన తరువాత నన్ను పూర్తిగా మర్చిపోయింది. మీరే ఆమెకు సర్వం అయ్యారు. మీరు ఆమె వండిన కూర బాగుందంటేనే బాగున్నట్టు. అప్పుడే ఆమెకు ఎంతో తృప్తి. నేను మాటవరసకైనా అంటే" నాకేమిటీ....నా బిడ్డలున్నారు....వాళ్ళే నా ఆస్తిపాస్తులు...." అనేది. "సరే అలాగే అనుకుంటూండు.. ప్రతి తల్లీ అలాగే అనుకుంటూఉంటుంది. కోడళ్ళువచ్చే వరకూ....అప్పటి వరకూ నేనూ నీకు గుర్తుకు రానులే....ఒక నాటికి నీవే తెల్సుంటావ్....నీకు బిడ్డలు గాదు సర్వం. నేను" అని అంటూండేవాడిని. కాని ఈ విషయంలో కూడ నేనే ఓడిపోయాను. చూస్తూంటే, బిడ్డలకంటే, ఇంటికొచ్చిన ఇద్దరు కోడళ్ళూ, అల్లుడూ ఆమెకు చాలా దగ్గరయ్యారనిపిస్తూంది. మిమ్ములనూ, మనుమలనూ, మనుమరాళ్ళనూ చూసుకొని నన్ను పూర్తిగా మరచిపోయింది. నా ఉనికినే గమనించటం లేదు. ఇది అంతా నా అదృష్టం గాదూ!.... జీవితంలో, ఏ మనిషైనా ఇంతకన్నా ఏమి కోరుకుంటాడుచెప్పండి.

అలసటనేది ఏమిటో తెలియకుండా దాదాపు నలభై సంవత్సరాలు సంపాదనా వ్యాపకంలో గడిపాను. నాకు తగిలిన ఎదురుదెబ్బలు మీకు తగలగూడదనీ, నాకు జరిగిన అన్యాయాలు మీకు జరగకూడదనీ, నాకు కల్గిన అవాంతరాలు మీకు కలుగ గూడదనీ,



నా చిన్ననాటి నుండీ తీరని కోరికలు, మీ ద్వారా తీర్చుకొంటూ, "యిది అంతా నాది....నా కష్టార్జితం....నాఒక్కడిదే" అని గర్వపడతూ, మిమ్మలను చూచి మురిసిపోతూ, అలుపూ, సొలుపూ ఎరుగకుండా జీవితాన్ని గడిపాను.

అంత తృప్తిగా బ్రతుకుతున్న నాలో ఏదో తెలియని తీరని, అసంతృప్తి ఏర్పడింది .... ఆరని ఆరాటం .... ఏదో లోటనిపిస్తూంది, ఆవెలితి ఏమిటో విడమర్చి వివరంగా చెప్పలేకపోతోంది నా మూగ మనస్సు. ఎక్కడికక్కడకో వెళ్ళాలనీ, ఎన్నో సుందర ప్రదేశాలను స్వేఛ్ఛగా తిరుగుతూ చూచి ఆనందించాలనీ, ఎంతో చదవాలనీ, ఎన్నో నేర్చుకోవాలని, ఏదేదో రాయాలనీ నా మనస్సు ఆరాట పడుతోంది. చిన్నప్పుడు ఎవరిమీదన్నా కోపం వస్తే, వికృతంగా వాళ్ళ బొమ్మలు గీసేవాడిని. అన్యాయాలనూ, అవమానాలనూ చూచినప్పుడూ, విన్నప్పుడూ, ఏమీచేయలేక కసికొద్దీ కథనో, గేయాన్నో రాసి నా కోపాన్ని, తపననూ చల్లార్చుకునేవాడిని. ఇన్నాళ్ళూ అజ్ఞాతంగా ఉన్న ఆనాటి తీరని కోరికలు, యిప్పుడు నాహృదయాన్ని పిండి వేస్తున్నాయి. మీపై కోపంతోనూ గాదు, ద్వేషంతోనూగాదు,.... స్వేఛ్ఛ కొరకు నా మిగిలిన జీవితం నన్ను ఆరాట పెడుతూంది. ఆ ఆరాటం రోజు రోజుకూ పెరుగుతూంది. రగిలి, రగిలి, ఆ అగ్ని గుండం బ్రద్దలవ్వక ముందే ..యీబంధనాలనుండి బైటపడి..మానసిక తృప్తికోసం అన్వేషణకు బైలుదేరటానికి నిశ్చయించుకున్నాను. నాయీకనీసపు కోరికనుకాదనకండీ....నా దారికి అడ్డు రాకండి.... 'మన మంచితనమే మనకు శ్రీరామరక్ష' అనినమ్మె దేవత....మీఅమ్మా మీరూ హాయిగా ఉండండి....గుడ్‌బై.

○ ○ ○

దీపావళి పండుగ దినాలు కంపెనీ పనిమీద క్యాంపుకు వెళ్లాను, దీపావళికి రెండురోజులు ముందుగానే రావల్సినది.


రాలేకపోయాను. గాలివానలు.. టెలిఫోను లైనులు చెడిపోయినాయి. ఢిల్లీ నుంచి యింటికి కనెక్షను దొరకలేదు. ఎన్నో సార్లు ప్రయత్నించాను. ఫ్లయిట్ లు కేన్సిలు అయ్యాయి. ఎలాగైతేనేం. దీపావళి రోజున ఇంటికివచ్చాను. మా అమ్మాయీ, అల్లుడూ, పిల్లలతో వచ్చి ఉంటారు ఇల్లంతా సందడిగా, కళ కళలాడుతూ ఉంటుంది అనుకొంటూ ఇంటికి వచ్చాను.

లోపల కాలుపెట్టానో లేదో "నాన్నా వచ్చావా?" అంటూనన్ను కావిటేసుకుని మా అమ్మాయి ఆవురుమన్నది. నా కేమీ అర్థం కాలేదు. అందరూ నా చుట్టూరా చేరారు. మా అమ్మాయి వెక్కి వెక్కి ఏడుస్తూనే ఉంది. నేను చెప్పిన నాటికి రానందుకు వీళ్ళంతా భయపడి ఉంటారనీ, నాపై వాళ్ళకెంతో ప్రేమనే అనుకున్నాను. పట్టరాని సంతోషంతో మా అమ్మాయి తల నిమురుతూంటే, నా కళ్ళల్లో నీళ్ళు నిండాయి. మరో క్షణంలో మా ఆవిడ గుర్తుకొచ్చింది. ఆక్కడ లేదు. అంత హడావుడిగా ఉన్నా అక్కడకు రాలేదు భయపడ్డాను. "అమ్మేది? ఎక్కడుంది?...." అని ఆతురతగా అడిగాను. మా అమ్మాయి నన్ను మా బెడ్ రూమ్ కి తీసుకెళ్ళింది ...దీర్ఘవ్యాధితో తీసుకుంటున్న రోగిలా మంచానికి అంటుకుపోయింది....ఏడుస్తోంది..... నా మనస్సుఆగలేదు....ఏడుస్తూ మంచంపై కూర్చోబడ్డాను...."ఏమిటి?.... ఏమయ్యింది?....డాక్టరుకు చూపించారా? ఏమన్నాడు?.... "కంగారుగా ఏవేవో ప్రశ్నలు వేసాను. అలాంటి బాధను నేను ఎప్పుడూ అనుభవించలేదు.

పరిస్థితులను . అర్థంచేసుకున్న మా అల్లుడు, నా ఆఫీసురూమునుండి కొన్ని కాగితాలు తీసుకొచ్చి "యీ గొడవ కంతకూ యివేకారణం అంకుల్" అంటూ ఆ కాగితాలు నాచేతికిచ్చాడు. వాటిని చూడగానే నాకు అర్థం అయ్యింది. ఆ కాగితాలు చూచి, అంతాచదివి... నేను నోటితో చెప్పలేక, అలా రాసిపెట్టి దేశాంతరంవెళ్ళానని ఊహించి, యింత రాద్ధాంతం చేసింది. నేను పనుల వత్తిడిలో, ఎక్కడున్నానో తెలియపర్చకపోవటంవల్లా.... వాళ్ళూ... వాతావరణంవల్ల.....తెలుసుకోలేకపోవటంవల్లనూ... నేను అందరినీ వదిలి వెళ్ళిపోయాననుకున్నారు.

నాకు నవ్వొచ్చింది. ఫక్కున నవ్వాను. "ఒక కథను మా కంపెనీ సోవనీరుకు రాయమని అందరూ బలవంతపెట్టారు....ఏమి రాయాలో తెలియక ఒకనాడు ఏదో రాసాను. ఆ తరువాత పనుల వత్తిడిలో ఆ విషయమే మర్చిపోయాను...వాళ్ళూ నన్ను మళ్ళీ అడగలేదు. అయినా ఎవరైనా కావాలని, ఎంతో ముచ్చటగా మక్కువగా పెంచుకున్న నందనవనాన్ని... తన చేతులతోనే నాశనం చేసుకుంటాడా చెప్పండి...." అన్నప్పుడు అందరి హృదయాలూ తేలికపడ్డాయి.

మా అమ్మాయి నన్ను కావిటేసుకుని "నాన్నా....వచ్చావా!...." అన్నప్పటి దృశ్యం గుర్తుకు వచ్చినప్పుడల్లా నాకళ్లు చెమ్మగిలుతాయి మరి. ★


భారతీరాజా
క్రియేటివ్ కమర్షియల్స్
టిక్. టిక్. టిక్...
KSHMIPUBS.
కె.యస్.రామారావు ఇళయరాజా
లక్ష్మీఫిలింస్

ఈ ప్రశ్నకు జవాబేది?

కె. మాధవి

టిక్ టిక్ మనే చప్పుడుతో కాల చక్రం నిశిరాత్రి నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ ముందుకు పోతోంది. గదిలోపల కాలు కాలిన పిల్లిలాగా తిరుగుతూనే వున్నాడు చంద్రమౌళి. ఆలోచనలు ఆవిరై నుదుటి మీద స్వేదబిందువులుగా మారుతున్నాయ్. తనంతట తానుగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసిన అవసరం మరోసారి ఎదురయింది. ఒకసారి తప్పుకుని పారిపోయి నాన్న ఆలోచనల పరదాలో దాక్కున్నాడు. మళ్ళీ అదేపని చెయ్యాలా? అప్పుడు ఇంతగా ఆలోచించలేదు కాని ఇప్పుడు అలా చెయ్యటానికి వ్యక్తిత్వం ఎదురు తిరుగుతోంది సంస్కారం మందలిస్తోంది. ఆలాగని తెగించి నిర్ణయం తీసుకోవటానికి ధైర్యం చాలటంలేదు. తండ్రి పట్టుదల తనకి బాగా తెలుసు. ఆయన ఒకసారి మాట అంటే దానికి తిరుగు లేదు. శిలా శాసనమే. తను పుట్టి బుద్ధెరిగిన తరువాత ఆయన అభీష్టానికి వ్యతిరేకంగా జరిగిన సంఘటన తనెరగడు. బహుశా ఆయన జీవితంలోనే లేదేమో!

తన విషయాన్నే తీసుకుంటే తను ఏం తినవలసింది, ఎప్పుడు తినవలసిందీ దగ్గర నుండి ఎప్పుడు పడుకుని ఎప్పుడు లేవాలి అనేదాని వరకు ఆయన ఆజ్ఞ ప్రకారమే జరిగింది. ఇప్పుడయినా ఇక్కడ వుంటే అంతే. ఎప్పుడయినా దేనికయినా తను అభ్యంతరం చెప్పబోతే నీకు తెలియదు నువ్వూరుకో అనేవాడు. అంతే! తన మనసులోని మాట గొంతు మొదట్లోనే ఆగిపోయేది. తెలిసిన వాళ్ళు 'నాన్నకూచి' అని ఎగతాళి చేసినప్పుడు ఎక్కడలేని రోషం వచ్చేది. అది తండ్రి ఎదుట పడనంత వరకే.

ఆయన ఇష్టప్రకారమే ఇంజనీరయ్యాడు. చివరకు ఆయన ఇష్టప్రకారమే తను ఇష్టపడిన రాధికకు కాకుండా వందన మెడలో మూడుముళ్ళు వేశాడు. అప్పట్లోనే తన ఇష్టాఇష్టాలని పూర్తిగా మర్చిపోయాడు. అప్పుడు ఇష్టం నోరు మూసుకున్నా ఇప్పుడు బాధ్యత కళ్ళు తెరిచింది. తను అప్పుడు తండ్రి చాటు బిడ్డ. ఇప్పుడు ఒక బిడ్డ తండ్రి.

తిరిగి తిరిగి అలసిపోయి మంచం మీద కూలబడ్డాడు మౌళి. ఒక్కసారిగా తనలో చెలరేగిన సంఘర్షణకి తట్టుకోలేక పోతున్నాడు. మనసు కర్తవ్యాన్ని ప్రబోధిస్తున్నా పుట్టినప్పటినుండీ రాజ్యం చేస్తున్న అజ్ఞాత శక్తి వెనక్కి లాగుతోంది! అలసటగా వెనక్కివాలి

కళ్ళకి చెయ్యి అడ్డం పెట్టుకున్నాడు. మూసిన కళ్ళముందు వందన రూపం కదిలింది. ఆమెతో పంచుకున్న రెండు సంవత్సరాల జీవితం స్మృతి పథంలో మెదిలింది. దాని ఫలితమైన బాబు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా నిలిచింది.

చీకటి శత్రువుల్ని తరిమేసి బాల భానుడు గగన సింహాసనాన్ని అధిరోహించాడు. అది చూసి స్తబ్దుగా నిద్రిస్తున్న లోకం ఉత్సాహంగా లేచి ఆశగా చైతన్యం లోకి అడుగు లేస్తోంది. మౌళి కూడా తల విదిలించి పైకి లేచాడు.

"నాన్నా! రేపటితో శలవు అయిపోతుంది" తన పనులు ముగించుకున్న తరువాత మెల్లగా తండ్రితో చెప్పాడు మౌళి రాజారావు కూడా ఎక్కడికో బయలుదేరుతున్నాడు.

"అయితే రేపు బయలుదేరి వెళ్లు."

"............"

"ఏమిటి?" బయటకి వెళ్ళబోతూ ఆగి, ఇంకా అక్కడే నిలబడిన కొడుకుని అడిగాడు.

"ఈ రోజు వందన దగ్గరకి వెళ్తున్నాను". అన్నాడే కాని తరువాత తనే ఆశ్చర్యపోయాడు మౌళి ఎలా అనగలిగానా అని.

"ఏమిటి?" నెత్తిమీద పిడుగుపడ్డట్లు అదిరిపోయాడు రాజారావు. అనుమానంగా ఒకసారి మౌళిని ఎగాదిగా చూశాడు. "మతివుండే మాట్లాడుతున్నావా? నేను చెప్పిందేమిటి? ఆలోచించే ఆ మాటంటున్నావా?"

"బాగా ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చాను. నేనా పని చెయ్యలేను. అది న్యాయం కాదు."

రాజారావు ఉగ్రుడైపోయాడు. కళ్ళల్లో ఎర్రజీరలు తొంగిచూస్తున్నాయ్. "నోర్ముయ్. గుడ్డొచ్చి పిల్లని వెక్కిరించిందని, న్యాయాన్యాయాల్ని గురించి నువ్వు నాకు చెప్తున్నావా? వాళ్లు చేసింది న్యాయమా?"

"వాళ్ళు చేశారని మనం కూడా అలాగే చేస్తే వాళ్ళకి మనకి తేడా ఏమిటి?"

"తేడా ఎందుకుండాలి? దెబ్బకిదెబ్బ. చేసిన దానికి అనుభవిస్తారు."

"ఎవరు?"

"ఇంకెవరు? చేసిన వాళ్ళే!"

"వందన ఏం చేసింది? బాబేం చేశాడు?"

నిర్ఘాంతపోయాడు రాజారావు. తను అపురూపంగా తీర్చిదిద్దుకున్న కొడుకు తననే ఎదురు ప్రశ్నిస్తున్నాడా? కలలో కూడా అనుకోలేదు. ఇలాంటి పరిస్థితి వస్తుందని. "ఇందులో వందన పాత్ర లేదంటావా? తన తండ్రి చేసిన వెధవ పని ఆమెకి తెలియకుండానేఉంటుందా?"

"వందన అలాంటిది కాదు నాన్నా! తనకి విషయం తెలిసివుండదు. తెలిస్తే ఇలా జరగనిచ్చేది కాదు".

"కాకపోతే తనకి పెళ్లెలా అవుతుంది? ఏంపెట్టి చేస్తాడు? పరువు మర్యాద కల వాళ్ళనుకున్నాను. ఊరుచుట్టూ అప్పులనీ, మేడిపండు ఆడంబరాలని నాకేంతెలుసు? పొలం కట్నంగా ఇస్తానని చెప్పి ఆ పొలాన్ని అమ్ముతూ అడ్వాన్సుగాతెచ్చిన డబ్బుతో పెళ్ళిచేస్తాడా? వంటడబ్బుడిగితే ఇదుగో అదిగో అంటాడా? ఆ వెంకట్రా

మయ్యే చెప్పబట్టి సరిపోయింది హమ్మ! ఎంత వంచన! నన్ను మోసంచేస్తాడా? చూపిస్తాను. ఈ రాజారావు అంటే



ఏమిటో!" ఉద్రేకంతో ఊగిపోతున్నాడు రాజారావు.

"మీ రెన్నయినా చెప్పండి. వందనకి ఈ విషయం తెలిసుండదని నా నమ్మకం."

"కావచ్చు కాని ఈ విషయం ముందే తెలిస్తే నీ పెళ్ళి నందనతో జరిగేదా? ఇప్పుడూ అదే అనుకుందాం"

"అది వేరు నాన్నా! మనం కాదనుకుంటే మాత్రం జరిగేది కాకుండా

పోతుందా?"

"అదేనేననేదీను. జరిగిన అవమానం మర్చిపోతామా? ఇంతకి అంత ప్రతీకారం తీర్చుకుంటాను." పళ్ళు బిగువున అన్నాడు రాజారావు.

"అందుకు ఇదేమార్గమా?

"అవును. ఇదే సరైన మార్గం. ఏది ఎలా చెయ్యాలో ఎవరిని ఎలా సాధించాలో నాకు తెలుసు."

"నాన్నా! ఒక్కసారి వందనగురించి ఆలోచించండి మా కోడలు బంగారు బొమ్మ అని మురిసిపోయారే! లక్ష్మీదేవే ఇంట్లో అడుగు పెట్టిందని గొప్పగా చెప్పన్నారే! అదంతా ఏమయింది? ఆమె తండ్రి మనల్ని మోసం చేశాడని మీ కోడలికి అన్యాయం చేస్తారా? ఒకరు తప్పచేస్తే శిక్ష మరొకరికా?"

రాజారావు వెంటనే ఏమీ మాట్లాడలేదు. మౌళి ఆశగా ఆయన్నే చూస్తున్నాడు. "చూడు మౌళి నిప్పు పట్టుకున్న చేతనే కాల్చుతుంది. కాని తప్పు! తనకు సంబంధించిన వాళ్ళందరినీ శపిస్తుంది" రాజారావు కంఠం మళ్ళీ కఠినంగా మారిపోయింది. "కోర్టుకెళ్తాడట్గా! చూస్తాను. ఏకోర్టుద్వారా కూతురుతో కాపురం చేయిస్తాడో! మోసంతో పెళ్ళిచెయ్యడం అనుకున్నాడేమో కోర్టుకెక్కి సంసారం సరిబెట్టటం అంటే"

"వాళ్ళు తొందరపడ్డారని మనమూ తొందరపడితే ఎలా? పోయింది ఎలాగూ పోయింది. ఇంక వాళ్ళదగ్గర ఏమీ లేదని కూడా తెలుసు. మనం ఏం చేసినా లాభంలేదు. తెగతెంపులు కావటం తప్పితే. వాళ్లుఇస్తేకాని బ్రతకలేని స్థితిలో మనం లేము. అలాంటప్పుడు ఎందుకీ పట్టుదలలు? వాళ్ళకి లేకపోయినా మన కుండాలికదా!" నచ్చచెప్పబోయాడు మౌళి. కాని అవేమీ రాజారావు చెవికి ఎక్కడంలేదు.

"అలాగని వాళ్లు చేసినదానికి నోరు మూసుకుని వదిలేద్దామంటావా? ఈ సంగతి తెలిస్తే పదిమందిలో ఎంత అప్రతిష్ట! అయినా ఇదంతా నాకోసమా? నేనేమయినా పట్టుకుపోతానా? ఏం చేసినా నీ బాగుకోసమే."

"అపును. ఇంతవరకు నాకు మేలయినా కష్టమైనా తండ్రిగా మీరు మనస్ఫూర్తిగా నాక్షేమం కోరే చేస్తారు. కాని నా బిడ్డ మాటేమిటి? మన పంతాల మధ్య వాడేమవుతాడు? మీరు నాకోసం ప్రాకులాడినట్టే తండ్రిగా నాబిడ్డ భవిష్యత్తు గురించి ఆలోచించవలసిన బాధ్యత నాకు లేదా?"

"ఎందుకులేదు. వాడు ఎప్పటికయినా యిక్కడికి రావలసినవాడే. నీకాభయం అక్కర్లేదు."

"అంటే? నాస్వార్థం కోసం బాబుకి తల్లి బ్రతికుండగానే లేకుండాచెయ్యనా! బిడ్డనుంచి తల్లిని వేరు చెయ్యనా?"

"మధ్య నువ్వెందుకు బాధపడతావు? అంత కావాలంటే తనే వస్తుంది."

"ఎలా వస్తుంది? మీరు పెట్టిన ఆంక్ష ప్రకారం ఇస్తానన్న కట్నం తీసుకుని మరీ రావాలి. అది జరిగే పనేనా? ఆ అవకాశమే వుంటే ఇప్పుడిలా జరిగేదే కాదు కదా!"

"ఆ జ్ఞానం వాళ్ళ కుండాలి"

"అది వాళ్ళకు లేదు మరి."

"దానికి నేనేం చెయ్యను?"

"మానవత్వంతో ఆలోచించండి. వందన ఈ ఇంటికోడలు, మన మనిషి. ఆమె మంచిచెడ్డలు, కష్టసుఖాలు మనవి. పెళ్ళిలో పెద్దవాళ్ళు కట్నం విషయంలో మనల్ని మోసం చేశారని, ఇప్పుడు వందనని వదిలెయ్యమంటారా? అలా చెయ్యటం న్యాయమా?"

"అదంతా నాకనవసరం, వాళ్ళకి, మనకి ఇంక ఎలాంటి సంబంధం వుండటానికి వీల్లేదు."

"అలాగే, మీరన్నట్లు వాళ్ళతో మనకి సంబంధం వద్దు, దానికి ఇష్టపడితేనే వందనని తీసుకొస్తాను."

"అలా కుదరదు, వాళ్ళమ్మాయి వాళ్ళింట్లోనే వుండాలి. చేసిన పనికి క్షణ క్షణం కుళ్ళి చావాలి. లేకపోతే చేసిన వెధవపని చాలక ఎదురు తిరుగుతాడా? నీకు చేతనయింది చేసుకోమని సవాల్ చేస్తాడా? అదే చేసి చూపిస్తాను. ఆడపిల్లనిచ్చినవాడికే అంత నిక్కుంటే నేనేం తీసిపోయానా?"

"నాన్నా! మీకు పుణ్యం వుంటుంది. మీమీ పట్టుదలల మధ్య మమ్మల్ని పావులుగా చెయ్యొద్దు. మీరు చెప్పినట్లు వందనని వదిలెయ్యలేను, ఈరోజే వెళ్ళి తీసుకొస్తాను. ఇప్పటికే చాలా ఆలస్యం చేశాను." మనసులో మాట ఖచ్చితంగా చెప్పేసి వెనక్కి తిరిగాడు మౌళి.


"మౌళీ!" అది పిలుపుకాదు. పిడుగుపాటు! సింహగర్జన! తుపాకి శబ్దం విన్న లేడిలా పారిపోతున్న ధైర్యాన్ని వెనక్కి తెచ్చుకుంటున్నాడు మౌళి. ఏమయినా సరే తన నిర్ణయం మాత్రం మార్చుకోకూడదనే నిశ్చయించుకున్నాడు.

"ఊఁ." ఇంతకాలానికి నన్నే ఎదిరించేటంతటి మగాడివయ్యావన్నమాట! ఫర్వాలేదే! నిన్నగాక మొన్న వచ్చిందో లేదో పెళ్ళాం అంత కావలసిందయి పోయిందా? ఇన్నేళ్ళు పెంచి, ఇంతచేసిన మామాట లెక్కలేదు. మే మేమయినా ఫర్వాలేదు. మా పరువు, మర్యాద ఏ గంగలో కలిసిపోయినా నీకుమాత్రం నీ పెళ్ళామే కావాలి. ఇంత అవమానం జరిగిన తరువాత ఇంకా కావాలని ప్రాకులాడటానికి నీకు సిగ్గుగా లేదూ? రోషం, అభిమానం వున్న మనిషివి కావు?'' రెచ్చిపోతున్నాడు రాజారావు. కళ్ళు నిప్పులు కురిపిస్తున్నాయ్.

"అర్థంలేనిఅభిమానం, అనర్థదాయకమైన రోషం కాదునాన్నా. మనిషికి ఉండవలసింది. ఆలోచన. విచక్షణ. ఇప్పుడు మాత్రం? ఫలానా వాళ్ళు కోడల్ని వదిలేశారు అని అందరూ అనుకుంటుంటే అది మనకి గౌరవంగా వుంటుందా? అయినా ఇందులో నేను సిగ్గుపడవలసిందేమీ లేదు".

"నీ కెందుకుంటుంది? బాగా పెళ్ళాం మాయలో పడిపోయావు. ఇంక నా మాటలెలా రుచిస్తాయ్? అడ్డాల నాడు బిడ్డలు కాని గడ్డాలొచ్చాక బిడ్డలా?"

"తమ పిల్లలయినంత మాత్రాన వాళ్ళకి ఎంత పెరిగినా వ్యక్తిత్వం ఉండకూడదని మీరనుకోకుండా వుంటే అప్పటికీ ఇప్పటికీ ఏ తేడా వుండదు. అన్ని విషయాల్లోనూ మీ మాటే నెగ్గాలంటే అది అన్ని వేళలా సాగదు. ఒక స్థితికి వచ్చినతరువాత మాకూ స్వంత ఆలోచన



లనేవి వుంటాయ్. వాటికీ మంచి, చెడు వుంటుంది. అది మీ రర్థం చేసుకోకపోతే ఎవ్వరూ ఏమీ చెయ్యలేరు. మీరు నన్నే మయినా అనండి. ఈవిషయంలోమాత్రం నా నిర్ణయం మారదు. ఇంతకాలం మీరు ఏం చెప్పినా విన్నాను, అలాగే చేశాను. ఇప్పుడు మాత్రం అలా చెయ్యలేను." నిదానంగానే అయినా స్థిరంగా అన్నాడు మౌళి.

"అయితే నా నిర్ణయం కూడా విని నువ్వు చెయ్యదలచుకున్నది చెయ్యి. నా మాట కాదని నువ్వు నీ పెళ్ళాన్నే కనక తెచ్చుకుంటే నా శవాన్నే కళ్ళచూస్తావు. నాకు కొరివిపెట్టే అర్హతకూడా నీకుండదు." తనకంటే స్థిరంగా చెప్తున్న తండ్రిని చూసి షాక్ తిన్నాడు మౌళి. మనసులో ఎక్కడో భయం మొదలయింది.

రాజారావే మళ్ళీ అన్నాడు. "మౌళి! నిన్ను చూసి నేనెంతో గర్వపడుతుంటాను. నేనంటే నీకు ఎనలేనిగౌరవమని, నా మాట జవదాటవని నాకో నమ్మకం. ఇప్పటివరకు అలాగే జరిగింది. ఇప్పుడు నువ్వు తిరస్కరిస్తున్నది నన్ను కాదు నీమీద నాకున్న నమ్మకాన్ని. నువ్విలా మాట్లాడుతావనీ, మారిపోతావనీ నేను కలలోకూడా అనుకోలేదు. నువ్వు చేస్తున్న పనికి వాళ్ళు చేసినదానికంటే ఎక్కువ బాధగావుంది నాకు. ఇంక వాళ్ళదగ్గర నాకేం విలువ వుంటుంది? పట్టుదలకీ, పౌరుషానికీ పెట్టింది పేరు మన వంశం. ఏ తండ్రికయినా ఇంతకంటే అపమానం ఇంకేం కావాలి? ఆలోచించుకుని నీ ఇష్టం వచ్చినట్లు చెయ్యి. కాని నా సంగతి నీకు తెలియదు. తెలిస్తే నువ్విలా ప్రవర్తించవు. నేను మాటంటే మాటే," ఆపలేని ఆవేశంలో అన్నాడు.

"నేనూ మీ కొడుకునే నాన్నా! నేనూ మాటంటేమాటే. అగ్నిసాక్షిగా ప్రమాణం చేసి ఇప్పుడు తుడిచేసుకోలేను." మౌళి కూడా పట్టుదలగానే అన్నాడు. అంతకంతకు అతని ఆవేశం అధికమవు

తోంది. ఏమిటీ ఈ ఆంక్షలు! తను పట్టిన కుందేలుకి మూడేకాళ్ళు అనేవాళ్ళ మాట ఎంతవరకు వినాలి? ఎదటి వాళ్ళ ఇష్టాఇష్టాలు, కష్టసుఖాలతో సంబంధం లేకుండా ఎంతవరకు తమ మాటే నెగ్గి తీరాలి అని పట్టుపట్టే వాళ్ళని ఏవిధంగా గౌరవించాలి? తను చేస్తున్న దాంట్లో తప్పేమిటి? ఇందులో ఆయన్ని అవమానించేదేముంది? కానప్పుడు తనెందుకు భయపడాలి? ఒక్కసారి తండ్రి బెదిరింపు జ్ఞాపకం వచ్చింది. కాని అతని ఆవేశం దానికంత ప్రాముఖ్యం ఇవ్వలేదు.

"బాబూ! నామాట వినరా. మీ నాన్నగారి సంగతి నీకు తెలియదు. అన్నంతపనీ చేసే మనిషి. ఆయనతో పంతం పెట్టుకోకు. కొంతకాలం పోతే ఆయనే సర్దుకుంటారు." అంటూ పిన్నతల్లి కంట తడిపెట్టుకుంది.

"అలాగనే ఇంతకాలం పూరుకున్నానమ్మా. బాబుపుట్టి అప్పుడే ఎనిమిది నెలలయింది. చూడటానికి కూడా నన్ను వెళ్ళనివ్వలేదు. నా బాధ మీకెలా తెలుస్తుంది? అయినా అయినదానిలోను కాని దానిలోను ఆయనకా పంతం ఏమిటి? ఆయన సాధించేది ఎవరిని? ప్రత్యక్షంగా వందననీ, పరోక్షంగా నన్ను. అది అర్థం చేసుకోరే?"

"ఏమిటో నాయనా! ఎప్పుడూ లేనిది నీకింత మొండితనం ఎలా వచ్చిందో! అసలు ఈ ఇంటికే ఏదో శని పట్టింది." సావిత్రమ్మ చేత్తో నుదుటిమీద కొట్టుకుంది.

ం ం ం

"వందనా!" ఇంటికప్పుకేసి చూస్తూ పడుకున్న వందన మౌళి పిలుపు విని లేచి కూర్చుంది. కలా నిజమా అన్నట్లు అపనమ్మకంగా చూస్తున్న ఆకళ్ళల్లో ఏదో మెరుపు! కళ తరిగిన ముఖంలో ఒక్కసారిగా కోటికాంతులు తళుక్కుమన్నాయి. అది చూసిన మౌళి తను అనుభవించిన సంఘర్షణ అంతా మరచిపోయాడు.

"మీరు .... మీరువచ్చారా ?" ప్రత్యక్షంగా చూస్తున్నా కూడా వందనకి నమ్మకం కలగటం లేదు.

"రాననుకున్నావా ?" వెళ్ళి భార్య ప్రక్కన కూర్చున్నాడు మౌళి.

"మొదట్లో నమ్మకం, ఆ తరువాత కొంతకాలం ఆశవుండేవి. ఇప్పుడు రెండూ పోయినయ్. కనీసం బాబుని చూడాలనయినా అనిపించలేదా మీకు?" సూటిగా ప్రశ్నిస్తున్న వందన ముఖం చూడలేక తప్పుచేసినవాడిలా తల దించుకున్నాడు మౌళి.


"నాన్నగారి సంగతి నీకు తెలుసుకదా! ఆయనకి ఎదురుచెప్పే ధైర్యం లేక, కాదని ఆయన మనసు నొప్పించే ధైర్యం లేక రాలేదుకాని మానసికంగా నేనెంత మధన పడ్డానో నీకు తెలియదు. ఇంకా అలా వుండలేక, ఇప్పటికి ధైర్యం చేసి నాన్నగారు వద్దంటున్నా లెక్క చెయ్యకుండా వచ్చేశాను."

బాబుని తెచ్చి మౌళికి ఇచ్చింది.

కొడుకుని ఎత్తుకోగానే ఒళ్ళు పులకరించింది మౌళికి. "పేరేం పెట్టావు?" బాబు ముఖంలో తన పోలికల్ని వెదుక్కుంటూ వందన నుద్దేశించి అడిగాడు.

"మీకూ బాధ్యత వుందన్నదానికి గుర్తుగా అది మీకే వదిలేసాను."

"నా బాధ్యతల్ని విస్మరించే మనిషిని



కాదు నేను" ఆగి మళ్ళీ అన్నాడు. "వందనా! ఒక మాట అడుగుతాను. నిజం చెప్తావా?"

"మీరడగ బోయేదేమిటో నాకు తెలుసు." చివ్వున తలెత్తింది వందన. గుంటలు పడిన కళ్ళు నిండుగా నీళ్ళు! "ప్రమాణం చేసి చెప్తున్నాను, మామయ్య గారు వచ్చి అడిగే వరకు నాన్న ఇలా చేశారని నాకు తెలియదు. అసలు ఇంత పెద్ద మొత్తంలో అప్పులున్నాయని కూడా నాకు తెలియదు. తెలిస్తే జీవితాంతం అవివాహితగా వుండి పోవటానికయినా ఒప్పుకునేదాన్ని కాని ఇలా మోసంతో వివాహం చేసుకునేదాన్ని కాదు"

"ఆ నమ్మకంతోనే వచ్చాను. బట్టలు సర్దుకో వెళ్దాం."

"ముందు కాళ్లు కడుక్కోండి భోజనం వడ్డిస్తాను" వెళ్ళబోతున్న వందనని చెయ్యి పట్టి ఆపాడు మౌళి

"వద్దు వందనా! నేనిక్కడ మంచి నీళ్లు కూడా తాగదలచుకోలేదు. మరో విషయం ఇక ముందు వీళ్ళకీ మనకీ ఎలాంటి సంబంధం వుండకూడదన్నారు నాన్నగారు."

సూట్‌కేస్ పట్టుకుని భర్త వెనుక బయటకి వచ్చిన కూతుర్ని వింతగా చూసింది జగదాంబ.

"వెళ్తున్నానమ్మా"

"ఇదేం చోద్యమే! ఉన్నట్లుండి వెళ్తానంటావు? పిల్లాడ్ని ఎత్తుకుని ఇలా సరి నెల్లలో వెళ్ళకూడదు. మంచి, చెడు వుంటాయి అవన్నీ చూసుకోవద్దూ?"

"అవసరం లేదు. అసలు వెళ్తాననే అనుకోలేదు. అలాటిది వెళ్తున్నాను. అందుకు సంతోషించాలి."

జగదాంబ ధోరణి అల్లుడివైపు తిరిగింది. "అదేమిటయ్యా! ఇప్పుడే వచ్చి ఇప్పుడే వెళ్ళిపోతారా? భోజనం అయినా చెయ్యలేదు. అప్పుడేదో అవసరానికి అడ్డేసుకున్నారు. మీది మీకు ముట్ట చెప్పకపోతామా అని చెప్పలేదు. అవసరాలు, ఆపదలు అందరికీ వుంటాయ్. అదేమీ కడుపులో పెట్టుకోవద్దు. మా పిల్లకి మేమిచ్చుకోమా?"

"అమ్మా! ఇంక ఆ ఆలోచనలు మానెయ్." అని అడుగు ముందుకు వేసింది వందన. "పదండి".

చీకటి పడుతుండగా గుమ్మంలో

అడుగు పెట్టిన మౌళి, వందన శిలా ప్రతిమలే అయ్యారు. రాజారావు అన్నంత పనీ చేసి మరోవిధంగా తనమాట నెగ్గించు కున్నాడు. భర్త శవంమీద పడి విలపి స్తున్న సావిత్రమ్మ దగ్గరకొచ్చిన కొడు కునిచూసి భద్రకాళే అయింది.

"దుర్మార్గుడా!" కన్న తండ్రిని పొట్టన పెట్టుకున్నావు కదరా! తండ్రి ప్రాణంకంటే నీకు పెళ్ళామే తీపయింది కదూ! ఇక నీఇష్టం వచ్చినట్లు ఊరేగు.

"అమ్మా?" బాణపుదెబ్బతిన్న పక్షిలా విలవిల్లాడాడు మౌళి.

"ఛీ!"నన్నలా పిలవకు. ఆయనతో పాటే నన్నూ చంపెయ్యి. అమ్మ అన్న అభిమానం, నాన్న అన్న గౌరవం వుంటే ఇలా చేసేవాడివా? చూడరా. ఒక్కసారి ఆయన ముఖం చూడు. ప్రాణాన్ని పణంగా పెట్టినా నువ్వు లెక్కచెయ్య లేదు. నీ పంతం నువ్వు నెగ్గించుకున్నావు. ఆయన పంతం ఆయన నెగ్గించుకున్నారు. మధ్య నలిగిపోయింది నేను."

"అత్తయ్యా! మీకాళ్లు పట్టుకుంటాను ఆయన్నేమీ అనకండి." వందన ఏడుస్తూ అత్తగారి కాళ్ళమీద పడింది. ఈ గందర గోళానికి బెదిరిపోయి ఏడుస్తున్న బాబుని ఎవరో ఎత్తుకుని దూరంగా తీసుకెళ్ళారు.

"రాక్షసి! ఎంత నంగనాచిలా మాట్లా డుతున్నావే! ఏమంటూ పాదం పెట్టావో పచ్చని సంసారంలో చిచ్చు పెట్టావు. నోట్లో నాలుకలేని నా బిడ్డని తండ్రి మీదకే పునిగొలిపావు. నీకాపురం కూలి పోను, నా భర్తని మింగావు కదే. నా ఉసురు పోసుకుని నువ్వేం సుఖపడతావో చూస్తాను." పిచ్చిపట్టినట్లు అరుస్తోంది సావిత్రమ్మ. వందనని ఎవరో లోపలికి తీసుకెళ్ళారు.

ఎవరెవరో వస్తున్నారు. ఏమిటేమిటో అంటున్నారు. మౌళికి ఏమీ వినిపించడం లేదు. మెదడు మొద్దుబారిపోయింది. నిద్రలో నడుస్తున్నట్లుగా లేచి లోపలికి వెళ్ళాడు. వందన అతని చేతుల్లో వాలి పోయింది.

"దీనంతటికి నేనే కారణం. ఆయనకి అంత ఇష్టం లేనప్పుడు మీరెందుకిలా చేశారండి! నా ఖర్మని నన్ను వదిలేస్తే ఇదంతా జరిగేదికాదు. నామీద దయ చూపించి అనర్థాన్ని కొనితెచ్చారు. అనవ సరంగా నింద నెత్తిన వేసుకున్నారు. బ్రతికినంతకాలం నేనీమచ్చ భరించలేను. ఇంత జరిగినతరువాత నేను మీతోకలసి జీవించలేను. నాదారిన నన్నుపోనివ్వండి." కన్నీటితో రెండుచేతులు జోడించింది వందన.

అంత దుఃఖంలోను-జీవం లేనిదే అయినా-నవ్వాడు మౌళి. వందన చేతిని తనచేతిలోకి తీసుకున్నాడు. "ఇప్పుడు నువ్వు వెళ్ళిపోతేమాత్రం పోయిన నాన్న తిరిగొస్తారా వందనా! కళ్ళముందులేనంత మాత్రంచేత అనుకునేవాళ్లు అనుకోవటం మానేస్తారా? ఆవేశంలో ఆలోచనారహి తంగా ప్రాణం తీసుకున్నారు నాన్న. ఏమిటి మనం చేసిన తప్పు? నీ తండ్రి మోసంతో ప్రవర్తిస్తే అది నీతప్పా? ఏ తప్పూ చెయ్యని భార్యని వదిలెయ్య మన్న తండ్రి మాటని పాటించకపోవటం నాతప్పా? ఎందుకు మనకీ శిక్ష? ★

సూరిగాడి మొక్కు

"రాస్కెల్ అమ్మగారితో ఏమిట్రా చెప్పావ్!" బూటుకాలితో నడుంమీద ముందుకు తూలిపడేలా తంతూ అడిగాడు భార్యని బస్సెక్కించి వచ్చిన మేనేజరు పాంచజన్యరావు. సూరిగాడు బిత్తరపోయి కంగారుగా లేచి నిల్చుని "లేదండి నేనేం చెప్పలేదండి. ఒట్టండి. దేవుడిమీద ఒట్టండి." అన్నాడు

"నువ్వు కాకపోతే ఎవరు? చెప్పారు- చంపేస్తాను వెధవా?" అని జుట్టుపట్టుకుని ఆ చెంపా ఈ చెంపా వాయించేశాడు పాంచజన్యరావు.

సూరిగాడి లేత చెంపలు ఎఱ్ఱగా కంది పోయాయి. చెక్కిళ్ళమీదనుంచి కన్నీటి బొట్లు జలాజలా రాలిపోతూంటే చెపాతీలు చేస్తూన్న పిండి చేత్తో ఆనీళ్లు తుడుచుకున్నాడు సూరిగాడు. అతని ముఖానికి జిడ్డు, పిండి అంటుకున్నాయ్. సర్దుకుని పులిముఖంతో మింగేట్టు తనవైపు చూస్తున్న పాంచజన్యరావువైపు బెదురు బెదురుగా చూస్తూ "ఏంటండి ఏటిచెప్పానండి?" -అడిగాడు.

అమ్మగారు వచ్చి వారంరోజులుంది. అమ్మగారున్నరోజుల్లో వాడికి పని మరీ ఎక్కువయింది. కడిగిన గిన్నే మళ్ళీ కడగడం. గది పదిసార్లు చీపురుతో వూడవటం, తడిగుడ్డతో తుడవటం, తర్వాత అమ్మగారు వంట చేస్తూన్నంత సేపు మసాలా రుబ్బటం, కూర తరగడం, ఒకటి ఏమిటి! ఆమె స్టౌముందు

కవితాపాటి విజయలక్ష్మి

పీటమీద కూర్చుని వంట మొదలుపెడితే బొంగరంలా తిరగడమే వాడు ఒక్కడే ఉండేపదయితే అయ్యగారికి కావలసిన స్ట్రాంగ్ టీ తనూ ఓకప్పు తాగేస్తాడు, కావాలంటే మరోసారి కలుపుకుంటాడు అయ్యగారికి వరాలు చిక్కని పాలే పోస్తుంది. అమ్మగారు వచ్చిన దగ్గరనుంచీ రంగునీరులాంటి టీ, మిగిలినరోజు పిడి కెడు అన్నం-అంతే ఆమె తొందరగా వెళ్ళిపోతే బావుణ్ను అనుకుంటున్నాడు. అయ్యగారి అన్నానికి దొడ్డన్నగ బియ్యం కడిగిపెట్టేస్తాడు. ఆ అన్నం అయ్యగారికీ వాడికీకూడా సరిపోతుంది. ఒక్కోసారి పెరట్లో చింతచెట్టుక్రింద పడుకునే కుక్క కూ్కడా ఓముద్ద పడేస్తాడు. అది వాడు వాకిట్లో అడుగు పెట్టేసరికి తోక ఊపుకుంటూ, నాలిక చప్పరించుకుంటూ వాడి వెనక వెనకే తిరుగుతుంటుంది.

అయ్యగారికి తరుచుగా గుమాస్తాల ఇళ్ళనుంచి, విడిది ఇంటినుంచీ కూరలు పప్పులు, పిండివంటలూ వస్తూంటాయి. ముందుగా సూరిగాడే రుచిచూస్తాడు. వాడు అన్నాలు జీవితకాలమంతా అయ్యగారితో టే ఉండిపోవాలనే నిశ్చయానికి వచ్చాడు.

కాని ఎప్పుడూ "ఒరె సూరిగా!" అని ఆప్యాయంగా పిలిచే అయ్యగారు ఇలా ఇంత గట్టిగా చెంపలు పగల గొట్టడంతో ఆమోమయంలో పడిపోయాడు సూరిగాడు.

"ఏంటి చెప్పావా? వెధవా? తెలియదూ!" మరో లెంపకాయి.

చెంపలు మండి పోతున్నాయి సూరిగాడికి "నిజవండి నాకేటి తెల్దండి, నేను అమ్మగారికి ఏటీ సెప్పలేదండి, పీటమీద ఒట్టండి" అన్నాడు.

"డొక్కచించేస్తాను. చెప్పు అమ్మగారికి చెప్పినది నువ్వేనా?"

"ఏటండి ఏటి సెప్పానండి?" అసూయకంగా మళ్ళీ అడిగాడు సూరిగాడు. అయ్యగారు తాగటం, అబద్ధాలు ఆడటం, లంచం పుచ్చుకోవటం, తనకి ఇష్టం కాని వాళ్ల పట్ల ఓలాగ, ఇష్టమయిన వారి పట్ల ఓలాగ ఉద్యోగ ధర్మంలో కూడా వ్యవహరించటం తప్పుకాదు. కాని అతని తప్పులు ఎవరన్నా ఎత్తిచూపటం తప్పు. అతనికి సంబంధించిన వాళ్ళకి చెప్పటం అంతకన్నా తప్పు

"నువ్వావిడకి ఏమిటి చెప్పావో! అది ముందు నా నోటిమీదుగా రావాల! వెధవా-నవ్వు చెప్పావని నాకు తెల్సు. నీకు కాకపోతే ఇంకెవరికీ నా విషయాలు తెలియవు. చెప్పు అమ్మగారి దగ్గర ఏమిటి కూశావు?"

తెల్ల ముఖం వేశాడు సూరిగాడు. వాడు చెప్పకూడని అయ్యగారివిషయాలు ఏం చెప్పాడో జ్ఞాపకం రావటం లేదు అమ్మగారు చెప్పారో లేక పోతే రెండు మూడు సార్లు ఊరు వచ్చి ఒకటి రెండు రోజులుండి వెళ్ళిపోయిన అమ్మగారు రెండు నిక్కర్లు రెండు చొక్కాలు తనకు తెచ్చి ఇచ్చింది "వాళ్ళ పిల్లలవి గావాల్ను పాతవి చింకిలు జాగ్రత్తగా కుట్టి మరీ ఇచ్చింది.

అమ్మగారికి తనంటే అభిమానం అనుకుని చాలా సంతోషించాడు. ఆవేళ అమ్మగారడిగిన ప్రశ్నలన్నిటికీ నిక్కరు చొక్కాలు చూసి మురిసి పోతూ దాపరికం లేకుండా జవాబులిచ్చాడు అప్పు

దేమిటడిగింది. తనేం చెప్పాడో గుర్తు రావటం లేదు సూరిగాడికి, గుర్తు తెచ్చుకోవటానికి టైమివ్వటం లేదు పాంచజన్యరావు. చెప్పు చెప్పు అని ఒకటే



ఆదర గొట్టేస్తున్నాడు.

"నువ్వొకా పోతే ఎవడ్రా చెబుతాడు అమ్మగారికి అవాకులూ చెవాకులూను? నీకెన్ని సార్లు చెప్పాను! ఇక్కడ జరిగేవేమీ అమ్మగారికి చెప్ప కూడదని రాస్కెల్ - అగ్గి రాజేసేవు కదరా!" కాలెత్తి సూరిగాడి గుండెల మీద తన్నాడు పాంచజన్యరావు.

వెనక్కి పడి లేచి కూర్చుంటూ, ఏదో చెప్పాలి లేపోతే అతను తనను చంపేస్తాడనే భయంతో వణికిపోయేడు సూరిగాడు. "నాను కాదండి అమ్మగారితో మాట్లాడింది" అన్నాడు.

"మరెవడ్రా?" కసురెట్టి జేశాడు పాంచజన్యరావు.

"ఆవిడకి చెప్పగూడదుమరి" చూవుడు

వేలూపుతూ అన్నాడు సూరిగాడు.

"చెప్పను చెప్పు. అమ్మగారితో నా మీద చాడీలు ఎవరు చెప్పారు?" వాణ్ణి చూస్తే నవ్వొచ్చిందతనికి.

"మా అయ్యొండి" అనేశాడు చప్పున సూరిగాడు. నిజానికివాడికి అమ్మగారితో చెప్పకూడని విషయాలు ఏమిటో తెలియదు. ఓసారి పాంచజన్యరావు చెప్పాడు తెల్లవార్లూ పేకాట ఆడినప్పుడు "ఒరె సూరిగా నేను నిద్రలేకుండా పేకాడానని అమ్మగారు వచ్చినప్పుడు చెప్పకూడదు సుమా!" అని అర్థరూపాయి ఇచ్చాడు కూడా

అలాగే చెప్పనని తలఊపాడు. అమ్మగారున్న రోజుల్లో తప్ప మిగతా రోజుల్లో తాగుతాడతను అనితెలుసు సూరిగాడికి. సర్వేశ్వరరావు షాపులో బ్రాందీ సీసా తనే కొని తెస్తాడు.


రోజూ సాయంత్రం పాలచెంబుతో వస్తుంది వరాలు. మరో రాత్రి సూరిగాడు ఇంటికి పోయేముందు ముస్తాబయి వస్తుంది. అది రాగానే "ఒరె సూరి ఇంటికిపోరా! నే అన్నం వడ్డించుకు తింటాలే నువ్వుపో" అని తొందర చేస్తాడు అయ్యగారు. అతను రొట్టెలకి బదులు అన్నం అంటున్నాడని నవ్వుతాడు సూరిగాడు. వెధవా అని వాడితలమీద మొట్టి రొట్టెలు తినేస్తాలే మిగిలితే ఉదయం తిందువుగాని పో" అంటాడు. బుర్ర గోక్కుంటూ వెళ్ళిపోతాడు సూరిగాడు. వాడు అయ్యగారింట్లో ఏదో తినేవస్తాడు కదా అని వాడివంతు బియ్యం తగ్గించి వండుతుంది ప్రతిపూటా వాడి అమ్మ పైడమ్మ.

మరి కాస్త అన్నం పెట్టమని అడిగితే "ఎదవా. అక్కడ తిని మళ్ళీ ఇక్కడ దేవిరిస్తాడు. లైగు సెల్లెళ్ళకుండాల" అని పిడికెడు అన్నం గరిటెడు పులుసుతో లేవనెత్తిస్తుంది సూరిగాణ్ణి. అందుకే సూరిగాడు వరాలు రాకముందే అయ్యగారు రొట్టెలు తినెయ్యాల అని ప్రతి రోజూ దేవుడికి మొక్కుకుంటాడు. ఐదు గంటలకే డబ్బాలో గోధుమ పిండి ఐదు రొట్టెలకు సరిపడా పిసికేస్తాడు. బంగాళ దుంపలు, ఉల్లిపాయలూ, కూర మసాలా నూరి వండేస్తాడు. రొట్టెలు కాల్చి వేడిగా ఉన్నాయి తినెయ్యండయ్యగారూ! అని పాంచజన్యరావుని తొందర చేస్తాడు. అసలు పాంచజన్యరావు ఇంటికిరావడమే ఎనిమిది అవుతుంది. రాగానే బ్రాందీ నాలుగు ఔన్సులు తాగి మేకలా మిక్చెరు నమిలి తినేస్తాడు పొట్లాలు విప్పుకుని.

సూరిగాడి తండ్రి రాజన్న ఆఫీసులో నౌకరుగా చేస్తున్నాడు. ఆఫీసు ఫైళ్ళతో పాటు రెండు మిక్చెరు పొట్లాలు కూడా తెచ్చి టేబిలు మీద పెడతాడు రాజన్న. అసలు పాంచజన్యరావు ఆ వూరు వచ్చినప్పుడు అతనికి అన్ని సదుపాయాలూ అతనిమనస్సెరిగి సమకూర్చిందిరాజన్నే. తన కొడుకుని అతని దగ్గర వంటకి కుదిర్చి జీతమేమిటి కావాల? అని పాంచజన్యరావుఅడిగినప్పుడు చేతులు నలుముకుంటూ మునిమునిగా మీసాల చాటున నవ్వుకుంటూ జీతమెందుకండి మీ దయ అన్నాడు రాజన్న.

వయస్సులో చిన్నవాడయినా తెలివయినవాడు సూరిగాడు.

ఉదయం అయ్యగారికని రెండు



కప్పులు, తనకని ఓ కప్పు మొత్తం మూడు కప్పులు టీ కలుపుతాడు సూరిగాడు. టిఫిను ఉప్మా చేస్తాడు. అదీ ఇద్దరికే వేడినీళ్లు కాచి పాంచజన్యరావు స్నానానికిస్తాడు. రోజూ ఉప్మాయేనా టిఫిను అని పాంచజన్యరావు విసుక్కుంటే "ఏమిటి చెయ్యమన్నారు సార్"-అడుగుతాడు సూరిగాడు. అన్ని టిఫిన్లూ వాడికి చెయ్యడం వాడికి చాతయినట్లు.

ఓసారి వాడలా ప్రశ్నించినప్పుడు నవ్వుతూ పాంచజన్యరావు చెప్పాడు పెసరట్టు అని.

"రేపుచేస్తానుసార్ లేపోతేరాత్రిటిఫిను పెసరట్టు చెయ్యమన్నారా ?" అడిగాడు,

"పెసర పప్పు, ఉల్లిపాయలూ అవీ తేవాలసార్" అన్నాడు సూరిగాడు.

పదిరూపాయల కాగితం టేబిలు మీద పడేశాడు పాంచజన్యరావు.

నిజం చెప్పాలంటే పాంచజన్యరావు పదిసంవత్సరాలయి భార్యని పిల్లల చదువనే నెపంతో మరో ఊర్లో కాపరం పెట్టించి జీవితం ఎంజాయ్ చేస్తున్నాడు. భార్యకి జీతం డబ్బుల్లో తన తిండిఖర్చుకని కొంత ఉంచుకొని లెక్కలు చెప్పి మిగతా డబ్బు మేస్తాడు సత్యహరిశ్చంద్రుడిలా. ఆమె పట్నంలో ఆ డబ్బుతో జాగ్రత్తగా కాలక్షేపంచేస్తుంది. పని మనిషి చాకలికర్చులు భరించడం కష్టమని ఆ డబ్బులుంటేపిల్లలకి ఏదన్నా ఖర్చుకు పనికివస్తాయని వాళ్లుచేసే రెండు పనులూ తనే చేస్తుంది.

పాంచజన్యరావు మాత్రం పైలా పచ్చీసు జీవితం గడిపేస్తున్నాడు. అతను అతను బాగా లంచంతింటాడని తెలివైనవాడనీ అందరూ అనుకుంటారు. అతనికి పదులు ఐదులు ఒక లెక్కలోనివి కావు తనకోసం ఖర్చుపెట్టకోవడానికి.

పదిరూపాయల కాగితం చేతి నంచి

తీసుకుని ఈల వేసుకుంటూ బజారు వైపు పరుగు తీశాడ. సూరిగాడు.

తిరిగి సూరిగాడిచ్చిన డబ్బులులెక్క పెట్టుకోలేదు పాంచజన్యరావు. పావలా అర్ధా మిగుల్చుకునే ఓరిగి డబ్బు లిస్తాడు సూరిగా డెప్పుడూ. వాడికి తెల్సు అతను లెక్కలడగడని.

"హి అయ్యా!" అని ఊపిరి పీల్చి వదిలాడు పాంచజన్యరావు. అతనలాగ గట్టిగా ఊపిరి పీల్చి వదిలాడంటే ఏదో చెయ్యబోతున్నాడనే గుర్తు.

ఆ రాత్రి మామూలుగానే వరాలు వచ్చింది. ఎంతో కాలంగా దూరమయి పోయిన ప్రేయసినిలా, సూరిగాణ్ణి వెళ్లు వెళ్లు అని మెడమీదచెయ్యేసి అవతలకి నెట్టేసి, గబాల్న తలుపులు మూసి, వరాల్ని కావలించుకున్నాడు పాంచజన్యరావు.

o o o o

అయ్యింది. అనేశాడు కాని ఆలోచనలో పడ్డాడ. సూరిగాడు. ఓవేళ పాంచ జన్యరావు నువ్వు నా భార్యతో ఫలానా విషయం చెప్పావట నీ కొడకు చెప్పాడు అని అంటే అమ్మో ఇంకేమన్నా ఉందా, అయ్యదొక్క వలిచేస్తాడు.

తానేమిటి చెప్పాడు అమ్మగారితో, పైడమ్మ పెట్టిన అన్నం తినేసి పంచన నులక మంచంమీద వెల్లకిలా పడుకుని గుర్తు తెచ్చుకుంటున్నాడు సూరిగాడు.

పాంచజన్యరావు భార్య పుట్టినరోజు.

"ఏమిటిలా చెప్పాచెయ్యకుండా వచ్చేశావు?" అని భార్యని నవ్వుతూ పలకరించి "ఒరె సూరిగా అమ్మగారికి స్నానానికి వేన్నీళ్ళుపెట్టు" అని సూరిగాడికి చెప్పి, కాఫీ తాగు అంటూ ఫ్లాస్కులో కాఫీ గ్లాసులో వంచి ఆమెకు ఆప్యాయంగా అందించాడు పాంచజన్యరావు.

ఆమెవచ్చినందుకు అతనికి ఇబ్బంది కలిగినా, కృత్రిమ పు నవ్వుముఖాన పులుముకుని ఆమె రాకకు తనెంతో సంతోషిస్తున్నట్టు అభినయించేస్తా డతను. ఆమె స్నానంచేసి చీరవిండి సూరిగాడికి ఆరెయ్యమని ఇచ్చేసింది.

చీర ఆరవేసి వచ్చి "అమ్మగోరూ నన్ను వంట చెయ్యమన్నారా? మీరుసేను కుంటరా" అడిగాడు సూరిగాడు.

"చేసుకుంటాలే" అని తాను తెచ్చుకున్న సూట్‌కేసు తెరిచి రెండునిక్కర్లు చొక్కాలు సూరిగాడికిస్తూ, "బాగున్నాయా? తొడుక్కుంటావా?" అడిగిందావిడ.

"రాజా నేను ఆఫీసుకోసారి వెళ్ళి తొందరగా వచ్చేస్తాలే ఉంటావుకదూ" అని వెళ్ళిపోయాడు పాంచజన్యరావు!

చొక్కాలు నిక్కర్లు చూసుకుని ఉబ్బితబ్బిబ్బయిపోయాడు సూరిగాడు.

"అయ్యగారికి ఎన్నిబియ్యం పెడతావు సూరీ." అడిగింది అమ్మగారు వంటచేస్తూ


"సరిపడినన్నండి." అన్నాడు సూరిగాడు.

"అంటే?"

"అడొక్కండిక దండి దానికి ఎల్లిగానండి." డొక్కన్నర పెడుతున్నానని చెబిదే తను తినేస్తున్నాడని అమ్మగారను కుంటుందని జాగ్రత్తగా చెప్పాడు!

"ఊహు సాయంత్రం రొట్టెలు ఎన్ని వేస్తావు?"

"అయ్యగారు రెండు రొట్టిలే కదండీ తింటారు. ఉదయం టీ. సరిగా రెండు కప్పులండీ అదిగో కుండకాడ గ్లాసుంది



కదండి దానితో నీళ్లొడితేసాలండి."

"నువ్వు తాగవా?"

"మిగిల్తేనండి"

"ఉహు, ఒరే ఈసారి వచ్చినపుడు ఇంకో రెండు చొక్కాలు తెస్తాను సరిపోయాయో లేదో తొడుక్కునిచూడు" అందావిడ.

సంబరంగా తొడుక్కుని టేబుల్ మీదున్న అద్దం తీసుకెళ్ళి గడపలోనిల్చుని మొఖం చక్కా చూసుకొంటూ "బాగున్నాయమ్మగారు సరిగ్గా సరిపోయాయి" అన్నాడు సూరిగాడు.

"ఒరె సూరిగా ఆ పాలు తెచ్చిన పిల్ల మంచిదేనా అలా ముస్తాబవుతుంది!" మామూలుమాటలా అడిగింది పాంచజన్యరావు భార్య రాజేశ్వరమ్మ.

"ఉహు మంచిదికాదండి" అనేశాడు. అసలు వరాలంటే వాడికికోపం. అయ్యగారి దగ్గర డబ్బులుచ్చుకోవటమే కాకుండా ఆతను తినగా మిగిలిన రొట్టెలు తినేస్తుంటుంది ఒక్కోసారి.

"అయ్యగారితో మాట్లాడుతుందేవిట్రా?" నవ్వుతూ అడిగింది రాజేశ్వరమ్మ

"అలాటియ్యి నేను చెప్పగూడదండి రోజూ రాత్రేళ ఇక్కడేపడుకుంటాదండి."

అమ్మగారి ముఖంలో రంగులు మారిపోయాయి. గ్రహించలేదు సూరిగాడు. "నేనుచెప్పినట్టు మాఅయ్యకేమీ తెలీకోదదండి,"

ఇంకా ఏంచెప్పాడో జ్ఞాపకం రాలేదు సూరిగాడికి.

అమ్మగారూ అయ్యగారూ తనుపన్లోకి వచ్చేసరికి ఏమిటో వాదించుకున్నట్లు తగువులువడ్డట్టు ఎడమొగంపెడమొగంగా కనిపించారు. వాడు పట్టించుకోలేదు.

ఏదోగొడవచ్చింది. అయ్యగారి మీద అమ్మగారికేదో అనుమానం వచ్చింది. గొడవ పడ్డారు. నేనేదోచెప్పాననీ అయ్యగారికి అనుమానం వచ్చింది. కొట్టాడు. అయ్యగారు అమ్మని అడుగుతే! అయ్యని

వాడినకల(ం)

ఈ మనుషుల మనసులు మార్చాలనీ
ఏదో వ్రాయాలనీ
మానవత్వమనే కలం తీసుకుని
హృదయ మనే సిరాలో ముంచి
వ్రాయ ప్రయత్నించి
అది విఫలమని గ్రహించిన
నా వదనం వాడిపోయింది
నా హృదయం మూగవోయింది

దైతా కృష్ణకుమారి
10వ తరగతి

అడగదు అనుకున్నా డెందుకోసూరిగాడు.

తనను అయ్యగారు కొట్టిన సంగతి చెప్పలేదు వాడు.

o o o o

రాజయ్య తన గురించి తన భార్యతో చెప్పాడా? అసలు వరాల్ని తనీ ఊరు వచ్చిన నాలుగో రోజు తన అవసరాలు కని పెట్టిన రాజన్న ఆరాత్రి తను నిద్ర పట్టక విసిగి పోతూంటే "మీరు కావాలంటే ఓ పిల్లుందండి" అని తన మొహంలోకి చూసి నవిగాడు.

"అదే నోయ్ చెబుదామను కుంటున్నాను"అని అతని చేతిలో రెండ రూపాయలు పెట్టాడు. గంట తర్వాత వరాలు వచ్చింది తన గదికి.


అతను చెబుతాడా? సూరిగాడే చెప్పి ఉండాలి, రేపు వెధవకి మరో నాలుగు తగల్నిస్తే వాడే చెబతాడు అనుకున్నాడు పాంచజన్యరావు. దాన్ని ముట్టుకుంటే భార్యా ఆమె మాటలూ గుర్తు వచ్చాయి. అతని మనస్సంతా ఖరాబయి పోయింది. వరాల్ని వంట్లో బాగోలేదు పొమ్మన్నాడు. రాజేశ్వరి ఎన్ని మాటలంది? "నీకు ఏళ్ళు వచ్చాయి కానీ బుద్ధిరా" లేదంది. "నేనక్కడ పిల్లల్తో ఓటి ఉంటే ఒకటి లేక గడుపు కుంటూ ఉంటే నువ్వక్కడ పైలాపచ్చీసుగా బతికేస్తున్నావంది. నాఉసురు నా పిల్లల ఉసురు నీకు తగుల్తుంది". అవమానంతో మండి పోయిన రాజేశ్వరి హద్దులు మీరి మాట్లాడింది. నిన్నేంచేస్తానో చూడన్నట్లు బస్సులోంచి, రోడ్డుమీద అన్ని చివాట్లు తిని వెర్రి వెధవలా నిల్చున్న తనవైపు నిప్పులు కురిపించింది కళ్ళలోంచి, ఆమె చూపుల్లో చూపులు కలప లేక ముఖం పక్కకు తిప్పుకున్నాడు తను.

ఇంతటితో ఆగదు. రాజేశ్వరి హెడ్డాఫీసులో పని చేస్తున్న అన్నకు చెబుతుంది. అతను తనకు బుద్ధి ఎలాచెప్పాలా అని ఆలోచించి ఏదో చేస్తాడు, సూరిగాడ్ని తొక్క ఒలిచెయ్యాలి అనుకున్నాడు పాంచజన్యరావు"

తెల్లవారుతూనే వచ్చి చెడ్డీ ఎగ దోసుకుంటూ స్టౌ వెలిగించ బోతూన్న సూరిగాణ్ణి "ఒరే సూరిగా!" పిలిచాడు పాంచజన్యరావు.

అతని గొంతులోని కోపం ధ్వనించిన తీరుకే, భయం భయంగా అతని దగ్గర కెళ్లాడు సూరిగాడు.

"నిజం చెప్పేయ్ నిన్నేను కొట్టనూ తిట్టనూ. అమ్మగారితో ఏం చెప్పావ్?" అడిగాడు వీలయినంత సౌమ్యాన్ని గొంతులోకి తెచ్చుకుంటూ పాంచజన్య



రావు.

"ఏటీ చెప్పలేదండి" అన్నాడు సూరిగాడు గొంతు వణుకుతూ ఉండే.

"వెధవా!" గర్జించి మంచం మీద పడుకున్నవాడల్లా లేచి కూర్చున్నాడు పాంచజన్యరావు.

మళ్ళీ అతను తనని తన్నకుండా, త్వరత్వరగా ఆలోచించిన సూరిగాడు, "డిమానేష్టెగారి బార్య అమ్మగారున్నప్పుడువస్తూంటారు కదండి" అన్నాడు.

"డిమాన్‌స్ట్రేటరు భార్య చెప్పిందంటావా? వెధవా చంపెయ్యగలను. నిన్న మీ అయ్య ఇవాళ ఆవిడ రేపు ఇంకోమాట అంటావ్ రాస్కెల్'' లేచి నిల్చున్నాడు పాంచజన్యరావు.

"నిజమండి ఆవిడే చెప్పంటారండి!"

చెయ్యెత్తాడు పాంచజన్యరావు.

"నేను ఇన్నానండి." అన్నాడు సూరిగాడు.

"ఏమిటి విన్నావు?" చెయ్యిదించి వాడిముఖంలోకి సూటిగా చూస్తూ అడిగాడు.

"మరండి మరేమోనండి" బుర్ర గోక్కున్నాడు సూరిగాడు.

"మరి! చెప్పు ఏమిటి చెప్పింది నువ్వేమిటి విన్నావు"

"మరిసిపోయానండి"

సూరిగాడి చెంప ఛళ్లుమంది.

చెంపకి చెయ్యి చేర్చుకుని "మీరు తాగుతారనండి" అన్నాడు సూరిగాడు.

"వెళ్లు కాఫీ పెట్టు" అన్నాడు పాంచజన్యరావు ఆజ్ఞాపిస్తూన్నట్టు.

టీ కాచాడుగాని వాడికేదో భయంగా పాంచజన్యరావు యముడిలా అనిపిస్తున్నాడు.

"వెధవా పంచదార వెయ్యలేదు" అన్నాడు పాంచజన్యరావు.

చెమ్చా పంచదారతీసి అతనికప్పులో

కలిపే సూరిగాణ్ణి మరోపద్ధతిలో అడిగాడు పాంచజన్యరావు. "ఒరె సూరీ. నిజం చెప్పావంటే నీకు పదిరూపాయ లిస్తాను. నువు అమ్మగారికి చెప్పినా ఫర్వాలేదు. సిన్నేమీ అనను. నీకింకా కొత్త నిక్కరు చొక్కా సూట్లు పిల్లలకు కుట్టించాం చూశావా? ఓ జత ఇప్పిస్తాను". అడిగాడు అనునయంగా.

"నే నెప్పుడూ నిజమే చెబుతానండి అన్న లబద్ధాలాడితే మా అమ్మే వప్పుకో దండి" అన్నాడు సూరిగాడు.

"అవును నిజమే చెప్పు. మీ అయ్యకి డిమాన్ స్టేటరు భార్యా, నువ్వా, ఎవరు చెప్పారు?"

"గుమస్తా గుర్నాదంగారి బార్యండి"

"ఏమిటి చెప్పింది! ఎప్పుడు మా ఇంటికి వచ్చింది"

"మొన్నండి. మరండి మరండి...."

"మరి?''

"మీరు తాగుతారు, పేకాడతారు, గుడ్లు అయ్యా బెడ్డులో ముంచి తినేత్తారు. మరి మరి వరాల్ని మీరుంచుకున్నారంట. అది రంగు రంగుల కోకలయ్యి కొనుక్కుం టున్నదంట"

"ఇవన్నీ ఎవరన్నారు?"అసహనంగా అడిగాడు పాంచజన్యరావు.

"అందరనుకుంటున్నారండి"

''అమ్మగారితో చెప్పిందెవరు?''

"గుర్నాదంగారి బార్యే అయ్యుంట దండి ఆవిడే అందరితో తగువులాడతా ఉంటుందండి".

వాడి జవాబులకి ఇంక నిజం వాడి నుంచి రాబట్టలేననుకున్న పాంచజన్య రావు మీ అయ్యకి చెబుతానుండు నీ పని అని ఊరుకున్నాడు.

సూరిగాడు వంటచేస్తూ దారాలమ్మ తల్లికి మొక్కుకున్నాడు. ''ఈ అయ్య గారికి నెల తిరిగేసరికి ట్రాన్సవరు అయి పోతే నీకు కొబ్బరికాయ కొడతాను. మళ్ళీ అమ్మగారు ఈ ఊరు రాకూడదు. తప్పక నా కోరిక తీర్చు తల్లీ" అని.

ఆరాత్రి సూరిగాడికి వళ్లు తెలియని జ్వరం వచ్చింది. జ్వరంతో కలవరిం చాడు. "నేనేటీ అమ్మగారికి సెప్పలేదు కొట్టకండయ్యగారూ!" అని.

రాజన్న కనుబొమ్మలు ముడిపడ్డాయి. రాజన్న మంచిగా ఉంటే ఎంత మంచి మనిషో ఎవరితోటన్నా విరోధమొచ్చిం దంటే అతనంత చెడ్డవాడు మరొక డుండడు.

మర్నాడు ఉదయం రాజన్న వెళ్లాడు పాంచజన్యరావింటికి. "మాఓడికి జొర ఒచ్చిందండి." అని చెప్పి "అడిమీదే మన్నా చెయ్యిచేసుకున్నారేంటండి?" అడి గాడు పాంచజన్యరావుని.

రాజన్న ముఖం అతను తనవైపు చూసే నిర్లక్ష్యమైన చూపులు అతని వైఖరీ ఒకేసారిగా మారిపోవడంతో పాంచజన్యరావు రాజన్న తన నేమల్లరి పెడతాడో అనీ భయపడి మళ్ళీ సర్దుకుని "లేదోయ్ వాణ్ణెందుకు కొడతానూ! జ్వరమా! డాక్టరికి చూపించావా? డబ్బు లేమన్నా కావాలేమిటి?" అడిగాడు.

"ఓ ఏబయ్యివ్వించండి" అన్నాడు రాజన్న మీసాలచాటున నవ్వుకుంటూ.

"పాతికరూపాయలున్నాయి తీసుకో" అని రెండు పదులు ఒక ఐదుకాగితాలు ఇచ్చాడు పాంచజన్యరావు. రాజన్న అప్పుని దర్జాగా అడిగి తీసుకుపోవటమే కాని ఎప్పుడూ తిరిగి ఇచ్చినపాపాన పోలేదు. వాళ్ళిద్దరిమధ్యా ఉన్న మొహమాటమది. గట్టిగా డబ్బు యిచ్చి బాకీ తీర్చు అని అడగలేడు పాంచజన్యరావు.

నూరిగాడికి జ్వరం తగ్గటానికి నాలుగు రోజులు పట్టింది.

నెల తిరిగేసరికి పాంచజన్యరావుకి ట్రాన్స్ఫరయిపోయింది.

"అయ్యా కొబ్బరికాయ కొంటాను డబ్బులియ్యవా?" అడిగాడు నూరిగాడు.
"ఎందుకు?" అడిగాడు రాజన్న

"దారాలమ్మకి కొట్టాల" అన్నాడు నూరిగాడు.

'జ్వరంలో మొక్కుకున్నాడుకావాల' స్వగతంలో అనుకుని రెండు రూపాయల కాయితం నూరిగాడికిచ్చాడు రాజన్న.

మేనేజరుకి సెండాఫ్‌పార్టీ యిచ్చిన రోజు గుసగుసలాడుకున్నారు ఆఫీసు స్టాఫ్ బావమరిది కావాలని చేయించాడీ ట్రాన్స్ఫరు, ఇతని కృష్ణలీలలు తెలిసుంటాయని.

కొబ్బరికాయ కొని దారాలమ్మ గుడివైపు నడిచాడు నూరిగాడు. ★

సీరియల్

సౌభాగ్యలత

అరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవీ రామశాస్త్రి

(జరిగినకథ)

కట్నం గొడవల్లో పెళ్ళిపెద్దలు సతమతమవుతూవుంటే తనకలల్లో తాను తేలిపోతున్న శశిని అసహ్యించుకున్నాడు శ్రీమంత్.

రఘురామయ్య తన ఆస్తినంతా రాజభూషణానికి ధారాదత్తం చేశాడు. పెళ్ళి నిరాటంకంగా జరిగింది. శశికి సాయం వెళ్ళడానికి నిరాకరించింది వకుళ.

– ఇక చదవండి –

"ఏంకావాలి వకుళా?"

"నువ్వు సుఖంగా వుండడం కావాలి అక్కా నాకు." అంటూన్న వకుళ గళం పూడుకు పోయింది.

శశి విస్మయంగా చూచింది.

"బావగారితో జాగ్రత్తగా మసులుకో అక్కా! తొందరపడి ఎప్పుడూ మాట్లాడకు."

అతి సంతోషంగా వున్న శశికి ప్రస్తుతం వకుళపై కినుకా అలుసూ లేవు.

"ఓహ్! అతడెవరు-పరాయివాడా? నాస్నేహితుడేగా?" తేలికగా అనేసింది.

"స్నేహితుడు-యిదివరలో! కానీ యిప్పుడు భర్త! అదీగాక అత్తా మామా, బావగార్లూ, తోడికోడళ్లూ అందరూ వున్న ఉమ్మడి కుటుంబం. చాలా మెలుకువగా వుండాలి నువ్వు!"

"పోవే, మరీ మురనావసానిలా మాట్లాడుతున్నావు! నా భర్త నావాడు!" గర్వంగా అన్నది శశి.

"అదే అదే కావాలి. ఎప్పుడూ అతను నీవాడిగా నీవు అతడిలో అర్ధభాగంగా హాయిగా ఏతేడాలూ లేకుండా వుండాలి. మనయిద్దరి సంసారాలూ సుఖశాంతులతో వుంటేనే నాన్నగారికి నిశ్చింత అక్కా!"

అంతలో మహేష్ అక్కడకు వచ్చాడు.

వకుళను చూపుతూ శశి "మహేష్ మా చెల్లి ఏమంటుందో చూడు! నీతో నేను జాగ్రత్తగా అణకువగా మెలగాలట. పోట్లాడకూడదట!"

మహేష్ వదనం ఎప్పుడూ గర్వంగా, అతిశయంగా కన్పిస్తుంది, కానీ శశి మాటలు వింటూనే ఇపుడు ఆముఖంలో రంగులు త్వరత్వరగా మారి సౌమ్యతస్థానం పొందింది. వకుళ కెన గౌరవంగా చూదాడు.

"ఛ! అలా అనలేదుకానీ....బావగారూ అక్క ఎదుటే చెప్తున్నాను. అక్క కొంచెం కోపం, తొందరపాటూ కలది, అందుకే అలాచెప్పాను మిమ్మల్ని ఎదిరించ వద్దని".

"థాంక్స్! మీరూ వస్తున్నారా మాతో?"

"లేదండి, ఈ హడావుడి తగ్గాక ప్రశాంతంగా వుంటుంది కదా? అప్పుడొస్తాను. మరి....మీరూ వస్తారుగా మాయింటికి!"

"ష్యూర్! వేరే అడగాలా?"

"వెళ్తున్నాను అక్కా, బావగారూ-మిమ్మల్ని కూడా రిక్వెస్ట్ చేస్తున్నా. అక్కతో కొంచం మీరు సర్దుకుపోవాలి. ఇదివరకు మీరు స్నేహితులు; ఇప్పుడు భార్యాభర్తలు! మీ రిద్దరూ ఒకరికొకరు స్నేహితులందర్నీ మించిన స్నేహితులుగా-ఆత్మీయులుగా కలకాలం సుఖంగా వుండాలి."

మహేష్ మతిపోయినట్లు చూసాడు. శశి నవ్వివూరుకుంది.

అంతవరకూ గుప్పెటలోవున్న చిన్న పెట్టె తెరచి శశికి యిచ్చింది.

"ఈ చిన్న కానుక - ఉంగరం బావగారి వేలికి తొడుగు అక్కా నువ్వు."

శశి నిర్లక్ష్యంగా చూచింది. ఆ చిన్న బహుమానాన్ని.

కాని మహేష్ ప్రేమగా అందుకుని చిటికెన వ్రేలికి పెట్టుకున్నాడు.

"ఎందుకింత శ్రమపడ్డారు ? మీ అభినందనలే చాలు మాకు!" అతడి స్వరం అతి మార్దవంగా వున్నది. చిన్నగా నవ్వింది వకుళ.

"నేను మీ మఱదలిని బావగారూ, నన్ను మీరు "మీరు" అని మన్నించ నవసరం లేదు, వెళ్తానమ్మా! విష్యూ గుడ్ లక్!"

ఆశ్చర్యంతో నిలచి పోయిన మహేష్ ఆలోచనలు ఎక్కడో వున్నాయి!

"మీ చెల్లెలి స్వభావం—నీకు చాలా విరుద్ధ మనుకుంటాను?" అన్నాడు భార్యతో.

"ఆఁ!. అందుకే ఆ శ్రీమంత్‌కూ దీనికీ జోడీ కుదిరింది, ఇద్దరూ ఒకళ్ళకొకళ్ళు తీసిపోరు వెర్రి ఆదర్శాలలో!"

తమ యింటికి తిరిగి వచ్చిన వకుళ శ్రీమంత్ నిరాసక్తిగా కూర్చుని వుండడం గమనించింది.

నెమ్మదిగా వచ్చి అతని ప్రక్కన నిలబడింది.

చాలా సేపటికి మాట్లాడాడు శ్రీమంత్,

"నేనక్కడ వుండలేక పోయాను వకుళా. నువ్వు కూడా వచ్చేశా వేమిటి? వెళ్ళు!"

వకుళ మాట్లాడ లేదు.

"వెళ్ళు వకుళా! అందరూ ఏమనుకుంటారు? బాగుండదు. వెళ్ళు."

అప్పటికీ వకుళ మాట్లాడలేదు.

"నేను అక్కడ వుండలేక పోయాను. నేనక్కడ వున్నా లేకపోయినా తేడా వుండదు, నువ్వు వుండాలి, వెళ్ళి భోజనాలయ్యాక మీ అక్కా వాళ్ళూ వెళ్ళాక రా."

"భోజనం చేయకపోయినా కడుపు నిండింది కదా!" వకుళ మాటలు విని ఆమె వైపు చూచాడు శ్రీమంత్. "వకుళా!" అన్నాడు ఆమె వదనంలోని గాలి వానలను చదువుతూ.

"ఏమిటి? ఎవరైనా ఏమైనా అన్నారా?" అన్నాడు ఆత్రంగా,

"లేదు"

"మరి?"

"....................."

"వకుళా! నాకు తెల్సు. వాళ్లు ఆస్తి అంతా వ్రాయించుకున్నారని నీ ఆరాటం. కానీ అందరి ఎదుటా నీవు అంత తేలికగా సంతకాలు చేసేసి, వాళ్ళ ఐశ్వర్యాలను తృణప్రాయంగా తీసి పారవేయడం-నాకెంత గర్వం కలిగించిందో తెలుసా?"

"వాళ్లు నీ సంతకం కూడా కావాలంటే సహించలేక కొంచం వేడిగా మాట్లాడవలసి వచ్చింది శ్రీమంత్."


"ఏంజేస్తాం? ఇంక దాన్ని గురించి మరచిపో. వెళ్ళు. అక్కడ నువ్వు లేకుంటే ఎలాగ?"

"అవసరం లేదు. అమ్మలక్కల అవాకులూ చవాకులూ వినవలసిన అగత్యం లేదు. అమ్మకు నేనున్నానో చచ్చానో అనే అజకూడాలేదు!"

"వకుళా! ఏమిటామాటలు?" సున్నితంగా ఆమెను వారించుతూ పెదవులపై చేయి వుంచిన శ్రీమంత్ కలవరపాటుతో చూచాడు.

"అబ్బ! చాలా జ్వరంగా ఉన్నదే! ఎప్పట్నుంచీ?" నుదుటిపై చేయి వుంచి చూస్తూ అన్నాడు.

"ఫర్వాలేదు, జ్వరం అదేపోతుంది. పరువు పోకూడదు. ఇక, ఈనాటినుండీ ఇది మహేష్ ఇల్లు. వాళ్ళచేత 'పో'మ్మనిపించుకోక ముందే మనకు మరో ఇల్లు చూడు శ్రీమంత్. అంతవరకూ నాకు మనశ్శాంతి వుండదు."



అంటూనే వెళ్ళి పక్కమీద వాలిపోయింది.

శ్రీమంత్ చలించిపోయాడు.

వెళ్ళి వకుళదగ్గరనే కూర్చుని నుదురూ చేతులూ పట్టి చూశాడు. ఏ నూట నాలుగో వుండేట్టు వున్నది వేడి. అంతవరకూ ఎలా నిగ్రహించుకుని నిబ్బరంగా తిరిగిందో ఆమెకే తెలియాలి. ఒళ్ళెరుగకుండా పడివున్నదిప్పుడు.

"వకుళా! డాక్టర్ని తీసుకురానా?"

రెండుసార్లు అడిగినా ప్రయోజనం లేకపోయింది.

అల్మైరాలో ఎప్పుడూ కొన్ని మందులను సిద్ధంగా వుంచేవాడు కోటయ్య. వకుళ కూడా ఆ అలవాటునే అవలంబించింది.

ఆ మందులలోనుండి రెండు మాత్రలు తెచ్చి వకుళను లేపితే ఆమె లేవలేదు.

బలవంతంగా తానే లేవదీసి తనకు ఆనించి కూర్చుండజేసి ఆ మాత్రలను మింగించాడు.

"ఏమిటి? మందులా ?" ఆ వివశస్థితిలోనే అడిగింది. కనులు మూతపడిపోతూండగా.

"ఔను. కాస్సేపటిలో తగ్గిపోతుంది పడుకో." తిరిగి సున్నితంగా ఆమెను శయ్యపై పరుండజేసి దుప్పటి కప్పుతూండగా కనులు మూసుకునే అన్నది.

"ఇల్లు ...మరో ఇల్లు వెదుకుతావు కదూ శ్రీమంత్?"

అంతలోనే మగతలోనికి జారిపోయింది.

బాధగా నవ్వుకున్నాడు శ్రీమంత్.

తలనిమురుతూ ఆమెచెంతనే కూర్చుని, తదేకంగా ఆ ముఖంలోనికిచూస్తూన్న

అతడిలో ఎన్నో ఆలోచనలు....

ఈమె తనకంటె ఆత్మాభిమాని!

ఎంతటి అభిమానో అంత అణకువ!

అమాయకురాలే కానీ అవసర విజ్ఞతకు లోటులేదు.

అన్నిటినీ మించి అందమైన హృదయం.

ఆ హృదయం నిండుగా ప్రేమే కానీ ద్వేషం, ఈర్ష్య లేనేలేవు.

"మరో యిల్లు చూస్తావుకదూ శ్రీమంత్?"

జ్వర తీవ్రతలో కలవరించ సాగింది వకుళ.

"మనం మరో యింటికి వెళ్తాం. మరి నాన్నగారు? అమ్మనూ నాన్నగారినీ కూడ వాళ్లు వెళ్ళిపొమ్మంటారేమో?"

ఇప్పుడర్థమైంది శ్రీమంత్‌కు వకుళ జ్వరానికి కారణం, ఆమె మానసికంగా చాలా మధన పడుతోంది. ఆమె వ్యథ స్వవిషయికమైనది కాదు. తన చుట్టూ వున్నవారి గురించి ఆ భయం.

"అక్క జీవితం యిక సుఖంగా వుంటుందా?"

అటునుండి యిటు వత్తిగిలుతూ ఒరిగింది.

"నీ జీవితం మాత్రం యిక సుఖమయం ఔతుంది వకుళా. నీ విలువనూ, ఔన్నత్యాన్ని గుర్తించలేక పోయాను నేను."

తనలోతాను అనుకుంటున్నట్టుగా అంటూ వకుళ నుదిటిపై పడ తూన్న ముంగురులను సవరించి ఆమెతలను తన వడిలోనికి తీసుకుని నుదుటిపై చన్నీటిలో ముంచిన పట్టీలు మార్చసాగాడు.

తెల్లవారి తొమ్మిది గంటలవేళ విశ్వేశ్వరికీ రఘురామయ్యకూ వీరి ఆరా కలిగింది.

"అదేమిటీ? వకుళ కేమైంది?" అంటూ వచ్చిన రఘురామయ్య దంపతులను చూచిన శ్రీమంత్‌కు తెలిసింది తాను ఎంత సేపుగా అక్కడ కూర్చుని వున్నాడో!

"జ్వరం" అన్నాడు క్లుప్తంగా, "ఇప్పుడు కాస్త నెమ్మదించింది."

"ఎక్కడా? చాలావుంది." విశ్వేశ్వరి వకుళ నుదురూ చెంపలూ పట్టి చూస్తూ అన్నది. "ఏమిటి నాటువైద్యం? మీరు డాక్టరుకు ఫోను చేయండి." అన్నది భర్తతో. "నాకు అవతల చాలా పనుంది మరి వెళ్తున్నా."

"జాగ్రత్త!" అన్నది శ్రీమంత్‌ను.

"నాకేం పరవాలేదమ్మా!" వకుళ నెమ్మదిగా కనులు విప్పుతూ అన్నది. శ్రీమంత్‌కు కర్తవ్యం ఎవరూ చెప్పక్కరలేదు. నువ్వు వెళ్ళి పనులు చూచుకో. అక్క వెళ్ళిందా?"

"ఇప్పుడే పంపిస్తున్నాం, నీకోసం చూస్తే కన్పించక యిలా రావలని వచ్చింది. వెళ్తున్నా."

నిష్క్రమిస్తున్న తల్లినీ తండ్రినీ చూస్తూన్న వకుళ పెదవులపై నీరస హాసం నిలిచింది.

అతి ప్రయత్నంపై లేచి కూర్చోవడానికి ప్రయత్నించిన వకుళను వారించి, పరుండ జేస్తూ అడిగాడు శ్రీమంత్!

"ఎలా వుంది -లేవకు''

"బాగానే వుంటుంది సాయంత్రానికి. లేవనీ శ్రీమంత్ నన్ను. రాత్రినుండీ ఇలాగే వున్నావా? కాళ్ళు నొప్పిపెట్టటం లేదూ?''

"ఫర్వాలేదు కానీ నువ్వు త్వరగా జర్వం తగ్గించుకొని స్వస్థత చిక్కించుకోవాలి."

తన చెవిలో చెప్పతూన్న శ్రీమంత్ చేతులు తన చుట్టూ అల్లు కోవడం గమనించిన వకుళ ఉక్కిరి బిక్కిరైంది

ఈ అనుభూతి ఆమెకు క్రొత్త. శ్రీమంత్ కనులలోని ఆ అపూర్వ భావ సందేశం కూడా క్రొత్తగానే వున్నది.

"ఏం మాట్లాడవేం?" అని రెట్టించుతూన్న శ్రీమంత్ హస్తాలు మరింత బిగుసు కుంటున్నాయి.

''ఎందుకు?"

"మనం హనీమూన్‌కు ఎటైనా వెళ్ళాలి!"

అతిమధురంగా విన్పించిందతడి గళం. కానీ వకుళ నమ్మనట్లు చూచింది.

''ఏం అలా చూస్తావు?'' కొంటెగా అడిగాడు.

''ఇది కలా నిజమా అని!"

"నిజం వకుళా-నిజం."

"ఎన్నాళ్ళకు నీకు నాపై అనుగ్రహం కలిగింది!"

"కాదు. ఇన్నాళ్ళకు నా కనులు విప్పి నా ఒడిలోని రత్నం విలువ తెలుసుకున్నాను. నా కనులకు అడ్డుగా నిలచిన బండరాయి తొలగిపోయింది." అన్నాడు వకుళ చెక్కిళ్ళపై జాలువారుతూన్న ఆనంద భాష్పాల నొత్తుతూ.


35

బయటినుండి వచ్చి కోటుతీసి అందించుతూన్న మహేష్ వైపు విస్మయంగా-కొంత చీకాకుగా చూచింది శశిరేఖ.

"ఏం? ఇస్తున్న వస్తువు కన్పించడం లేదా?" కోపంగా కోటును మంచం మీదకు గిరవాటువేసి బూటు తీయకుండానే అలసిపోయినట్టు మంచంమీద వాలిపోయాడు.

ప్రమాన్పడి నిలచిన శశి కొన్ని క్షణాలకు తేరుకుని అడిగింది.

"నువ్వు ఇంటినుండి వెళ్ళి ఇది నాల్గవరోజు. ఎక్కడకు వెళ్ళావు?"



వింటూనే చివాలున లేచి కూర్చున్న మహేష్ మహోగ్రత ఉట్టిపడుతూండగా అన్నాడు!

"అటువంటి ప్రశ్న ఈ యింట యింతవరకూ ఏ ఆడదీ అడగలేదు-అడగరాదు! మగవాడు లక్షపనులమీద తిరుగుతాడు."

"మహేష్!"

పెదవులు కదిలాయేకానీ శశి మాటల శబ్దం బయటికి విన్పించలేదు.

దిగ్భ్రమతో నిలిచిపోయింది భర్త నేచూస్తూ.

"ఏం అలా శిలావిగ్రహానివై పోయావు? నాభోజనం ఏర్పాటేమైనా చేస్తావా?"

శశి కంఠం దుఃఖంతో పూడుకుపోయింది.

"పెళ్ళి అయ్యి భాగ్య యింటికి వచ్చిన మొదటిరాత్రే నీవు వెళ్ళిపోయావు. అనేక పనులుంటాయని చెప్తున్నావు! ఇక నేనేమనాలి?"

"ఏమీ అననవసరంలేదు. మనకి మొదటిరోజు జరిగి చాలాకాలమైంది. పెళ్ళి మాత్రమే ఇప్పుడైంది. చాలారోజులుగా నీముచ్చట్లూ ముద్దుమురిపాలూ చాలా తీర్చాను! నీవేం కొత్త పెళ్ళికూతురివి కాదు! పోయి భోజనం పంపించు."

లజ్జాభారంతో శశిరేఖ వదనం భూమి లోనికి క్రుంగింది. దుమికి వస్తూన్న అశ్రు స్రవంతిని ప్రయత్నంతో ఆపింది.

"నన్ను ఈ యింటికి తీసుకొస్తూనే నీవు వెళ్ళిపోయావు. నాకు బయట అడుగిడడానికే భయంగా వున్నది. నాకెవరితోనూ పరిచయం లేదు. వంటగది ఎక్కడో కూడా తెలియదు. నాభోజనం రోజూ యిక్కడికే వస్తోంది."

"అహ్హాహ్హా! అహ్హాహ్హా!"

విరగబడి నవ్వాడు మహేష్.

"నీకు అందరినీపరిచయం చేయాలా? వాటే సిల్లీ థింగ్! నువ్వేవెళ్ళి అందరితో మాట్లాడి కలుపుగోలుగా ఉండాలి. మా వదిన లందరూ చాలా గొప్ప కుటుంబాల నుండి వచ్చినవాళ్లు! తెలుసా!"

"అయితే?"

"వారే ఎప్పుడూ మా ఎదుట తల ఎత్తి ఏమీ ప్రశ్నించరు" వారి శుశ్రూష చేసి ఈ యింటి కోడలి లక్షణాలు సంతరించుకో! మాతల్లిగారు ఒక జమీందారు కూతురు. అయినా మానాన్నగారిని ఎదుట నిలచి ఏమీ అడగరు ఈ నాటికీ. ఈ యింటి ఆడదానికీ కొన్ని ప్రత్యేక హద్దులున్నాయి!"

నిర్వేరపాటుతో నిలచిన శశిని తీక్షణంగా చూస్తూన్న మహేష్ ఉపన్యాసం సాగిపోతూనే వున్నది!

"ఈ యింట కూతుండ్రు, కోడళ్ళూ- అందరి కంటె చిన్న దానవు నువ్వు. వయస్సులోనే కాదు- అన్ని విధాలా అందరి కంటె నువ్వు చిన్న దానవు. అందు వల్లనే అందరికీ అణగి మణగి వుండాలి!"

మరి విని భరించగల ఓరిమి లేని శశిరేఖ త్వర త్వరగా బయటకు నడిచింది.

కానీ బయట అందరి చూపులనూ ఎదుర్కొనగల ధైర్యం కూడా లేక ఒక నౌకరుకు ఆ పనిని పురమాయించి మరలా గదిలోనికి వచ్చింది.

ఎవరితోనో ఫోనులో మాట్లాడుతూన్న మహేష్ భార్యను చూడగానే మాటలు ఆపివేశాడు. విసుగ్గా రిసీవర్‌ను యథాస్థానంలో వుంచేశాడు.

"ఏదీ భోజనం?"

"వస్తోంది."

"ఓ! తమకు నామోషీయా మాకు భోజనం తేవటానికి?"


"మహేశ్! నీ నిజస్వరూపం ఇదా లేక హాస్యం చేస్తున్నావా? నాకేం అర్థంకావడంలేదు. నువ్వు నా కోసం పరితపించే-నా కోరికలన్నీ తీర్చే మహేష్‌వు మాత్రం కాదు! నే నెరిగిన నా స్నేహితుడవు ఎంత మాత్రమూ కాదు."

"ఔను. ఆ మహేష్‌ను కాను. నీ చుట్టూ తిరిగిన ఘట్టం ముగిసింది. ఇప్పుడు భార్యను అదుపాజ్ఞలలో వుంచి తన చుట్టూ త్రిప్పుకొనే భర్త అవతారం యిదే!"

ఇంత జరిగాక మిన్నకుండగల స్వభావం కాదు శశిరేఖది. అయినా తనకు తానే ఆశ్చర్యం చెందేట్లు మౌనం దాల్చింది.

"ఈ నాల్గురోజులుగా స్నేహితులతో కలసి బాగా త్రాగివుంటాడు. ఈ వేళలో మాటలకంటే మౌనమే మంచిది. నాల్గురోజులు పోయాక నా ఉద్యోగానికి నేను వెళ్ళిపోతాను. పూర్వంలాగే హాయిగా వుంటాం వేరు కాపురంలో" అని ఆశతో తల పోసింది శశిరేఖ.

కానీ మర్నాడు మాటలలో మహేశ్ ఆంతర్యం బయటపడింది.


కవితాగానం చేసే కళ్లకు...
ఐటెక్స్
చూపులనే మాటలుగా మార్చే ఐటెక్స్
అపురూప సౌందర్యంతో పొంగిపోయే
ఆకర్షించే అతివల కళ్లను, ఆనందంగా
శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు
EYETEX

"నేను లీవు పొడిగించాలా, డ్యూటీలో జాయినవ్వనా మహేష్?" అని అడిగింది.

"ఇంకా ఉద్యోగమేమిటి? నాన్సెన్స్."

కర్కశంగా ధ్వనించింది మహేష్ గొంతు.

"ఇవుడు నీవు సాధారణ రఘురామయ్య కూతురివి కాదు; రాజభూషణం గారి కోడలివి; కంట్రాక్టర్ మహేష్ భార్యవు!"

అభిమానంగా తలెత్తింది శశిరేఖ.

"మామూలు రఘురామయ్యకాదు - రఘురామయ్యగారు! ఆయనకూడా వున్నతులే!"

"అహహహహా!"

బద్ధకంగా ఇంకా పడుకునే వున్న అతడు పొరలి పొరలి నవ్వాడు వికటంగా.

"ఏమిటా హేళన!" అని అడుగుతూ, డ్రెస్సింగ్ టేబుల్ వద్ద అలంకరించుకుంటూన్న శశిరేఖ చివాలున యిటుతిరిగింది.

"మహేష్ లేచి కూర్చున్నాడు."

"మామూలువాడు కాదూ? కూతురి పెండ్లిచేసి కట్టు గుడ్డలతో నిలబడినవాడు మామూలు వాడు కాదూ?"

"ఆయన మామూలువారే అయితే మీకు అంత ఆస్థి ఎలా ఇవ్వగలిగాడు."

"హుం. మేమూ చేశాం నలుగురు అక్కచెల్లెండ్ర వివాహాలు! కానీ ఇలా దేవిరింవుగా కాదు; మా ఐశ్వర్యాలు యింకా వృద్ధిపొందాయే కానీ తరగలేదు."

నిర్విణ్ణ అయింది శశిరేఖ

అతడు లేచి బాత్‌రూం లోనికి నడుస్తూ అన్నాడు!

"రాజీనామా కాగితం నా జేబులో వుంది చూడు, తీసి సంతకం చేసియ్యి."

అతడు తిరిగి వచ్చేటప్పటికి కూడ శశిరేఖ కదలలేదు. కూర్చున్నతావుననే వున్నది.

"ఏమిటి అలా కూర్చున్నావు?" అతి మామూలుగా.


కోపం తన్నుకు వస్తూన్న శశిరేఖ మాట్లాడలేదు.

"ఇదిగో వీటిలో ఎక్కడో వుంటుంది చూడు!" హేంగరీన వున్న షర్ట్‌జేబులోని కాగితాల దొంతి శశిరేఖ వద్దకు విసిరాడు. ఆమెవాటిని అందుకోలేదు అవన్నీ చెల్లా చెదురుగా క్రింద తివాచిపై పడ్డాయి. అందులో ఒక యువతి ఫోటో సరిగ్గా శశిరేఖ పాదాలవద్ద పడింది,

అదరిపడి చూచింది శశిరేఖ.

ఆ ఛాయ చిత్రంలోని వ్యక్తి అందంగానే వున్నది. కానీ ఏదో అల్పత్వం, చవకబారుతనం కొట్టవచ్చినట్లు కన్పిస్తోన్నాయి.

"ఎవరిదా ఫోటో? నీ జేబులో వున్నదేమిటి?"



"ఊం! అటువంటివేగా అడగరాదన్నాను? అయినా, ఈసారికి చెప్తానులే, నీస్థానే ఆ స్కూల్లో క్రొత్తగా నియమింపబడిన అమ్మాయి! ఆ స్కూలు ఎవరిదో కాదు. మాదే! అనగా మా ఫ్రెండుది! అందుకే నీకు ఉద్యోగం అంత తేలికగా వేయించడం, అంతకంటె తేలికగా తీసివేయడమూ జరిగాయి"

"అయితే అలా ఉద్యోగం ఇచ్చిన ప్రతి ఒకతె ఫోటో నీజేబులో ఎందుకు?"

"ఫోటో? జేబులో?" వికటహాసం చేశాడు మహేష్. "జేబులో ఫోటో ఏం ఖర్మ-ప్రక్కనే పడివుంటారు రాత్రింబవళ్ళు మేము పొమ్మనేవరకూ!"

భగభగ మండుతూన్న హృదయంతో నిప్పులుచెరిగే నేత్రాలతో లేచి నిలబడింది శశిరేఖ. ఆ ఫోటోను చింపి చింపి ముక్కలుచేసి పారవేసింది.

హేళనా నిర్లక్ష్యాలు చిందించే చిరుహాసం నిలచింది మహేష్ పెదవులపై.

"ఆ పిల్ల ఎక్కడుందో చెబిచే వెళ్ళి సిగపట్లలోనికి దిగుతావా?"

"కాదు, ముక్కముక్కలు చేసి పారేస్తాను దాని బొమ్మను ముక్కలుచేసినట్లే. నీ అసలు స్వరూపం యిదన్నమాట ? ఎందుకింత మోసంచేశావు నన్ను?"

"మోసమా ? అంతఖర్మనాకేం ? కాకుంటే చెంతకు వచ్చిన ఎవ్వర్నీ కాదనని నరన సహృదయాలు మాకున్నాయి."

"ఛీ. సిగ్గులేదూ?"

"అహ్హహ్హహ్హహ్హ! ఆలోచించు! సిగ్గువుంటే శ్రీమంత్‌ను కాదని నా కోసం ఎగబడ్తావా ? చూట్టూ తిరుగుతున్నావు గనుక సరే అనుకున్నాను. నీకంటే ముందే నాకు అయిదారుగురాడవాళ్ళు తెలుసు. కాకుంటే-పెళ్ళివరకూ మాత్రం నువ్వేవచ్చావు! కానీ మా సరసత మాత్రం నీతోనే ఆగిపోదు! అలా జరిగితే అది మా వంశానికే

అవమానం! మా ఆశ్రయంలో ఎందరికో ఆశ్రయం, అవలంబనా వుంటాయి! అదే మాకు ఆనందం, అందం!"

తారాజువ్వలా లేచింది శశిరేఖ.

"సరే. భార్యను బానిసలా ఆటవస్తువులా చూచే నీతో నాకు పొసగదు." ఖండితంగా అన్నది.

మహేష్ వదనం కఠినంగా మారిపోయింది.

"ఈ సినిమా సంభాషణలూ, చిలకపలుకులూ నాకూ పొసగవు, నా భార్యకు కొన్ని నైతిక విలువలు వుండాలని ఒక సమర్థుడైన పురుషునిగా నేను ఆశిస్తాను."

"నైతిక విలువలా?" నాగినిలా లేచింది శశిరేఖ.

"తెలిసే మాట్లాడుతున్నావా మహేష్? నాకు నీతి లేదనడానికి నీకు నోరెలా వచ్చింది?"

"ఏం? వున్నదనుకుంటున్నావా"

"ఔనులే. ఎవతెవతె ఫోటోలో జేబున పెట్టుకు తిరిగేవాడివీ, పెండ్లి మర్నాడే మాయమై ఎక్కడెక్కడో తిరిగి వచ్చిన వాడివీ—— నీకంటి పొరలు నన్ను నీతి దూరురాలిగా కన్పింప జేస్తున్నాయి!"

"పెండ్లి మర్నాడే మాయం కాలేదు, పెండ్లి అయినందుకు నాకున్న స్నేహితులకూ పరిచయస్థులకూ పార్టీలు యిస్తున్నాను, అందుకుంటున్నాను!"

"ఒంటరిగా? నవ వధువును యింట వదలి పార్టీలు అందుకుంటున్నాననడానికి సిగ్గు లేదూ?"

"సిగ్గుగానే వున్నది. కానీ అక్కడ ఎవరైనా ఈమె శ్రీమంత్‌తో తిరిగేది కదా లోగడ!" అని అడిగాడనుకో, అందుకు ఇంకా ఎక్కువ సిగ్గు పడాలి కదా? శ్రీమంత్‌ను వదలి నా ఆకర్షణలో పడినట్లే, నాకంటే ధనవంతుడు కన్పిస్తే నీమనను మటలా చలించదని నమ్మక మేమిటి? నాస్నేహితులంతా పెద్ద పెద్ద కంట్రాక్టర్లూ అతి ఉన్నత పదవులలో వున్నవారూను!"

"ఛీ, ఫో, నాకండ్ల ఎదుటినుండి ఫో, నిన్ను చూస్తే నాకు అసహ్యం వేస్తోంది, నువ్వు....నువ్వు...."


ఆవేశంతో ఆమెకు మాటలు రావడం లేదు,

చేతికందిన పూలవేస్‌ను విసిరేసింది మహేష్‌పై, అతడు తప్పుకున్నాడు.

అది ఎదుటి నిలువుటద్దాన్ని తనతోపాటు భళ్ళున బ్రద్దలుకొట్టి నేలపాలైంది.

మహేష్ ఆవేశం తెచ్చుకోలేదు.

"ఏయ్ శశీ! ఇటువంటి అడవి పనులు మరెప్పుడూ చేయకు. ఈసారికి క్షమించుతున్నాను. నీ ఇష్టం–నా పద్ధతుల కనుగుణంగా నడుచుకుంటావో లేక నీ



దారి నువ్వు చూచుకుంటావో? కాని ఒకటి మరువకు, నీకు మరల పెండ్లి చేయగల శక్తి కాదుకదా—కనీసం పోషించగల అర్హత కూడా లేదిక నీతండ్రికి, అతడుంటున్నది కూడా నాయిలే!"

"నేను బయటికి పోతున్నాను. సాయంత్రం షాపింగ్‌కు వెళ్దాం. నాలుగ్గంటలకు రెడీగా వుండు! నీ కిష్టమైతేనే! బలవంతంలేదు. టాటా!"

బొమ్మవలె చలనరహితంగా నిలచిపోయింది శశిరేఖ.

ఆలోచించిన కొలదీ అయోమయంగా అంధకారంగా వున్నది.

వివాహమవ్వగానే యితడెందుకిలా మారిపోయాడు? ఎందుకిలా సాధిస్తున్నాడు! ....ఎంతపని జరిగింది! నిజమే అతడన్నది. తన తండ్రికి ఇప్పుడుఇల్లూ వాకిలి లేదు. వరాఋుంట వుంటున్నాడు! అల్లుని ఇంట వుంటున్నారు తన తల్లీ తండ్రీ! వారు నిర్ధనులు! తాను ధన సంపదల వ్యామోహంలో పడి పుట్టింటినే తుడిచిపెట్టింది. మహేష్ మైకంలోపడి మంచిచెడులనే మఱచింది. ఇప్పుడేమిటి కర్తవ్యం? పుట్టింటికి వెళ్ళిపోతే? వెళ్ళిన తర్వాత? తలిదండ్రులేమంటారు?

"ఆ ఆలోచన తర్వాత. ముందు వెళ్ళిపోతాను,"

అన్నీ సర్దుకో సాగంది.

గంట గడచింది.

"అమ్మా, ఎవరో వచ్చారు మీ కోసం."

నౌకరు వచ్చి చెప్పాడు.

"ఎవరు?"

"ఎవరో అమ్మాయి! పేరు వకుళ అట, మీచెల్లెలి నంటోంది కానీ నమ్మకం కుదరడం లేదు."

అంత పలుకూ భర్తపై వెళ్ళ గ్రక్కలేని కోపమంతా ఇపుడు నౌకరుపై కురిపించింది శశి రేఖ.

"నోర్ముయ్యరా, నౌకరుగాడి కెంత తల పొగరు! ఆవిడ మాచెల్లెలినని చెప్తోంటే మధ్యన నీవేథవ నమ్మకమేమవసరం? లోపలికి తీసుకురాలేవూ?"

అంటూ తానే గబ గబ బయటకు నడచింది. గుమ్మానికి ప్రక్కగా నిలబడి వున్న అత్తగారిని అక్కడ చూచి ఖంగారుగా నిలబడిపోయింది.

నౌకరును లోపలకు పంపి ఆమె అక్కడ నిలబడిందన్నమాట!

"చూడు శశీ! ఎవరో ఆ వచ్చిన వాళ్ళు-అడ్డమైన వాళ్ళనూ లోనికి తీసుకు రాకు. అక్కడే ముందు హాల్లో మాట్లాడి పంపించివేయి!"

రోషంగా జవాబిచ్చింది శశి! "అడ్డమైనవాళ్ళుకాదు, నాచెల్లెలు, నాయింటికి వచ్చింది!"

అత్తగారు అపర కాళిలా ఆపాద మస్తకం ఓతీవ్ర తీక్షణం పారేసింది.

"కొత్తగా నాగరికతలేని నాటు దానిలా వున్నావేమిటి? ఈయింటికి ఓపద్ధతి వుంది. నామాట కాదని ఇక్కడెవరూ బ్రతకలేదు. నామాట రాజ శాసనం. అందుకు కట్టుబడితేనే ఇక్కడ వుంటావు! జాగ్రత్త! నీ ఇల్లుకాదు! నీవిక్కడ కాం రానికి వచ్చావు అంతే!"

"కాదు నాయిల్లు- మనిల్లు. ఒకనాడు మీరు వచ్చినట్లే నేనూ ఈనాడు వచ్చాను. నామాట కూడా రాజ శాసనమే నేనున్న చోట."

అనేసి విసురుగా మేడ దిగి క్రిందికి వెళ్ళింది శశిరేఖ.

పోర్టికోలో నిలబడి వున్నది వకుళ.

"మైగాడ్! నువ్వు ఆ అంతఃపురంలో నుండి ఇక్కడకు రావటానికి సరిగా ముప్పావు గంట పట్టింది అక్కా. కాళ్ళు పీకేస్తున్నాయి."

స్వచ్ఛంగా నవ్వుతూ మాట్లాడుతోన్న వకుళను పరిశీలనగా చూచింది శశిరేఖ. అంత సేపు నిలబెట్టినందుకు వకుళ వదనంలో ఎక్కడా కోప ఛాయలే లేవు!

"అలాగున్నావేమక్కా నిద్రలేనట్టూ, నీరసంగానూ? ఓ! మఱచే పోయాను. నీకు నిద్రెలా వుంటుందిలే!"

"చాల్లేగాని హాస్యాలు-దా-లోపలికి వెళ్దాం"

"ఇప్పుడు కాదక్కా. మరోసారి తీరికగా లోనికి వస్తాను అంతా చూడటానికి. సాయంత్రం ఊరు వెళుతున్నాం. పదిరోజులకు కానీ రాము. చెప్పిపోదామని వచ్చాను.

(సశేషం)

కొత్త పుస్తకంతో కొంతసేపు

షహీద్ భగత్ సింగ్

సంకలనం :
శ్రీ పోలవరపు శ్రీహరిరావు
వెల ; 7-50 పేజీలు 155 1/8 క్రౌన్
ప్రచురణ :
జయంతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్డు-విజయవాడ-2.

భారత స్వాతంత్ర్య పోరాట అమర వీరుడు భగత్ సింగ్ జీవితంలోని ముఖ్య ఘట్టాల కూర్పు యీ పుస్తకం.

ప్రేమ నవలలు, త్యాగాల నవలలు, జమీందారీ నవలలు, యింకా యిలా మిష్టరీ, థ్రిల్లింగ్, సైంటిఫిక్ అభూత కాల్పనికా సాహిత్యానికి అంకితమై పోయిన తెలుగు ప్రచురణ రంగంలో అప్పుడప్పుడేనా యిలాంటి పుస్తకాలు రావటం దేశచరిత్రకు కొద్దిగానేనా స్థానం కల్పించటం ప్రోత్సాహించ తగ్గ విషయం.

ఒకరు ఓమాట అంటేనే పట్టంకష్టం ఆలాంటిది పరుల పాలనలో మొత్తం దేశ ప్రజ అనుభవించిన కష్టాలు, అవమానాలు. ఆనాటి పరిస్థితుల్లో, భగత్ సింగ్ లాంటి ఎందరో వీరుల నిస్వార్థ త్యాగాలు ఎన్నిసార్లు స్మరించుకుంటే ఎన్నిసార్లు మననం చేసుకుంటే అంత మంచిది. ఈనాటి పరిస్థితిని అప్పటితో బేరీజు వేసుకుంటే మనబాధ్యత మనకి మరింత స్పష్టంగా తెలుస్తుంది. ఆనాటి పోరాటాన్ని నిస్స్వార్థతని పునశ్చరణ చేసుకోటం ఈ నాడు ఎంతో అవసరం.

155 పేజీల యీ పుస్తకంలో చెప్పిందే తిరిగి చెప్పిన సందర్భాలు చాలా వున్నాయి. శైలి, వాక్య నిర్మాణం క్లిష్టంగా వున్నాయి. కొన్నిచోట్ల గతాన్ని వర్తమానంలో వివరించే వాక్యనిర్మాణం (ఉదా. పే 31) ఎబ్బెట్టుగా వుంది. కాలానుగుణంగా అదేవరుస క్రమంలో సంఘటనల్ని కూరిస్తే చదువుకోటానికి మరింత వీలుగా వుండేది. వెనుకవి ముందు ముందువి వెనుక కొన్నిచోట్ల సంఘటనల్ని మార్చటం వల్ల కలగా పులగంగా వుంది. ఇటువంటి ప్రయత్నాలు మరింత సుగమంగా వుండాలన్న ఆకాంక్షతోటే యీ సూచనలు. భగత్‌సింగ్ గురించి మంచి సమాచారం అందించిన పుస్తకం యిది.

భగత్ సింగ్ తల్లిదండ్రులు, అతని సహచరుల చిత్రాలు యీ సంకలనలో కూర్చి మంచిపని చేశారు.

-ఆర్టి

మరీచికపై ప్రభుత్వ తుఫాన్



ప్రముఖ రచయిత్రి కుమారి వాసిరెడ్డి సీతాదేవి రచించిన మరీచిక నవలలోని కొన్ని భాగాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏప్రిల్ 1వ తారీకున నిషేధాజ్ఞ జారీ చేసింది. ప్రభుత్వంపై, సైనిక దళాలపై ప్రతికూల భావాలు కలిగిస్తున్నదనీ, వర్గ విభేదాలకూ, తీవ్ర ఉగ్రవాద తత్వానికి యువతను ప్రోత్సహించే విధంగా ఉన్నదన్న కారణంపై ఈ రచనను నిషేధించినట్టు ప్రభుత్వం ప్రకటించింది.

ఈ నిషేధాజ్ఞ ఇండియన్ పీనల్‌కోడ్ 1860 సెక్షన్ 153-ఎ, సెక్షన్ 224-ఎ క్రింద అమలు జరుపబడినట్టుగా ప్రభుత్వ ప్రకటనలో వెలువడింది. ఇదే ఇండియన్ పీనల్ కోడ్, ఇవే సెక్షన్ల క్రింద నం॥1922లో బ్రిటిష్ ప్రభుత్వం మహాత్మాగాంధీ రచనలను నిషేధించటం జరిగింది.

తమ సార్వ భౌమత్వానికీ, వలస రాజ్యాధికార ధోరణులకూ వీలుగా బ్రిటీష్‌వారిచే రూపొందించబడిన ఇండియన్ పీనల్‌కోడ్ ఇప్పటికీ అమలులో ఉండటాన్ని ప్రజలూ, ప్రభుత్వమూ ఒక్కసారి గమనించాలి

మరీచిక నిషేధాన్ని అనేక మంది సాహితీ ప్రముఖులూ, రాష్ట్ర జాతీయ స్థాయిలో అనేక పత్రికలూ తీవ్రంగా ఖండించాయి. మరీచిక నవల సమకాలీన సామాజిక పరిస్థితులను వాస్తవికంగా ప్రతిబింబించినదని ఆనవల చదివిన ప్రతి పాఠకుడూ తమ అభిప్రాయన్ని వ్యక్త పరిచారు:

చివరిగా ఈ నిషేధ ఉత్తరువు చాలా గమ్మత్తుగా కనిపిస్తోంది. ఎందుకంటే నిషేధించిన భాగాన్ని అచ్చువేసి అందరికీ సులభంగా లభించే ఏర్పాటు తన గెజిట్ ఆర్డర్ ద్వారా ప్రభుత్వమే చేసింది. ఈగెజిట్ వెలపై॥ 40 !!!



బొబ్బిలిపులిని సెన్సార్ ఆపుతుందా?

తెలుగు చిత్ర పరిశ్రమలో ఇప్పుడు వస్తున్న గాలి "బొబ్బిలిపులి." ఎక్కడ చూసినా ఇదే చర్చ.

సెన్సార్ కబంధ హస్తాల్లో చిక్కుకున్న ఈ చిత్రం ఇంతవరకు విడుదల కాక పోవడం కొందరికి ఆగ్రహాన్ని, మరికొందరికి ఆశ్చర్యాన్ని, ఇంకా కొందరికి భయాన్నీ కలిగిస్తోంది.

ఇలా కొనసాగితే తమ చిత్రాల భవితవ్యం ఏమిటాని చాలా మంది నిర్మాతలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే చాలా చిత్రాలు సెన్సార్ వారి దయకోసం ఎదురు చూస్తున్నాయి. డబ్బంతా బ్లాక్ అయిపోయి, చిత్రాలు విడుదలలో జాప్యం జరగటం చేత వడ్డీలు కట్టలేని స్థితిలో వున్నారు చాలామంది నిర్మాతలు.

ఇంతవరకు వచ్చిన చిత్రాలన్నింటిలోకి ఎక్కువ డబ్బు వెచ్చించి తీసిన చిత్రం "బొబ్బిలి పులి".

ఈ చిత్రం నిజానికి ఏప్రిల్ 18 నే విడుదల కావలసివుంది. కానీ, ఇంత వరకు విడుదల కాలేదు.

యన్. టి. రామారావు రాజకీయాలలోకి ప్రవేశించడం వల్ల, ఆయన్ని దెబ్బ తీయాలనే ఉద్దేశంతోనే ఈ చిత్రాన్ని సెన్సార్ కాకుండా చూస్తున్నట్టు కొందరు ఆరోపిస్తున్నారు. ఇదే నిజమైతే, ఈ దేశంలో ప్రజాస్వామ్యం పునాదులు కదలక తప్పదు.


ఇప్పటికే దేశం నలుమూలల నుంచి కేంద్ర సమాచారశాఖ మంత్రికి వందలాది టెలిగ్రామ్స్ వెళ్ళాయి.

హైదరాబాదులో మే 15 నుంచి యన్. టి. ఆర్. యువసేన వారు నిరా



ంగా ఆపినా, దాని విలవ నానాటికి రుగుతుందే కాని తరగదు. సూర్యు కి దివిటీ చూపాలనుకోవడం ఎంత అవి వేకమో, ఈ చిత్రాని ఆపాలని ప్రయ త్నించడం కూడా అంతే. సాధ్యమైనంత కూ ఓపిక పడుతున్నాను. ఈ ఓపి కకు ఓ హద్దంటూ వుంది. అది దాటితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తుంది" అన్నారు శ్రీ దాసరి నారాయణరావ్.

సెన్సార్ ఇబ్బందులకు గురియైన రెండో చిత్రం "బొబ్బిలి పులి". మొద ది "విప్లవ శంఖం". ఈ రెండు చిత్రాలకు ఎన్నో ఇబ్బందుల్ని కలగ జేశారు. సహనం నశించిన రంగారావ్ నిరాహార దీక్ష చేపట్టేంతవరకు సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వలేదు. ఇదీ అలాగే అయ్యింది. ఒకవైపు నిరాహార దీక్ష, మరోవైపు పరిశ్రమ పెద్దల నిరసన హార దీక్ష మొదలు పెట్టారు. అయినా పరిస్థితిలో మార్పులేదు



"బొబ్బిలి పులి" చిత్రం విడుదలలో జరుగుతున్న జాప్యం, సెన్సార్ వారి మొండి వైఖరి గురించి శ్రీ యన్. టి. ఆర్. "బొబ్బిలి పులిని" తాత్కాలి కంగా ఆపగలరేకానీ, శాశ్వతంగా ఆపు చేయడం ఎవరి తరమూ కాదు. నిర్మా తలకు ఎంతో నష్టం వాటిల్లింది. నా కెంతో బాధగా వుంది. అందుకే "బొబ్బిలి పులి" విడుదల తర్వాతనే నా చిత్రాలు విడుదల అని నిశ్చయించు కున్నాను" అన్నారు.

"బొబ్బిలి పులి" చిత్రాన్ని ఏ కార



శ్రీ కె. కేశవరావు

అయినా సెన్సార్ వార్గాలవారిలో చలనం కలగటం లేదు. " అన్నారు శ్రీ సాయి కృష్ణ మేనేజింగ్ పార్టనర్ శ్రీ కె. కేశవ రావ్.

"భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు భిన్నంగా నిర్మించిన చిత్రాలకు సర్టిఫికెట్ నిరాకరించటం సమంజసం, అర్థవంతం కూడా. అంతేకాని, ప్రతి చిన్న దాన్ని పెద్దగా అనుకొని సర్టిఫికెట్‌ని నిరాకరించటం విచారకరం. ఇలా కొనసాగితే చిత్ర నిర్మాణమే కుంటు పడే ప్రమాదంవుంది." అన్నారు శ్రీ కేశవరావ్.

ఇది సీరియస్‌గా ఆలోచించాల్సిన విషయమే మరి.

సమాజంలో నైతిక విలువలు పతనం కాకుండా, సంస్కృతిని పరిరక్షిస్తూ ఆరోగ్య వంతమైన చిత్రాలు నిర్మించాల్సిన అవసరం వుంది ఎలా వుందో అలాగే ఆలోచనల్ని రేపేచిత్రాల్ని నిర్మించిన వారిని ప్రోత్సహించాల్సిన అవసరం కూడా వుంది.


"బొబ్బిలిపులి"ని నిషేధించే అంశాలు ఏమీలేవని, సర్టిఫికెట్ ఇవ్వవచ్చునని ఈ చిత్రం చూసిన కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ వసంత సాథే అధికారులకు సలహా ఇచ్చినట్టు తాజావార్త!

"బొబ్బిలిపులి" రేపోమాపో ఆంధ్ర దేశం మీదకు రావొచ్చు జాగ్రత్త సుమా!

హైదరాబాదు చిత్రపరిశ్రమ భవితవ్యం?

శ్రీ భవనం వెంకట్రామ్ ముఖ్యమంత్రి అయిన తరువాత ఒకసారి మద్రాసులోనూ, మరోసారి హైదరాబాదులోనూ పరిశ్రమతో సుదీర్ఘమైన చర్చలు జరిపారు.

గతంలో ముఖ్యమంత్రి ఒక చిత్రం నిర్మించారు. అంటే నిర్మాతగా ఆయనకి కొంత అనుభవం, మంత్రిగా కొంత అవగాహన వుంది. కాగా, యన్. టి. ఆర్. రాజకీయాలలోకి రావడంవల్ల, పరిశ్రమ వారిని ఆకట్టుకోవటానికై తేనేమీ, లేక ఏదైనా చెయ్యాలనీ ఉద్దేశంవల్ల నైతే నేమీ, ముఖ్యమంత్రి ముందుకొచ్చారు. మీకు ఏమికావాలన్నా చేస్తాం. వినోదపు



ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్

పన్నులో కొంత మినహాయింపు కూడా ఆలోచిస్తాం అంటున్నారు. ఇది పరిశ్రమ లోని అందరికి ఆనంద దాయకంగా వుంది.

కృష్ణ హైదరాబాదులో నిర్మించే స్టూడియోకి జూబ్లీహిల్స్‌లో స్థలం కేటాయించినట్టు తెలుస్తోంది. బహుశా 83లో కృష్ణ స్టూడియో నిర్మాణం చేపట్టవచ్చు.

సెప్టెంబరు, అక్టోబరు నాటికి హైదరాబాదులో రెండు కలర్ లాబ్స్ వస్తున్నాయి. రికార్డింగ్, డబ్బింగ్ సౌకర్యాలు ఇంతకుముందే వున్నాయి. ఒక్క ఆర్కెస్ట్రా సమస్యతప్ప. ఇదికూడా లేదని "సుచిత్ర ఇంటర్నేషనల్" వారు రెండోసారి నిరూపించారు.

1982 చిత్రపరిశ్రమ అభివృద్ధికి శుభసూచకంగా కన్పిస్తోంది. ముఖ్యమంత్రి దగ్గరే సినిమా ఫోటోగ్రఫీ శాఖ వుండటంచేత 'పనులు త్వరగా అయ్యే అవకాశంవుంది.


రాజు తలచుకుంటే, ఏది సాధ్యం కాదూ ?

శ్రీ శ్రీ విశ్వరూపం "మహాప్రస్థాన "

"ఈయుగం నాది. దీనికి నేను కర్తని" అని గుండెమీద చేయివేసుకుని చెప్పిన



శ్రీ 'శ్రీశ్రీ'



పెద్దవాళ్లదే పెళ్లిళ్ల చదరంగంలో 'పావుల' తిరుగుబాటు
అన్నపూర్ణ పిక్చర్స్ (ప్రై) లిమిటెడ్
సమర్పించు
పెళ్లీడు పిల్లలు
నిర్మాత: దుక్కిపాటి మధుసూదనరావు
దర్శకుడు: బాపు
మాటలు: ముళ్ళపూడి వెంకటరమణ
సంగీతం: ఎమ్.ఎస్. విశ్వనాథన్
ఫొటోగ్రఫీ: బాబా ఆజ్మీ
ఆంధ్రా-నైజాం నవయుగ
సీడెడ్: ద్వారకా ఫిలింస్

మహాకవి, ఈ శతాబ్దం గర్వించే కవి శ్రీరంగం శ్రీనివాసరావు.

శ్రీ శ్రీ కొక ఆశని, నవత రానికి ఊపుని అందించి, గొప్ప కావ్యంగా యావన్మందిచే కొనియాడబడిన "మహా ప్రస్థానం" నేడు చలనచిత్రంగా రూపొందుతుంది.

మహాప్రస్థానం ఎందరిచేతనో కవిత్వం రాయించింది. శ్రీ శ్రీకి శాశ్వత స్థాయిని సంపాదించింది.

"మరో ప్రపంచం
మరో ప్రపంచం
మరో ప్రపంచం
పిలిచింది
పదండి ముందుకు
పదండి త్రోసుకు
పోదాం, పోదాం, పై పైకి".

అన్న ఆయన కవిత తుపాకీలా తెలుగు వారి హృదయాల్లోకి దూసుకు పోయి ఆలోచనల్ని రేకెత్తించింది! ఉత్తేజం కలిగించింది. కర్తవ్యాన్ని ప్రభోదించింది. అలాంటి "మహాప్రస్థానం" చలనచిత్రంగా రావడం సంతోషించ తగిన విషయం. ఈ చిత్రాన్ని శ్రీశ్రీ సమర్పిస్తున్నారు.

తనకంటూ ఒక వరవడి సృష్టించుకొని, తక్కువకాలంలో ఎక్కువ పాపులారిటి సంపాదించిన మాదాల రంగారావ్ ప్రధాన పాత్ర ధరిస్తున్నారు.

ఇంత చక్కటి ప్రయోజనాత్మక చిత్రానికి దర్శకత్వం వహించే అదృష్టం హేమాంబరధరరావ్‌కి కలిగింది.

ఈ చిత్రం విడుదలకోసం ఎందరో ఎదురు చూస్తున్నారు. ఇందులో ఒక ముఖ్యపాత్రను శ్రీ శ్రీ ధరించడం విశేషంలో మరీ విశేషం.

ఒక మహాకవిగర్జన ఎలావుంటుందో ఏ రకమైన మార్పును తీసుకొస్తుందో "మహా ప్రస్థానం" నిరూపిస్తుంది.

'సీతాదేవి' సుజాత



ప్రశాంతి క్రియేషన్స్ వారి
శు భ లే ఖ

అల్లురామలింగయ్య, చిరంజీవి, సుమలత, సత్యనారాయణ, రమణమూర్తి సాక్షి రంగారావు, వంకాయల, హేమసుందర్, గిరీష్, సుధాకర్, అరుణ కుమార్, కుమారి తులసి, నిర్మల, పుష్ప కుమారి, అనుపమ యితర తారాగణం నటిస్తున్నారు ఈ చిత్రంలో.

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : కె. విశ్వనాథ్, మాటలు : గొల్లపూడి, సంగీతం : కె. వి. మహదేవన్, కెమెరా: లోక్‌సింగ్, నిర్మాత : వి. వి. శాస్త్రి సమర్పణ : అల్లు రామలింగయ్య, లక్ష్మీ ఫిలింస్ విడుదల.



కె, విశ్వనాథ్ దర్శకత్వంలో ప్రశాంతి క్రియేషన్స్ "శుభలేఖ" చిత్రంలో సుధాకర్, కుమారి తులసి.

సర్కస్ ప్రపంచం

శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్స్ సమర్పిస్తున్న "సర్కస్ ప్రపంచం". ఇది కేవలమూ రెండున్నర గంటలపాటు సోవియట్ సర్కస్ వీరుల, వీరవనితల, అద్భుత విన్యాసాల ప్రపంచం.

యీ చిత్రంలో వివిధ సాధు వన్య మృగాల అద్భుత విన్యాసాలతో నిండిన విచిత్రం.

శ్రీ పొట్లూరి వెంకట నారాయణరావు సమర్పిస్తున్న " సర్కస్ ప్రపంచం " చిత్రానికి వ్యాఖ్యానం కృష్ణమోహన్, వాఖ్యాత ; పి. జె. శర్మ, సంగీతం : టి. చలపతిరావు, ఎడిటర్, ఎ మోహన్.

సుచిత్ర ఇంటర్నేషనల్ వారి 'చిత్రం'....



ఇది చైతన్య చిత్రవారి సుచిత్ర! చైతన్య చిత్రసోదర సంస్థ సుచిత్ర ఇంటర్నేషనల్ ఆవిర్భవించింది. తెలుగు రాజధానిలో బతుకుతోన్న ఒక సామాన్య చిత్రకారుడి అతి సామాన్యజీవనం, చిత్రకళా ప్రపంచంలోని చేదు నిజాలు, తెరకెక్కించనున్న నవ్య కథాంశం! బి. నరసింగరావు, నారాయణరావు, సాయిచంద్, కాకరాల,చంద్ర ఇంత వరకు యెన్నిక చేయబడిన ప్రధాన నటులు. స్క్రిన్ ప్లే రచన: ప్రాణ్ రావు, దేవిప్రియ, బి. నరసిం గరావు, ఉప్పల నరసింహం. ఛాయాగ్రహణం: వేణుగోపాల్ తక్కర్ (బొంబాయి) సంగీతం: వి. వి వైద్యనాథన్ (బొంబాయి) ఎడిటింగ్: డి. రాజగోపాల్, కళాదర్శకత్వం: వైకుంఠం, నిర్మాత: కె. వెంకటేశ్వరరావు, ద[...]కుడ : బి. నరసింగరావు.

నెఫ్జా 18 వ నాటకోత్సవాలు

నెల్లూరు ఫిలిం జర్నలిస్టుల ఆధ్వర్యాన ఈ నెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు అఖిలభారత స్థాయిలో నాటక, నాటిక ఏకపాత్రాభినయపోటీలు నెల్లూరు టౌన్‌హాలులో జరుపబడినవి. 18వ తేదీ ప్రారంభోత్సవ సభకు జిల్లా కలెక్టరు శ్రీ హెచ్. కె. బాబుగారు అధ్యక్షత వహించగా, రెవిన్యూ శాఖామాత్యులు, గా. శ్రీ యస్. జనార్ధనరెడ్డి ప్రారంభోత్సవం చేశారు సినీనటి కూమారి విజయశాంతి నటరాజ పూజ చేసారు. మంత్రి శ్రీ యస్. జనార్ధన రెడ్డిగారు మాట్లాడారు.

కలెక్టరు శ్రీ హెచ్ కె. బాబుగారు



నెఫ్జాలో నూతన్‌ప్రసాద్‌ను సన్మానించి సన్మాన ప్రతుల్ని అందిస్తున్నది P. R. O. శ్రీ చంద్రశేఖరయ్య నెఫ్జా సుందరరామరెడ్డి.

మాట్లాడారు. తరువాత నాటక పోటీలు ప్రారంభించబడినవి. 22వ తేదీ నాడు బహుమతి ప్రధానోత్సవము జరిగినది. ఈ సభకు ఇన్‌కమ్‌ట్యాక్స్ అసిస్టెంటు కమీషనరుగారయిన శ్రీ సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. 101 చిత్రాలు పూర్తిచేసిన సందర్భంగా నెఫ్జా శ్రీ నూతన్‌ప్రసాద్‌గారికి ఘనంగా సన్మానించింది. నెఫ్జా తరపున సభాధ్యక్షులు శ్రీ సుబ్బారావుగారు, వారిని దుశ్శాలువతో సత్కరించారు. శ్రీ జె.కె. రెడ్డిగారు 101 చిత్రాల షీల్డ్‌ను శ్రీ నూతన్‌ప్రసాద్ గారికి అందజేసారు. డి. వి. ఆర్. వో. శ్రీ చంద్రశేఖరయ్య సన్మానపత్రాన్ని అందజేసారు.

ఆనాటిసభలో సినీనటులు శ్రీ మురళీ మోహన్, శ్రీ రంగనాథ్, శ్రీ శరత్ బాబు, శ్రీమతి రమాప్రభ, సినీ దర్శకులు శ్రీ వేజెళ్ళ సత్యనారాయణ, సినీ రచయిత శ్రీ పరచూరి గోపాలక్రిష్ణ, శ్రీ జె. కె. రెడ్డి, శ్రీ చంద్రశేఖరయ్య పాల్గొన్నారు, సుందర రామిరెడ్డిగారి వందనసమర్పణతో ఆనాటి సభా కార్యక్రమాలుముగిశాయి.

పోటీఫలితాలు-నాటికలు

1) ఉత్తమ ప్రదర్శన-కోహినూర్, 2) ద్వితీయ ఉత్తమ ప్రదర్శన- లంకా దహనం, 3) ఉత్తమనటుడు-కోహినూరు, వి. బుడ్డియ్య చౌదరి, 4) ద్వితీయ ఉత్తమ నటుడు-లంకాదహనం-కె. వెంకటేశ్వరరావు, 5) ఉత్తమ విలన్- ఇదే నా దారి- యమ్. రాఘవేంద్రరావు, 6) ఉత్తమ హాస్యనటుడు-త్రివేణి-కె.వి. యస్ డి. ప్రసాద్, 7. ఉత్తమ కేరెక్టరు నటుడు నూరీగాడు బి. ఉమామహేశ్వరరావు, 8) ఉత్తమ నటి సుమతి-వై. రాజకుమారి, 9) ద్వితీయ ఉత్తమ నటి-ఇదేనాదారి-రేబాలలక్ష్మిశ్రీ, 10) ఉత్తమ రచన- లంకా దహనం రచయిత- యల్. బి. శ్రీరామ్ 11) దర్శకత్వం-కోహినూర్-నటనాలయ చెర్వుజమ్మలపాలెం- వి. బుడ్డయ్యచౌదరి.

కన్సొలేషన్ బహుమతులు

1) ఆగండి కొంచెం ఆలోచించండి. యం. గిరిజేష్, 2. ఇదేనాదారి-యమ్. నాగేశ్వరరావు, 2) సుమతి - జమా, 4) లందాదహనం- యస్. యస్. కుమార శర్మ. 5) కోహినూర్- వై. హరిబాబు. 6) త్రివేణి- అవసరాల వెంకట్రావ్, 7) నూరీడు - జయసుమ.

పౌరాణిక ఏకపాత్రాభినయం

1) ప్రథమ బహుమతి యమ్. చంద్రమౌళి (కూదంద్రపేట), 2) ద్వితీయ బహుమతి శ్రీనివాసులురెడ్డి (ముత్తుకూరు).

చారిత్రాత్మక ఏకపాత్రాభినయం

1) ప్రథమబహుమతి యమ్., నీలకంఠం (బోండాముండా), ద్వితీయ ఏ. శ్రీనివాసరాజం (కలువాయి.)

Edited & Published by V. Leelavathy Raghavaiah. at 3-5-1039/1. Narayanaguda, Hyderabad-29 & Printed by P. Ramakrishna at Raghava Printers. 1-8-4/1/1 Chikkadpalli, Hyderabad-500 020